ఈనాడు అమరావతి

శుక్రవారం 11 ఆగస్టు 2017 ★ 20 పేజీలు

పెరిగిన ప్రవేశాలు

ఇంజినీరింగ్ కళాశాలల్లో 60-70శాతం సీట్ల భర్తీ


గత ఏడాది కంటే పది శాతం ఎక్కువ

రాజధానిలో పెరుగుతున్న ఉద్యోగ అవకాశాలే కారణం

ఈనాడు, అమరావతి

కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రవేశాలు పెరిగాయి. గత ఏడాదితో పోలిస్తే.. ఇరు జిల్లాల్లోనూ కలిపి రెండు వేలకు పైగా ప్రవేశాలు ఎక్కువ జరిగాయి. మూడో విడత కౌన్సెలింగ్ సైతం తాజాగా పూర్తయింది. కృష్ణా జిల్లాలో 34 ఇంజినీరింగ్ కళాశాలలుండగా.. 12వేల సీట్లున్నాయి. వీటిలో తొమ్మిది వేల సీట్ల వరకూ ఈ ఏడాది భర్తీ జరిగాయి. గత ఏడాది ఎనిమిది వేల సీట్లు నిండగా.. ఈసారి మరో వెయ్యి సీట్లు అధికంగా నిండాయి. కళాశాలల్లో గత ఏడాది కంటే.. 1500 సీట్లు ఈ ఏడాది తగ్గాయి. అదనంగా ఉన్న సీట్లను వెనక్కు ఇచ్చేయాలంటూ జేఎన్‌టీయూ కాకినాడ ఆధ్వర్యంలో పిలుపు నివ్వడంతో చాలా కళాశాలలు ముందుకొచ్చి 1500 వరకూ సీట్లను ఇచ్చేశాయి. దీంతో సీట్ల సంఖ్య 12 వేలకు తగ్గింది. సీట్లు తగ్గినా గత ఏడాది కంటే ప్రవేశాలు మాత్రం పెరిగాయి. గత ఏడాది **(మిగతా 19లో)**

ఆరోగ్యమస్తు



రాజధానిలోని దొండపాడు గ్రామంలో గురువారం బీఆర్‌ఎస్ మెడిసిటీ వైద్య వర్సిటీకి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్యనగరం నమూనాను పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి. చిత్రంలో బీఆర్‌ఎస్ గ్రూపు ఛైర్మన్ బీఆర్ షెట్టి, మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, కలెక్టరు కోన శశిధర్, సీఆర్‌డీఏ కమిషనర్ చెరుకూరి శ్రీధర్, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ తదితరులు

వివరాలు.. 20లో

తప్పిన ముప్పు



ఫిరంగిపురం మండలం వేములూరిపాడు సమీపంలో గురువారం ఉదయం స్కూలు బస్సు ప్రమాదానికి గురైంది. పేరేచర్లలోని సెక్రెడ్ హార్ట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల బస్సు ఫిరంగిపురం మండలంలోని అమినాబాద్ నుంచి విద్యార్థులను తీసుకువెళ్లేందుకు వస్తోంది. వెనుక నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఓ మహిళతోపాటు ఎనిమిదిమంది విద్యార్థులు గాయపడ్డారు.

వివరాలు.. 4లో

ఉచిత ఇసుక... సామాన్యులకు చేరిక



లోడింగ్, రవాణా ఛార్జీల నిర్ణయం

ధరలు పకడ్బందీగా వసూలు

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

ఈనాడు, గుంటూరు


ఉచిత ఇసుక ఫలాలు సామాన్యులకు అందే రోజులు వచ్చాయి. ఈ విధానంపై అధ్యయనం చేసిన జిల్లా యంత్రాంగం జిల్లాలో వీలైనన్ని రేవులు, పట్టా భూముల్లో ఇసుక తొలగింపు, ప్రకాశం బ్యారేజీ, పెనుమూడి వారధి సమీపంలో పూడిక తొలగింపునకు అనుమతిచ్చి అందుబాటులోకి తీసుకువచ్చింది. రేవులో లోడింగ్, రవాణా ఛార్జీలను జిల్లా పాలనాధికారి కోన శశిధర్ ఆధ్వర్యాన జిల్లా కమిటీ నిర్ణయించింది. ఇకపై రేవుల దూరాన్ని అనుసరించి ధర వసూలు చేయాలని ఆదేశించింది. నిర్ణీత సొమ్ము మాత్రమే వసూలు చేసేలా మండల, జిల్లాస్థాయిలో యంత్రాంగం పర్యవేక్షించాలని కమిటీ నిర్ణయించింది. దీంతో ఇసుక ధరలు తగ్గుముఖం పట్టాయి. దీనికితోడు ఎక్కువ **(మిగతా 19లో)**

సుంకం ఎగమేత...!

జీఎస్టీ సంధికాలంలో పెరిగిన అక్రమ రవాణా

ప్రైవేటు బస్సులు, పార్శిల్ వాహనాల్లో తరలింపు

నిత్యం రూ.లక్షల్లో ప్రభుత్వాదాయానికి గండి



వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) రాకతో కొన్ని వస్తువులకు పన్ను 18, 28 శాతం వరకు వసూలు చేస్తుండటంతో వ్యాపారులు అక్రమ మార్గాల ద్వారా సామగ్రి తెచ్చుకుని బిల్లులు లేకుండా విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న కొందరు అధికారుల లోపాయికారీ ఒప్పందాలతో నెలవారీగా మామూళ్లు ఇస్తూ సామగ్రి తరలించే వాహనాల వారు పనులు చక్కబెట్టుకుంటున్నారు. అడపాదడపా చేస్తున్న తనిఖీల్లో మాత్రం పెద్దఎత్తున సామగ్రి, బంగారం, వెండి పట్టుబడుతున్నాయి. చెన్నై, హైదరాబాద్, బెంగళూరు తదితర నగరాల నుంచి పెద్దఎత్తున బిల్లులు లేని సరకు రవాణా జరుగుతోంది.

ఈనాడు, గుంటూరు

దేశవ్యాప్తంగా వస్తు, సేవల పన్ను అమలులోకి రావడంతో రాష్ట్రాలు, జిల్లాల సరిహద్దులో ఉన్న వాణిజ్య పన్నులశాఖ తనిఖీ కేంద్రాలను తొలగించారు. దేశవ్యాప్తంగా ఒకే వస్తువుకు ఒకే పన్ను విధానం అమల్లోకి వచ్చింది. సరిహద్దు తనిఖీ కేంద్రాలు లేకపోవడం, జీఎస్‌టీపై అవగాహన నేపథ్యంలో వాణిజ్య పన్నులశాఖ తనిఖీల దూకుడు తగ్గించింది. వీటిని ఆసరాగా చేసుకున్న అక్రమ వ్యాపారులు రెచ్చిపోతున్నారు. వ్యాపారుల నుంచి పన్ను రాబట్టడానికి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నా ఆచరణలో అక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయి.

తనిఖీల్లేవు...

సరిహద్దు తనిఖీ కేంద్రాలు లేకపోవడం, ప్రైవేటు బస్సులను **(మిగతా 19లో)**

గుంటూరు కేంద్రంగా పనిచేస్తున్న నాలుగు పార్శిల్ కంపెనీల వాహనాలు బిల్లులు లేని సరకులు, సామగ్రిని అడ్డగోలుగా రవాణా చేస్తున్నాయి. వీరి వాహనాల్లో బిల్లులు లేకుండా సరకు వేస్తే ఎలాంటి ఇబ్బంది లేకుండా అనుకున్నచోటుకి రవాణా చేయడం వీరి ప్రత్యేకత. అయితే సాధారణంగా తీసుకునే ఛార్జీల కంటే బండిల్‌కు రూ.100 అదనంగా వసూలు చేస్తారు.

హోరా హోరీగా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్

సెమీస్‌లో ప్రవేశించిన క్రీడాకారులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: పురుషుల సింగిల్స్‌లో టాప్ సీడ్‌గా బరిలోకి దిగిన సిద్ధార్థ్ (ఎల్ఐసీ)ను అన్ సీడెడ్ క్రీడాకారుడు ఎం.కనిష్క్(ఏఏఐ) క్వార్టర్ ఫైనల్స్‌లో నిలువరించి సెమీస్ బెర్త్ ఖరారు చేసుకున్నాడు. విజయవాడ ఫన్ టైమ్స్‌లో రాష్ట్ర బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆల్ ఇండియా ఇంటర్ ఇనిస్టిట్యూషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్స్‌లో గురువారం సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ కేటగిరీల్లో పలువురు క్రీడాకారులు హోరా హోరీగా తలపడ్డారు. పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో సిద్ధార్థ్ (ఎల్ఐసీ)పై 21-18, 14-21, 21-12 తో ఎం.కనిష్క్ (ఏఏఐ) విజయం సాధించగా.. మరో క్వార్టర్స్‌లో కౌశిక్ పాల్ (ఎఫ్‌సీఐ)పై 21-15, 21-13 తో భాస్కర్ చక్రవర్తి (ఆర్‌బీఐ) విజయం సాధించి సెమీస్‌లో ప్రవేశించారు. మరో మ్యాచ్‌లో సృజన్ నందమూరి (ఎఫ్‌సీఐ)పై 21-15, 14-21, 21-13 తో ప్రేమ్ సింగ్ చౌహాన్ (ఎల్ఐసీ), మరో క్వార్టర్స్‌లో సౌరవ్ కపూర్ (ఆర్‌బీఐ)పై 21-19, 21-10 తో జశ్వంత్ దండు (ఏఏఐ) విజయం సాధించి సెమీ ఫైనల్స్‌లో ప్రవేశించారు. ❖ మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో హెనా దాస్ (ఈఎస్ఐసీ)పై 21-6, 21-15 తో ఆకర్షి కశ్యప్ (ఏఏఐ), మనాలి సిన్హా (బీఎస్ఎన్ఎల్)పై 21-7, 21-11 తో రాశికా రాజె (ఆర్‌బీఐ), విందు వాషిని (ఈఎస్ఐసీ)పై 21-2, 21-7 తో ఉత్తేజితారావు (ఏఏఐ) విజయం సాధించి సెమీస్‌లో ప్రవేశించగా.. టాప్ సీడెడ్ క్రీడాకారిణి కె.శ్రీకృష్ణ ప్రియ (ఆర్‌బీఐ) జ్వరం కారణంగా వాకోవర్ ప్రకటించడంతో ప్రత్యర్థి ఇషాని సావంత్ (ఎఫ్‌సీఐ) సెమీస్‌కు అర్హత సాధించింది. ❖ పురుషుల డబుల్స్ విభాగంలో ఫరోజ్, విప్లవ్ కుల్వే (ఈఎస్ఐసీ), శివం శర్మ, ఎస్.సుజిత్ (ఆర్‌బీఐ), ❖ మహిళల డబుల్స్‌లో అనుర ప్రభు దేశాయ్, కరిష్మా వాడ్కెర్ (ఏఏఐ) ఫైనల్‌కు చేరుకున్నారు.

నేటి నుంచి డీఆర్ఎం కప్ వాలీబాల్ టోర్నీ

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ద.మ.రైల్వే విజయవాడ డివిజన్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి అయిదు రోజుల పాటు రైల్వే మినీ స్టేడియంలో 12వ డీఆర్ఎం కప్ వాలీబాల్ టోర్నీ నిర్వహిస్తామని వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ (స్పోర్ట్స్) ఎన్.అర్జునరావు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతి ఏటా ఈ పోటీలు జరుపుతున్నామన్నారు. ఈ టోర్నీలో ద.మ.రైల్వే బెజవాడ డివిజన్‌లోని 14 విభాగాలకు చెందిన జట్లు తలపడతాయని వెల్లడించారు. టోర్నీని ఏడీఆర్ఎం కె.వేణుగోపాలరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభిస్తారని తెలిపారు.

నైపుణ్యాభివృద్ధితోనే దేశాభివృద్ధి



బృందం సభ్యులను సత్కరిస్తున్న ప్రిన్సిపల్ తదితరులు

చౌడవరం (గ్రామీణ గుంటూరు), న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని, అప్పుడే దేశం పురోగమిస్తుందని అమెరికాలోని నార్త్ ఈస్టర్ వర్సిటీ ప్రొఫెసర్ గ్రెగరీ కొలియర్ సూచించారు. నగర శివారు చౌడవరంలోని ఆర్వీఆర్అండ్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాల్లో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, అమెరికా బోస్టన్ నార్త్ ఈస్టర్ విశ్వవిద్యాలయం సహకారంతో వెంచర్ డెవలప్‌మెంట్ కేంద్రం ఏర్పాటు చేయనుంది. ఈ నేపథ్యంలో నార్త్ ఈస్టర్ విశ్వవిద్యాలయం ఆచార్యుల బృందం గురువారం కళాశాలను సందర్శించింది. బృందం సభ్యులు కళాశాలలో కలియతిరిగి పరిస్థితులను అంచనా వేశారు. అనంతరం బృందం నాయకుడు ప్రొఫెసర్ కొలియర్ విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. వెంచర్ ద్వారా చేపట్టే కార్యక్రమాలపై వారికి వివరించారు. తొలుత బృందం సభ్యులను కళాశాల అధ్యక్షులు డాక్టర్ బసవపున్నయ్య, కార్యదర్శి గోపాలకృష్ణ సాదరంగా ఆహ్వానించారు. కళాశాల తరపున తమవంతు పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. అనంతరం బృందం సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కోట శ్రీనివాసు, ఆర్ అండ్‌డీ డైరెక్టర్ రవీంద్రబాబు, పరిశోధన విభాగం డైరెక్టర్ సుధాకర్, రిజిస్ట్రార్ శ్రీనివాసరావు, ఎంపీపీ చంద్రశేఖరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

తాగుబోతుకు దేహశుద్ధి


కర్రతో దాడి చేస్తున్న యువతి

చేబ్రోలు, న్యూస్‌టుడే: తాగుబోతు వెకిలి చేష్టలకు విసుగు చెందిన యువతి నడిరోడ్డుపై అతడికి దేహశుద్ధి చేసిన సంఘటన గురువారం చేబ్రోలులో చోటుచేసుకుంది. పొన్నూరు మండలం బ్రాహ్మణకోడూరుకు చెందిన రోశమ్మ కుమార్తెతో పాటు చేబ్రోలులోని పాత పోలీస్టేషన్ సెంటర్లో మందుల షాపునకు వచ్చారు. ఆ సమయంలో మద్యం మత్తులో ఉన్న వ్యక్తి అక్కడకు వచ్చి ఆమెను అసభ్య పదజాలంతో దూషించాడు. కొద్దిసేపు సంయమనం పాటించిన ఆమె, అదేపనిగా దూషిస్తుండటంతో ఆగ్రహం చెంది సమీపంలో ఉన్న కర్రను తీసుకొని అతడిపై దాడి చేసింది. స్థానికులు గుమిగూడి తాగుబోతును మందలించి అక్కడి నుంచి పంపివేశారు. ఇతడిది గుంటూరు సమీప బోయిపాలెం గ్రామంగా చెబుతున్నారు.

మా ఆదాయ వనరులు బుకీలే..!

- ☛ అరెస్టులు వద్దంటూ అడుగడుగునా అభ్యంతరం
- ☛ క్రికెట్ బుకీలకు ప్రజాప్రతినిధుల వత్తాసు
- ☛ దొడ్డిదారి ఆదాయానికి గండిపడుతుందని ఆందోళన
- ☛ రెండు రోజులుగా కర్రపెత్తనం.. పోలీసుల్లో చర్చనీయాంశం

ఈనాడు, అమరావతి

కేసుల నమోదుకే పోలీసులు ముందుకెళ్లటం చర్చనీయాంశమవుతోంది. కోస్తా జిల్లాల్లో రూ.కోట్లలో క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడే కీలక బుకీలు అంతా చాలా వరకు గుంటూరులోనే ఉన్నారు. తాజాగా వారిలో కొందరని పోలీసులు వలపన్ని అదుపులోకి తీసుకోవటం అటు రాజకీయంగా ఇటు బుకీల వర్గీయుల్లో దుమారం రేగుతోంది. మొత్తానికి రాజకీయ బెదిరింపులు.. ఒత్తిళ్లకు లొంగకుండా చట్ట ప్రకారం ముందుకెళ్లారనే ఖ్యాతిని పోలీసుశాఖ దక్కించుకుంది. గుంటూరు అర్బన్, రూరల్ జిల్లా పోలీసుల పరిధిలో క్రికెట్ బెట్టింగ్ రాయళ్లపై కన్నేసి వారిని ఎలాగైనా ఆటకట్టించాలని గత కొద్ది రోజులుగా చేస్తున్న కసరత్తుకు కొంత ఫలితం కనిపించింది. కొందరు కీలక బుకీల బారిన పడి ఆస్తులు పోగొట్టుకున్న వారి ఉదంతాలు.. వారి కుటుంబాలు ఎలా చిన్నాభిన్నమయ్యాయో పోలీసు అధికారుల దృష్టికి వచ్చింది. ఎలాగైనా దీనికి చెక్ పెట్టాలని ఇద్దరు ఎస్పీలు నిర్ణయించారు. ఇప్పటికే గుంటూరు రూరల్ జిల్లా పరిధిలో ఎస్పీ వెంకట అప్పలనాయుడు గుట్కా మాఫియాపై ఉక్కుపాదం మోపటంతో క్రికెట్‌బుకీలు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. అయితే అర్బన్ జిల్లాలో మాత్రం కొందరు ప్రజాప్రతినిధుల పేరు చెప్పి ఇప్పటికీ బుకీలుగా చెలామణి అవుతున్నారు. వీరంతా కోట్లలో లావాదేవీలు చేసేవారు కావటం విశేషం. ఇటీవల నెల్లూరు జిల్లా ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ ఆ జిల్లాలో కీలక క్రికెట్‌బుకీలను పట్టుకుని పీచమణిచారు. ఈ బెట్టింగ్‌రాయుళ్లలో కొందరు ప్రజాప్రతినిధి బంధుగణం ఉన్నా కేసులు నమోదు చేసి వారిని జైలుపాల్జేసే వరకు పట్టువీడలేదు. ఆ జిల్లాలో బాధిత కుటుంబాల నుంచి మంచి స్పందన వచ్చింది. ఒక పోలీసు అధికారి విధి నిర్వహణలో కటువుగా ఉంటే ఫలితాలు ఎలా ఉంటాయో అదే నిదర్శనం. పోలీసు ఉన్నతాధికారులు నెల్లూరు ఘటనను అన్ని జిల్లాల పోలీసుల ముందు ఉంచి ఇలా ఎందుకు వ్యవహరించలేకపోతున్నారని మిగిలిన వారికి చురకలు అంటించటంతో ప్రతి ఒక్కరిలో చలనం వచ్చింది. దీన్ని తీవ్రంగా పరిగణించి గుంటూరు అర్బన్, రూరల్ జిల్లాల అధికారులు కీలక బుకీలపై దృష్టిసారించారు. అయితే గుంటూరు అర్బన్‌లో ఇద్దరు సోదరులు బుకీల నిర్వాహకులుగా సుపరిచితమే. వారిలో ఒకరిని అదుపులోకి తీసుకోవటంతోరెండోవ్యక్తి ఇప్పుడు ఊరు వదిలి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. అయితే అతనే వెళ్లారా? లేక ప్రజాప్రతినిధులే చేతులుఎత్తేసి అతన్ని జారుకోమని సూచించారా అనే కోణంలో కూడా చర్చ జరుగుతోంది. కీలక బుకీలు ప్రస్తుతం పోలీసులు అదుపులో ఉండటంతో వారి ఫోన్ల కాల్‌డేటాను తీసి విశ్లేషించే పనిలో పోలీసు అధికారులు ఉన్నారు. ఈ క్రమంలో ఇంకెంతమంది ప్రముఖుల పేర్లు ఈ జాబితాలో చేరతాయో చూడాలి. జిల్లాలో కృష్ణాతీరంలో ఉండే ఓ ప్రజాప్రతినిధికి కుడి భుజంగా పేరొందిన ఓ నేత కుమారుడ్ని అదుపులోకి తీసుకోవటంతో ఆ ప్రజాప్రతినిధికి రెండు రోజుల నుంచి కంటిమీద కునుకులేకుండా పోయిందని ఆయన పేరు ఏమైనా అతని కాల్‌డేటాలో బయటకు వస్తుందేమోనని వణికిపోతున్నారు. ప్రజాప్రతినిధి దగ్గర బంధువు ఒకరు క్రికెట్‌బుకీగా, పేకాటరాయుడిగా కూడా రాణిస్తున్నారు. రాజధాని ప్రాంతంలోని ఓ పేకాటక్లబ్ అతని అధీనంలోనే ఉంటుందని చెబుతున్నారు. డెల్టా ప్రాంతానికి చెందిన ఓ ప్రజాప్రతినిధికి ఓ కీలక క్రికెట్‌బుకీ ద్వారా కోట్లలో సంపాదన వచ్చి పడుతోంది. ఆ ప్రజాప్రతినిధి గతంలో ఆబుకీని పోలీసులు పట్టుకుని గంజాయి కేసు నమోదు చేస్తామంటే చిర్రుబుర్రులాడారు. చివరకు ఆ పోలీసు అధికారిపై ఒత్తిడి తెచ్చిమరీ బదిలీ చేయించారనే ప్రచారం నడుస్తోంది. డెల్టా ప్రాంతానికే చెందిన మరో ప్రజాప్రతినిధి కూడా అన్ని విషయాల్లో జోక్యం చేసుకుని ఆమేరకు పోలీసులపై అనవసరంగా నోరు పారేసుకుంటారనే పేరుంది. ఇతనికి క్రికెట్‌బుకీల ద్వారా కమిషన్లు బాగా ముడతాయని వినికిడి.



అధికారమే అండగా జిల్లాలో కొందరు ప్రజాప్రతినిధులు రెచ్చిపోతున్నారు. ప్రతి అంశంలో జోక్యం చేసుకోవటం.. తమ అధికారాన్ని వినియోగించి లాబీయింగ్ చేయటం అలవాటుగా మారింది. పోలీసు, ప్రజాప్రతినిధులకు మధ్య క్రికెట్‌బుకీలను అదుపులోకి తీసుకునే విషయమై పెద్ద రగడే జరిగింది. తమ అనుయాయులనే పట్టుకుంటారా అంటూ ఫోన్లలో వీరంగం చేయటమే కాదు.. పలువురు అమాత్యులతో సైతం ఫోన్లు చేయించి పోలీసు అధికారులపై ఒత్తిడి చేయిస్తున్నారు.

ఐదుగురు క్రికెట్ బుకీలు అరెస్టు

బెట్టింగ్ పరికరాలు, రూ.43,840 నగదు స్వాధీనం

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : క్రికెట్ బెట్టింగ్ నిర్వహించే ఐదుగురిని అర్బన్ పోలీసులు అరెస్టు చేశారు. గురువారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నిందితుల వివరాలను ఏఎస్పీ సుబ్బరాయుడు వివరించారు. క్రికెట్ బెట్టింగ్‌లపై అర్బన్ ఎస్పీ విజయరావు ప్రత్యేక పోలీసు అధికారులను, బృందాలను నియమించినట్లు చెప్పారు. సీసీఎస్ డీఎస్పీ శ్రీనివాస్, దక్షిణ విభాగ డీఎస్పీ శ్రీనివాసరావు, క్యూఆర్టీ విభాగ ఎస్సై నాగుల్‌మీరా, పెదకాకాని ఎస్సై ప్రేమయ్య, నల్లపాడు ఎస్సై వీరా సాహెబ్‌లు ప్రత్యేక పోలీసు బృందంలో ఉన్నట్లు తెలిపారు. గోరంట్లలో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ఎస్పీ విజయరావుకు వచ్చిన సమాచారం మేరకు ప్రత్యేక పోలీసు బృందాలు ఆకస్మిక దాడులు నిర్వహించారు. గోరంట్లలోని సంస్మిత అపార్టుమెంట్‌లోని ఒక ఫ్లాట్‌లో బెట్టింగ్ నిర్వహిస్తున్న నగరాలకు చెందిన బలుసుపాటు వేణుబాబు, అమరావతికి చెందిన బత్తుల వీరయ్య, పిల్లి నాగేశ్వరరావును అరెస్టు చేశారు. 30 మందితో ఒకేసారి చరవాణిల ద్వారా మాట్లాడే సాంకేతిక పరిజ్ఞానంతో బెట్టింగ్ నిర్వహించే సూట్‌కేసును, హెడ్‌ఫోన్స్, రూ. 30,700 నగదు, ల్యాప్‌టాప్, టీవీలను స్వాధీనం చేసుకున్నారు. ఆ ముగ్గురు నిందితులను విచారిస్తే కొత్తపేటలో మరి కొంత మంది క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు సమాచారం సేకరించారు. దీంతో బుధవారం కొత్తపేటలోని ఆ ఇంటిని గుర్తించిన ప్రత్యేక పోలీసు బృందాలు దాడి చేయగా అక్కడ బెట్టింగ్ నిర్వహిస్తున్న అమరావతిరోడ్డు ఆంజనేయపేటకు చెందిన మాదినేని బాలాజీ, పెదకూరపాడు మండలం, కంబంపాడుకు చెందిన భలుసుపాటి చిరంజీవిలను అరెస్టు చేశారు. వారి నుంచి బెట్టింగ్‌కు ఉపయోగించే సాంకేతిక పరికరాలు, చరవాణిలు, రూ.13,140 నగదు, బంగారు వస్తువులు, టీవీ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న డీఎస్పీలు, ఎస్సైలు, ఐటీకోర్ సిబ్బంది బాలాజీ, సీసీఎస్ సిబ్బంది సాగర్, అనిల్, క్యూఆర్టీ పోలీసులు మస్తాన్‌వలి, శ్రీనివాసరావు, అంజి, రవికుమార్‌లను అభినందించారు.


నిందితుల వివరాలు వెల్లడిస్తున్న ఏఎస్పీ సుబ్బరాయుడు, డీఎస్పీలు

బెట్టింగ్ నిర్వాహకులపై నిఘా: ప్రత్యేక పోలీసు బృందాలు నిరంతర నిఘా కొనసాగించాలని ఎస్పీ ఆదేశించినట్లు ఏఎస్పీ తెలిపారు. ప్రస్తుతం పట్టుబడిన ఐదుగురు నిందితులకు ఇంకా ఎవరెవరు సహకరిస్తున్నారు, వీరితో బెట్టింగ్ బుకీలు ఎంతమంది పరిచయం ఉన్నారు, బెట్టింగ్ నిర్వహణ ఎక్కడెక్కడ జరుగుతున్నాయని లోతుగా దర్యాప్తు చేసి వారందరిని అరెస్టు చేస్తామని చెప్పారు.

ప్రపంచ పోలీసు, ఫైర్ గేమ్స్‌లో.. తులసీ చైతన్యకు పతకాల పంట

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: అమెరికాలో ఈ నెల 9 నుంచి జరుగుతున్న ప్రపంచ పోలీసు, ఫైర్ గేమ్స్-2017లో విజయవాడకు చెందిన ఎం.తులసీచైతన్య స్విమ్మింగ్‌లో మూడు రజత, ఒక కాంస్య పతకాలను కైవసం చేసుకున్నాడు. ఓపెన్ వాటర్ (సముద్రంలో ఈత) 3.2 కి.మీ కేటగిరీలో రజత పతకాన్ని సొంతం చేసుకోగా 400 మీటర్ల ఫ్రీ స్టైల్, 450 మీటర్ల రిలేలో రజత పతకాలు కైవసం చేసుకున్నాడు. అదే విధంగా 100 మీటర్ల బ్యాక్ స్ట్రోక్‌లో కాంస్య పతకం గెలుచుకున్నాడు.


సాధించిన పతకాలతో తులసీ చైతన్య

పైసలున్నాయ్.. పరికరాలే రానంటున్నాయ్





నిర్ణయం కాని యంత్రాల ధరలు

ఖరీఫ్ సీజన్ ఆరంభమైంది. వ్యవసాయ యాంత్రీకరణ ఉపప్రణాళిక అమలుకు కేంద్రం నుంచి మంజూరయ్యే నిధులు సైతం మంజూరయ్యాయి. కానీ పరికరాల ధరల నిర్ణయంపై ఇంకా పీఠముడి వీడలేదు. దీనికి తోడు యంత్రాల కొనుగోళ్ల మార్గదర్శకాలు చిన్న, సన్నకారు రైతులకు ఇబ్బందికరంగా మారాయి. ఈ విషయంపై పునఃపరిశీలన చేయాలనే డిమాండ్‌పై వ్యవసాయశాఖ నుంచి ఇప్పటి వరకు ఎటువంటి స్పందన లేదు. యంత్రాల ధరల నిర్ణయంలో జాప్యంపై ఉన్నతాధికారులు సైతం నోరువిప్పటం లేదు. జీఎస్టీ ప్రభావం అని కొందరు చెబుతుంటే..నిధులు ఇతర పథకాలకు మళ్లించారని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఏది ఏమైనా ధరల నిర్ణయం జరిగితే కాని పథకం అమలులో ముందడుగు పడేలా లేదు.

యాంత్రీకరణ ఉపప్రణాళిక అమలుకు రూ.19.91 కోట్లు

న్యూస్‌టుడే, పొన్నూరు

కేంద్రప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ యాంత్రీకరణ ఉప ప్రణాళికలను అమలు పరుస్తున్నాయి. ఇందుకు ఏటా నిధులను కేటాయించి పరికరాల కొనుగోళ్ల సందర్భంలో రైతులకు రాయితీ వాటా మొత్తాలను చెల్లిస్తుంటారు. ఇప్పటికే గుంటూరు జిల్లాకు 12.96 కోట్లు, కృష్ణా జిల్లాకు 6.95 కోట్లు నిధులు ఇందు కోసం కేటాయించారు. పథకం అమలులో కీలకమైన పరికరాల ధరల నిర్ణయం జరగనిదే..రైతు వాటా..రాయితీ మొత్తాల విషయం తేలదు. లబ్ధిదారులు డీడీ ఎంతకు తీయాలో కూడా అర్థం కాని పరిస్థితి. ప్రజా ప్రతినిధులైనా చొరవ చూపి ధరలు నిర్ణయించి రైతులకు త్వరితగతిన పరికరాలు అందేలా చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందని రైతాంగం అభిప్రాయపడుతోంది.

దరఖాస్తు చేయటం ఇక సులువు

గతంలో పరికరాలు కావాల్సిన రైతులు మీసేవ కేంద్రాలకు వెళ్లి దరఖాస్తు చేసేవారు. ఇందుకోసం నానా ఇబ్బందులు ఎదుర్కొనే వారు. ఒక్కోసారి మీసేవ సిబ్బంది తప్పులు నమోదు చేయడంతో కాళ్లరిగేలా తిరగాల్సి వస్తుంటుంది. తాజా మార్గదర్శకాల ప్రకారం వ్యవసాయశాఖ కార్యాలయంలోనూ దరఖాస్తు చేయవచ్చు. ఇది రైతులకు ఊరటనిచ్చే అంశం. మార్గదర్శకాల ప్రకారం రైతులకు పరికరాలు అందిస్తామన్నారు.

కొనుగోళ్ల ప్రక్రియ ఇలా

పరికరాలు కావాల్సిన రైతులు మండల వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించి దరఖాస్తులు అందించాలి. వీటిని జిల్లా ఉన్నతాధికారులకు పంపితే వారు రైతులకు ప్రొసెడింగ్ నెంబర్లను కేటాయిస్తారు. ఈ నెంబర్‌ను తీసుకుని ఏ పరికరం కావాలో అవి లభించే వ్యాపారి వద్దకు వెళ్లి కొనుగోలు చేయాలి. నగదును బ్యాంకు నెఫ్ట్ ద్వారా చెల్లించాలి. రైతు ఏ ఖాతా నుంచి నగదు చెల్లిస్తారో అందులోనే రాయితీని మొత్తాన్ని జమ చేస్తామని కృష్ణా జిల్లా సంయుక్త వ్యవసాయశాఖ సంచాలకులు యు.నరసింహారావు వెల్లడించారు.

రాయితీ వర్తింపు ఇలా..

చిన్న సన్నకారు, మహిళలకు 50 శాతం, పెద్ద రైతులకు 40 శాతం, ఎస్సీ, ఎస్టీ రైతులకు 70 శాతం రాయితీ వర్తింపజేస్తూ మార్గదర్శకాల్లో పొందుపర్చినట్లు అధికారులు చెబుతున్నాయి. ఏ రైతు అయినా సరే పరికరం మొత్తం ఖరీదు చెల్లించాల్సి ఉంటుంది.

గుంటూరు జిల్లాకు కేటాయించిన నిధులు

- మినీట్రాక్టర్లు : 30 లక్షలు
- ట్రాక్టర్ పరికరాలైన 9, 10, 11 వరుసల నాగళ్లు, రోటో వేటర్లకు 5.13 కోట్లు కేటాయింపు
- పవర్, తైవాన్ స్ప్రేయర్లకు రూ. 3కోట్లు.
- రోటోవేటర్లకు రూ.1.25 కోట్లు.
- వరికోత యంత్రాలకు 1.50 కోట్లు.
- పవర్ టిల్లర్‌లకు రూ.50లక్షలు.
- అద్దెకు ఇచ్చే పరికరాలకు రూ.40 లక్షలు కేటాయించారు.

కృష్ణా జిల్లాకు నిధులు

- ట్రాక్టర్ పరికరాలకు రూ.3 కోట్లు
- పవర్ స్ప్రేయర్లు, తైవాన్ స్ప్రేయర్లకు రూ.కోటి.
- రోటోవేటర్లకు రూ.1.50 కోట్లు
- పాడిరేపర్స్‌కు రూ.65లక్షలు
- పవర్ టిల్లర్‌కు రూ.30 లక్షలు
- రైతులకు అద్దెకు ఇచ్చే పరికరాలకు రూ.40లక్షలు

కళాకారులకు అంబేడ్కర్ అవార్డులు

12న తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ప్రదానం

తెనాలి(మారీస్‌పేట)న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ నిర్మించిన అంబేడ్కర్ 100 ఎపిసోడ్‌ల ధారావాహిక (బుల్లితెర చిత్రం)లో నటించిన నటీనటులకు అవార్డులు ప్రదానం చేస్తున్నట్లు సీరియల్ దర్శకులు, కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు దిలీప్ రాజా చెప్పారు. గురువారం తెనాలిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ అవార్డులను ప్రకటించారు. దేశంలో బి.ఆర్.అంబేడ్కర్ జీవితాన్ని 100 ఎపిసోడ్‌లుగా నిర్మించిన ఖ్యాతి తెలుగు భాషకు, తెలుగు జాతికి మాత్రమే దక్కిందన్నారు. సుమారు 500 మంది కళాకారులు నటించిన ఈ ధారావాహికలో ప్రస్తుతం 85 ఎపిసోడ్‌ల వరకు ప్రసారం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 1.18కోట్ల మంది ప్రేక్షకులు వీక్షించి టెలివిజన్ చరిత్రలో ఈ బుల్లితెర చిత్రానికి మంచి గుర్తింపు తెచ్చారని అభినందనలు తెలిపారు. గతంలో రామాయణం, రుతురాగాలు ధారావాహికను చూసినట్లుగా గ్రామాల్లో ప్రజలు దూరదర్శన్ ప్రసారం చేసే ఈ సీరియల్‌ను చూసేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ కొంత మంది ఉత్తమ కళాకారులను ఎంపిక చేసి అవార్డులు ప్రకటించిందన్నారు. ఒక సీరియల్‌లో ఇంతమంది ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు నటించిన ఖ్యాతి దీనికే దక్కిందని, అదంతా అంబేడ్కర్ పేరును చూసి మాత్రమేనన్నారు. 12వ తేదీ మధ్యాహ్నం 12.04 గంటలకు తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో అవార్డులప్రదానం ఉంటుందన్నారు.

అవార్డులకు ఎంపికైన కళాకారులు.. అంబేడ్కర్ పాత్రధారులు వార్షిక్ ఆలూరి (బాలనటులు), గోవాడ వెంకట్, అంబేడ్కర్ భార్య రమాదేవి పాత్రధారి భార్గవి, లాలా లజపతి రాయ్ పాత్రలో మెప్పించిన ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు, దుర్గాభాయ్ దేశ్‌ముఖ్‌గా ఎమ్మెల్యే అనిత, ప్రీతి లత వడేదార్‌గా శాసనసభ్యురాలు సౌమ్య, గాంధీజీగా లుక్కా సోమేష్, జవహర్‌లాల్ నెహ్రూగా అనేష్ కుమార్ రాజు, బరోడా మహారాజుగా బెల్లంకొండ వెంకట్ ఇతర పాత్రధారులు నరసింహరాజు, గుత్తికొండ భార్గవ, బెజవాడ నాగమణి, శోభ, స్వప్న, సత్య ఏలేశ్వరమ్, కల్నల్ జె.ఎ.మిర్, చాణక్య, వసంత యామిని, మోనాలిస, సవిత అంబేడ్కర్, శృతి, టీనా చౌదరి, మిలటరీ ప్రసాద్ తదితరులకు అవార్డులు ప్రకటించారు.

వైభవంగా శనైశ్చరస్వామి తెప్పోత్సవం



శనైశ్చరస్వామి వార్ల ఉత్సవమూర్తులు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం దత్త దేవాలయమైన శనైశ్చరస్వామి వార్ల దీక్షా మహోత్సవాల ముగింపు సందర్భంగా గురువారం జ్యేష్టాదేవి సమేత శనైశ్చరస్వామి వార్ల ఉత్సవమూర్తులకు కృష్ణా నదిలో తెప్పోత్సవం నిర్వహించారు. సీతమ్మవారి పాదల సెంటరు నుంచి ఉత్సవమూర్తులను పల్లకీలో ఉంచి భక్తులు ఊరేగింపుగా కృష్ణా నదీ తీరానికి తీసుకువచ్చారు. దుర్గగుడి ఈవో సూర్యకుమారి ఉత్సవ మూర్తులకు పూజాదికాలు నిర్వహించి తెప్పోత్సవాన్ని ప్రారంభించారు. శనైశ్చరాలయాన్ని దుర్గగుడిలో విలీనం చేసిన తరువాత ప్రతిష్ఠాత్మకంగా స్వామివార్ల కల్యాణం, రథోత్సవం చివరి రోజున జలవిహారం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. శనైశ్చరస్వామి వార్ల దీక్ష తీసుకునే భక్తులు కూడా గత ఏడాదికంటే పెరిగినట్లు అధికారులు తెలిపారు. దుర్గాఘాట్ నుంచి మూడు ప్రదక్షిణలు చేసిన అనంతరం ఉత్సవ మూర్తులను మేళతాళాల మధ్య శనైౖరస్వామి ఆలయానికి చేర్చడంతో దీక్షా మహోత్సవాలు ముగిశాయి. దుర్గాఘాట్ వద్ద భక్తులు ఉత్సవ మూర్తుల జలవిహారాన్ని ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో ఏఈవో అచ్యుతరామయ్య, సూపరింటెండెంట్ సుబ్బారావు, ఆలయ ప్రధానార్చకులు శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

12 నుంచి పవిత్రోత్సవాలు ప్రారంభం

శ్రీదుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో ఈ నెల 12 నుంచి 14 వరకు తయాహ్నిక దీక్షాపూర్వక పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు దుర్గగుడి ఈవో సూర్యకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. 12న తెల్లవారు జామున 3 గంటలకు ఆలయశుద్ధి, ప్రధాన, ఉపాలయాల్లో ఉత్సవమూర్తులకు స్నపనాభిషేకం, ములవిరాట్టుకు అలంకారం అనంతరం ఉదయం 8 గంటలకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారని తెలిపారు. ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహ వచనం, కలశస్థాపన, మండపారాధన, అగ్నిప్రతిష్టాపన, మండప దేవత హవనాలు నిర్వహిస్తారు. 13న ఉదయం 5 గంటలకు ప్రధాన, ఉపాలయాల్లోని ఉత్సవమూర్తులకు, మూలవిరాట్టుకు పవిత్రాల ధారణ చేస్తారు. ఈనెల 14న ఉదయం 8.30 నుంచి 10 గంటల వరకు మండప హోమాలు, మండప పూజలు, ఉదయం 11 గంటలకు పూర్ణాహుతి, కలశోద్వాసన నిర్వహిస్తామని పేర్కొన్నారు.

నేడు, రేపు కేఎల్‌యూలో జాతీయ సాంకేతిక ఉత్సవం

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలోని కేఎల్ విశ్వవిద్యాలయంలో ఈనెల 11, 12 తేదీల్లో యాంత్రిక్-2017పేరుతో జాతీయ సాంకేతిక ఉత్సవం నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం అధిపతి డాక్టర్ శ్రీనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. మెకానికల్ ఇంజినీరింగ్ రంగంలో వస్తున్న అధునాతన పరిశోధనలు అనే అంశంపై పేపర్, పోస్టర్ ప్రదర్శనలు నిర్వహిస్తారు. దేశవ్యాప్తంగా వివిధ కళాశాలలతో పాటు వివిధ విశ్వవిద్యాలయాల నుంచి 1500 మంది విద్యార్థులు సదస్సుకు హాజరవుతారని తెలిపారు. 11వ తేదీన సదస్సును డీజీపీ నండూరు సాంబశివరావు ప్రారంభిస్తారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ సత్యనారాయణ, ఇస్రో చీఫ్ సిస్టం మేనేజర్ హెలెన్‌బూసిల్ ప్రసంగిస్తారని తెలిపారు.



ఉదయం 10 గంటలకు మద్యం దుకాణాలు తెరచుకోవాలి. కానీ ఉదయం 8 గంటలకే దుకాణంలో మద్యం తాగి పాఠశాల బస్సును నడుపుతూ బాపట్ల పట్టణంలోని సూర్యలంక రోడ్డులో డ్రైవర్ ఈటీవీ ప్రతినిధి కంట పడ్డాడు. మద్యం మత్తులో జోగుతూ బస్సు నడుపుతున్న వైనాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లగా వెంటనే వారు స్పందించి నిలుపుదల చేశారు. బ్రీత్ ఎనలైజర్ పరికరంతో డ్రైవర్‌ను పరీక్షించగా పూటుగా మద్యం తాగి ఉన్నట్లు తేలింది. పాఠశాలకు వెళ్లే ముందుగానే వారి భవిష్యత్తు మత్తులో జోగుతున్న డ్రైవర్ చేతిలో సాగుతోంది. వారికి ఏమైనా అయితే.. ఊహకే కష్టంగా ఉంది.

గడచిన ఏప్రిల్‌లో సత్తెనపల్లి పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాల బస్సు సుమారు 60 మంది విద్యార్థులను వారిళ్ల వద్ద దించేందుకు వెళ్తుంది. మద్యం తాగి అడ్డదిడ్డంగా నడుపుతున్న డ్రైవర్‌ని చూసిన విద్యార్థి తండ్రికి భయమేసింది. వెంటనే వేగంగా బస్సు ముందుకెళ్లి నిలుపుదల చేశారు. మరికొందరు తల్లిదండ్రులు అదే సమయానికి అక్కడికి చేరారు. మద్యం తాగి వాహనం ఎందుకు నడుపుతున్నావని ప్రశ్నిస్తే అతడు పరారయ్యాడు. వెంటనే బస్సులో నుంచి పిల్లల్ని దించి తమ సొంత వాహనాల్లో ఎక్కించుకెళ్లారు. డ్రైవర్‌పై పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి కౌన్సెలింగ్ ఇచ్చారు. విద్యార్థి తండ్రి గమనించకుంటే నిరంతరం వాహనాల రద్దీ ఉండే మార్గంలో ప్రయాణిస్తున్న బడిబస్సుకు క్షణక్షణం గండంగా ఉండేది.

ఓ కంట కనిపెట్టండి..!



తాజాగా గురువారం గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలంలో విద్యార్థులను ఎక్కించుకునేందుకు ఆపుతున్న సమయంలో గుంటూరు నుంచి నరసరావుపేట వెళుతున్న ఆర్టీసీ బస్సు పాఠశాల బస్సును వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ సమయంలో బస్ ఎక్కడానికి వేచి ఉన్న విద్యార్థులను, అక్కడే ఉన్న మహిళపై నుంచి పాఠశాల బస్సు దూసుకుపోయింది. ఎనిమిది మంది విద్యార్థులు గాయపడ్డారు.

పాఠశాల బస్సు డ్రైవర్లతో జాగ్రత్త | **మద్యం మత్తు, అతివేగంతో నడుపుతున్న వైనం** | **రవాణా, పోలీసు శాఖలు దృష్టి సారించాలి**

అమరావతి గ్రామీణం, న్యూస్‌టుడే:

మనదేశంలో ప్రతి ఆరు నిమిషాలకు ఒక రోడ్డు ప్రమాద మరణం సంభవిస్తుంది. నవ్యాంధ్రలో ఇది ప్రతి మూడు, నాలుగు నిమిషాలకే ఉంటుంది. ఏటా నవ్యాంధ్రలోని గుంటూరు, కృష్ణా జిల్లాల్లో రోడ్డు ప్రమాద మరణాలు 6 వేలు దాటుతున్నాయి. గుంటూరు, విజయవాడ నగరాల్లో అయితే సగటున రోజుకు ఇద్దరు మరణిస్తున్నారు. సాధారణ రోడ్డు ప్రమాదాలతో పాటు బడిబస్సుల ప్రమాద ఘటనలు ఆందోళన కలిగించే రీతిలో ఉంటున్నాయి. ఎక్కువ మంది విద్యార్థులతో ప్రయాణించే బస్సులు ప్రమాదానికి గురైతే జరిగే నష్టం తీవ్రంగా ఉంటుంది. రోడ్డు ప్రమాదాల్లో 48 శాతం డ్రైవర్ల తప్పిదాలతోనే చోటుచేసుకుంటున్నట్లు కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన సర్వేలతో పాటు రోడ్డు భద్రతపై వివిధ కమిటీల సర్వేలో తేలింది. ఇబ్బడిముబ్బడిగా మద్యం దొరుకుతుండటంతో ఆ మత్తులో జోగుతూ డ్రైవర్లు ప్రమాదాలు చేస్తున్నారు. మరోవైపు లైసెన్సులు లేకుండా.. రోడ్డు భద్రతపై అవగాహన లేకుండా ప్రయాణాలు సాగించే వాహన చోదకులు ఎక్కువ మంది ఉంటున్నారు. ఈ పరిస్థితుల్లో రోడ్డు భద్రత స్వీయ అప్రమత్తతోనే సాధ్యమని గుర్తించాలి.

గుంటూరు, కృష్ణా జిల్లాల్లో బడిబస్సులు 4,800 వరకు ఉన్నాయి. ఇవి నిబంధనల మేరకు ఉన్నాయా అంటే లేదనే సమాధానం వస్తుంది. ఇటీవలే విజయవాడ, గుంటూరు నగరాల్లో రోడ్డు రవాణా శాఖ అధికారులు బడిబస్సుల్ని తనిఖీ చేసి కండిషన్‌లో లేవని 20కి పైగా బస్సులపై కేసులు నమోదు చేశారు. బస్సులు సరిగ్గా లేకపోవడం ఒక సమస్యయితే వాటిని నడిపే డ్రైవర్లు అంతకంటే పెద్ద సమస్య. అందుబాటులో ప్రభుత్వ పాఠశాలలున్నా బడిబస్సు ఎక్కితేనే తమ పిల్లలు బాగా చదువుతున్నట్లుగా తల్లిదండ్రులు సైతం భావిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో బడిబస్సులు ప్రతి ఊరిని పలకరిస్తున్నాయి. వేకువ జామున 6 గంటలకే లేచి వడివడిగా సిద్ధమై 10 నుంచి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న బడికి చిన్నారులు వెళ్లాల్సి వస్తుంది. నగరాలు, పట్టణాల్లో కొంత దూరం తగ్గినా ఇదే పరిస్థితి ఉంటుంది. గ్రామాల నుంచి బడికి పిల్లలు చేరేందుకు సగటున 40 నిమిషాల నుంచి గంటన్నర సమయం పడుతుంది. బస్సు డ్రైవర్‌పైనే వీరి భవితవ్యం ఆధారపడి ఉంది. ఈనేపథ్యంలో ఎలాంటి డ్రైవర్ బడి బస్సులకు ఉండాలో ఆలోచించాల్సిన తరుణమిది. దీనిలో అటు విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు బడుల యాజమాన్యాలకూ బాధ్యత ఉంది.



బాపట్లలో మద్యం తాగి పట్టుబడిన బడి బస్సు డ్రైవర్

తల్లిదండ్రుల బాధ్యత ఇదీ..

- బడిబస్సుల్ని నడిపే డ్రైవర్ల తీరును తల్లిదండ్రులు నిశితంగా పరిశీలించాలి. వారి మానసిక పరిస్థితి ఎలా ఉంటుందో కూడా తెలుసుకోవాలి.
- పిల్లల ద్వారా డ్రైవర్ పనితీరును తెలుసుకుని పిల్లల భద్రత దృష్ట్యా వారిపై యాజమాన్యాలకు సూచనలు చేయాలి.
- బస్సు డ్రైవర్ మద్యం తాగుతున్నాడని, బస్సు నడిపే సమయంలో ఫోన్ మాట్లాడుకుంటూ, పాటలు వింటూ.. స్టీరింగ్‌ను ఇష్టారాజ్యంగా తిప్పుతున్నాడని పిల్లలు తల్లిదండ్రులకు చెప్పినా వారు పెడచెవిన పెడుతున్నారు. ఎందుకలా చెబుతున్నారో గమనించి ఓ కంట కనిపెడితే నిర్లక్ష్యంగా వాహనాలు నడిపే వారి చేతికి బస్సులు వెళ్లవు.

పాఠశాలల యాజమాన్యాలూ పరిశీలించారా..!

- బస్సు డ్రైవర్‌కు లైసెన్సుతో పాటు బస్సు ఫిట్‌నెస్ ఉందో లేదో చూసుకోవాలి.
- డ్రైవర్ ఆరోగ్య పరిస్థితిపై అవగాహన ఉండాలి. రక్తపోటు, మధుమేహం, నేత్ర సమస్యలు వంటి ఉన్నాయేమో తెలుసుకోవాలి.
- ఇటీవల ఆరోగ్య పరీక్షల నివేదికను తెప్పించుకుంటే మేలు.
- మద్యం, సిగరెట్, గుట్కా వంటి దురలవాట్లు ఏమైనా ఉన్నాయేయో ఆరా తీయాలి. అటువంటివి ఉన్నట్లు తెలిస్తే.. వారిని తీసుకోకూడదు.
- డ్రైవర్‌తోపాటు ఓ పర్యవేక్షకుడిని పంపించి నడిపే తీరుపై తెలుసుకుంటూ ఉండాలి. తరచుగా తనిఖీలు చేయాలి.

సాంకేతిక పరిజ్ఞానంతో నిఘా ఉంచాలి..

సాధారణ వాహనాలతో పోల్చితే బడిబస్సులపై ప్రస్తుత పరిస్థితుల్లో నిఘా ఎంతో అవసరం. పోలీసు, రవాణా శాఖ దీనిపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలి. బ్రీత్ ఎనలైజర్లతో తరచూ డ్రైవర్లను పరీక్షించాలి. లైసెన్సుల్లేని, యుక్త వయసు రానివారి చేతిలో స్టీరింగ్ ఉంటే వారిపై చర్యలు తీసుకోవాలి. జీపీఎస్ ఆధారంగా ఇప్పటికే కొన్ని నగరాల్లో నిఘా ఉంచుతున్నారు. బడితో పాటు బస్సులో ఈ జీపీఎస్ ఉంటుంది. ఇప్పటికే ముంబయి, హైదరాబాద్, బెంగళూరుతో సహా కొన్ని నగరాల్లో ఈ సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉంది. జీపీఎస్‌తో సెల్‌ఫోన్లను అనుసంధానం చేసుకోవచ్చు. తద్వారా బడిబస్సులో విద్యార్థి ఎక్కినప్పటి నుంచి ఇంటికి చేరే వరకు ఆ వాహనం కదలికల్ని గమనించవచ్చు. నవ్యనగరి ఇప్పటికే సాంకేతిక బాటలో ఆదర్శంగా ముందుకెళ్తుంది. బడిబస్సులకు సైతం సాంకేతికతతో కూడిన నిఘాను అనుసంధానం చేస్తే ప్రమాదాలకు అవకాశం ఉండదు. విజయవాడలోని కమాండ్ కంట్రోల్ రూం ద్వారా రాష్ట్రమంతటా శాంతి భద్రతల పరిస్థితిని ప్రభుత్వం పర్యవేక్షిస్తుంది. దానికి బడి బస్సుల సాంకేతికతను అనుసంధానం చేస్తే చిన్నారులకు రక్షణతో కూడిన ప్రయాణ భరోసా ఎల్లప్పుడూ ఉంటుంది.



తలకు గాయాలైన వెంకటఅభిరామ్



మెడ కింద భాగాన గాయాలైన అరిఫ్

పాఠశాల బస్సును ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

8 మంది చిన్నారులకు గాయాలు

ఫిరంగిపురం, న్యూస్‌టుడే: ప్రైవేట్ పాఠశాల బస్సును ఆర్టీసీ బస్సు ఢీ కొట్టిన ఘటనలో 8 మంది విద్యార్థులతో పాటు ఒక మహిళ గాయపడిన సంఘటన గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం వేములూరిపాడు సమీపంలో గురువారం ఉదయం జరిగింది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం ... మేడికొండూరు మండలం పేరేచర్లలోని సెక్రెడ్ హార్ట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల బస్సు ఫిరంగిపురం మండలంలోని అమినాబాద్ నుంచి విద్యార్థులను తీసుకువెళ్లేందుకు వస్తోంది. బస్సులో అప్పటికే 11 మంది విద్యార్థులు ఉన్నారు. మార్గమధ్యలో తులసీ సీడ్స్ వద్ద విద్యార్థులను ఎక్కించుకునేందుకు ఆపుతున్న సమయంలో గుంటూరు నుంచి నరసరావుపేట వెళుతున్న ఆర్టీసీ బస్సు పాఠశాల బస్సును వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ సమయంలో బస్ ఎక్కడానికి వేచి ఉన్న విద్యార్థులను, అక్కడే ఉన్న మహిళపై నుంచి పాఠశాల బస్సు దూసుకుపోయి అక్కడ ఉన్న చెట్టుకు ఢీకొని ఆగిపోయింది.

చిన్నారులకు గుంటూరులో చికిత్స: గాయాలైన చిన్నారులను గుంటూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఎల్‌కేజీ విద్యార్థులు షేక్. అన్వర్, నాగుల్‌మీరా షేక్. అరీఫ్, రెండో తరగతి జి. దీపిక, షేక్. షరీఫ్, వెంకట్ అభిరామ్ తోపాటు నాగుల్‌మీరా తల్లి జానీబేగం గాయపడ్డారు. వీరంతా కొత్తపేట గౌరీ శంకర్ థియేటర్ రోడ్డులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నాగుల్‌మీరా, దీపికకు బలమైన గాయాలవ్వగా బి బ్లాక్‌లో చికిత్స అందిస్తున్నారు. అందరి ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని వైద్యులు తెలిపారు. వీరంతా కూడా పేరేచర్లలోని బ్రిడ్జి వద్ద ఉన్న ఓ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్నారు. ఎస్ఐ ఎం. అనందరావు ఆసుపత్రికి చేరుకుని పిల్లల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడి ప్రమాద తీరుపై బాధిత కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.



తలకు గాయాలైన జానీబేగం

భార్యపై దాడి కేసులో

భర్తకు మూడేళ్ల జైలు

విజయవాడ న్యాయవిభాగం, న్యూస్‌టుడే: భార్యపై దాడి కేసులో భర్తకు మూడేళ్ల జైలు, రూ. 4 వేలు జరిమానాను విధిస్తూ మహిళా సెషన్స్ న్యాయస్థానం న్యాయమూర్తి బబిత గురువారం తీర్పు చెప్పారు. విజయవాడలోని సింగ్‌నగర్ డాబా కొట్ల కూడలిలో నివసించే వాసుపల్లి రాజుకు కుమారిలకు పదిహేడేళ్ల కిందట వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు. భర్త వ్యసనాలకు బానిసై భార్యను అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేస్తుండేవాడు. ఈ క్రమంలో 2014 ఏప్రిల్ 17న భర్త రాజు భార్యపై మిషన్ కత్తెరతో దాడి చేయడంతో ఆమె గాయాలతో ఆస్పత్రిపాలైంది. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన నున్న పోలీసులు నిందితుడు రాజును అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. ఈ కేసులో 9 మంది సాక్ష్యాన్ని ఏపీపీ గరిమెళ్ల దైవప్రసాద్ న్యాయస్థానంలో నమోదు చేయించారు. అనంతరం కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి, నిందితునిపై నేరారోపణ రుజువు కావడంతో మూడేళ్ల జైలు, జరిమానాను విధించారు.



జలసిరికి సౌరశక్తి!

అనుమానాలతో వెనుకంజ వేస్తున్న రైతులు

అవగాహన కలిగిస్తేనే లక్ష్యానికి చేరువ

రైతుల పంట పొలాల్లో సిరులు కురిపించేలా ప్రభుత్వం ఎన్టీఆర్ జలసిరి పథకం ప్రవేశపెట్టింది. అయితే అమలు విషయంలో ఈ కార్యక్రమం అన్నదాతల అపోహల మధ్య వేగం అందుకోవటం లేదు. విద్యుత్తు మోటార్ స్థానంలో సౌర విద్యుత్తును ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం విధాన నిర్ణయం తీసుకోవటంతో చాలామంది ఆసక్తి చూపడం లేదు. తొలుత పంట భూముల్లో బోర్‌వెల్స్ వేయించుకోవటానికి ఆసక్తి చూపిన వారు సైతం అధికారులు మంజూరు చేసిన తర్వాత సౌర విద్యుత్తు మోటార్లను బిగించుకోవటం ఇష్టం లేక వెనక్కి తగ్గుతున్నారు. దీంతో జిల్లాలో జలసిరి కార్యక్రమం ముందుకు సాగని పరిస్థితి. కర్షకుల్లో నెలకొన్న అనుమానాలు నివృత్తి చేసేలా అధికారులు అవగాహన కల్గించినపుడే ఈ పథకం లక్ష్యం నెరవేరే అవకాశముంది.

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే:

ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ పనులకు అనుసంధానం చేయటంతో జలసిరి పథకం కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిర జలప్రభను ఎన్టీఆర్ జలసిరిగా మార్చింది. 2015-16 ఆర్థిక సంవత్సరంలో జలసిరి మొదటి విడతలో 1,783 బోర్‌వెల్స్ వేసి రూ. 11. 44 కోట్లను ప్రభుత్వం చెల్లించింది. విద్యుత్తు మోటార్, కనెక్షన్, ఇతర సామగ్రి అమర్చేందుకు భారీగానే ఖర్చు చేసింది. జలసిరి ఫేజ్-2లో 2016-17 ఆర్థిక సంవత్సరానికి 3 వేల బోర్‌వెల్స్ వేసేందుకు ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించింది. 200 అడుగుల లోతు వరకు వేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వటంతో ఎక్కువ మంది తమ పంట భూముల్లో వీటిని తీయించుకునేందుకు దరఖాస్తులు అందజేశారు. భూగర్భ వనరుల శాఖ అధికారులు దరఖాస్తులను పరిశీలించి సాంకేతిక, ఇతర కారణాలతో కొన్ని తిరస్కరించారు. అయితే సౌర విద్యుత్తుతో మోటార్లు బిగించనుండటంతో కొందరు వెనక్కి తగ్గారు. ఇంధన విద్యుత్తుతో మోటార్లు బిగించుకోవటానికి ఆసక్తి చూపుతున్నారు. దీంతో జిల్లా నీటి యాజమాన్య సంస్థ అధికారులు 1,044 మంది పంట పొలాల్లో బోర్లు వేశారు.

21 మండలాల్లో పనులు

రైతులు తమ వాటాకు సంబంధించి నగదును బ్యాంకుల్లో డీడీలు తీయాలి. అయితే ఎక్కువ మంది డీడీలు తీయటంలో జాప్యం చేస్తున్నా డ్వామా అధికారులు బోర్‌వెల్స్ వేయిస్తున్నారు. జిల్లాలోని 21 మండలాల్లో వీటిని వేశారు. వాస్తవంగా సౌర శక్తితో విద్యుత్తు మోటార్లు వాడటం వల్ల అనేక విధాలుగా ప్రయోజనాలు చేకూరుతాయి. మరమ్మతులు తక్కువ ఉండటంతో పాటు నెల వారీగా బిల్లులు చెల్లించాల్సిన అవసరం ఉండదు. అయితే వీరిలో నెలకొన్న అపోహలను నివృత్తి చేసినపుడు మాత్రమే సౌర విద్యుత్తు మోటార్లను ఏర్పాటు చేసుకుంటారు.

రైతుల్లో సందేహాలు

ఎన్టీఆర్ జలసిరి కార్యక్రమంలో పంట భూముల్లో రైతులకు ఉపయోగకరంగా ప్రభుత్వం రూ. కోట్లు ఖర్చు చేసి బోర్‌వెల్స్ వేయిస్తుంది. భవిష్యత్తు అవసరాలు, రైతులపై విద్యుత్తు ఛార్జీల భారం పడకూడదనే ఉద్దేశంతో సౌర విద్యుత్తు మోటార్లను ప్రభుత్వం వినియోగిస్తుంది. రైతులు మాత్రం సౌరశక్తి విద్యుత్తుపై సందేహాలను దృష్టిలో పెట్టుకుని బోర్‌వెల్స్ వేసుకోవటానికి వెనుకాడుతున్నారు. 5 హెచ్‌పీ సామర్థ్యం గల మోటార్ 200 అడుగుల పైన బోర్‌వెల్స్ నుంచి నీటిని బయటకు లాగేందుకు సహకరించకపోవటం కూడా వారి అనుమానాలకు కారణంగా మారింది. ప్రభుత్వం 200 అడుగుల వరకు మాత్రమే బిల్లులు చెల్లిస్తుంది. నరసరావుపేట, గురజాల డివిజన్లలోని మండలాల్లో కనీసం 250 నుంచి 300 అడుగులు తీస్తేనే నీళ్లు పడే పరిస్థితి ఉంది. దీంతో అదనంగా అయ్యే ఖర్చును భరించేందుకు రైతులు సిద్ధంగా లేరు. నీటి వనరులు సమృద్ధిగా ఉండటంతో కృష్ణా పశ్చిమ డెల్టాలోని రైతులు జలసిరి పథకాన్ని వినియోగించుకోవటం లేదు. కాలువలు, విద్యుత్తు మోటార్లతో నీటిని తోడేస్తున్నారు. ఇలా ఇష్టానుసారంగా నీటిని వినియోగిస్తే భవిష్యత్తులో భూగర్భ జల వనరులు తగ్గిపోయి నీటి సమస్యలు ఎదురయ్యే పరిస్థితులు ఉన్నాయి. భూగర్భ జల వనరులను పెంచేందుకు ప్రభుత్వం జలసిరిని దశల వారీగా విస్తరిస్తున్నా జిల్లాలో ఆశించిన మేరకు లక్ష్యాలను చేరుకోలేకపోతున్నారు.

నీటి కుంటల నిర్మాణంలోనూ వెనుకడుగే



ప్రతి రైతు తన పొలంలో ఎంతో కొంత నీటి కుంటలను విధిగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. జిల్లాలో 20 వేల నీటి కుంటలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యం నిర్ణయిస్తే ఇప్పటికి కేవలం 3,979 నిర్మాణ పనులను ప్రారంభించారు. 649 నిర్మాణాలు పూర్తయ్యాయి. సగటున రూ. 40 వేలను ప్రభుత్వం చెల్లిస్తుంది. నీటి కుంటలను ఏర్పాటు చేసుకున్నవారు వర్షాభావ పరిస్థితుల్లో నిల్వ ఉన్న నీటిని పంటలకు ఒకటి, రెండు తడులు పెట్టి లాభపడ్డారు. ప్రభుత్వం నీటి కుంటలను ఏర్పాటు చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలు పూర్తి స్థాయిలో నెరవేరటం లేదు. చాలామంది పంట భూమిలో నీటి కుంటలను తీసేందుకు వెనుకాడుతున్నారు. నవ్యాంధ్ర నూతన రాజధాని జిల్లా కావటంతో భూముల విలువలు అమాంతంగా పెరిగిపోవటంతో నీటి కుంటల నిర్మాణానికి ఆసక్తి చూపటం లేదని ఉపాధి హామీ పథకం అధికారులు పేర్కొంటున్నారు.

జలసిరి ఫేజ్-2లో బోరువెల్స్

ప్రభుత్వ లక్ష్యం	3000
రైతులు చేసుకున్న దరఖాస్తులు	11,167
అధికారులు పరిశీలించినవి	6,620
తిరస్కరించినవి	3,974
ఆమోదించినవి	2646
వెనక్కి తగ్గిన రైతుల సంఖ్య	824
వేసేందుకు నిర్ణయించిన బోర్లు	1,822
చివరికి వేసిన బోర్లు	1,044

యూనిట్ విలువ	రూ.55 వేలు
ఎస్సీ, ఎస్టీ వర్గాలు చెల్లించాల్సినది	రూ.6 వేలు
ప్రభుత్వం అందించే రాయితీ	రూ.49 వేలు
బీసీ, ఇతర వర్గాలు చెల్లించాల్సినది	రూ.25 వేలు
ప్రభుత్వం అందించే రాయితీ	రూ.30 వేలు

అవగాహన కల్పిస్తున్నాం — పి.శ్రీనివాసులు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టరు

పంట పొలాల్లో సౌర విద్యుత్తు మోటార్లు వినియోగించటం వల్ల కలిగే లాభాలు, విద్యుత్తు ఆదా అయ్యే విధానం గురించి అవగాహన కల్పిస్తున్నాం. ప్రారంభంలో ఎక్కువ మంది ఆసక్తి చూపకపోవటంతో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించటంతో మార్పు వస్తుంది. ఎన్టీఆర్ జలసిరి కార్యక్రమం ఎన్నో విధాలుగా ప్రయోజనం కల్పిస్తుంది. 649 నీటి కుంటలు నిర్మాణాలు పూర్తి కాగా మరో 3,330 ప్రగతిలో ఉన్నాయి. అర్హులైన ప్రతి ఒక్కరు జలసిరిని ఉపయోగించుకుని లబ్ధి పొందేలా చూస్తాం. నీటి కుంటల నిర్మాణాలకు మా వంతు ప్రయత్నాలు చేస్తున్నా కొందరు సహకరించటం లేదు.

భావ స్వేచ్ఛను హరిస్తున్న భాజపా

గుంటూరువారితోట, న్యూస్‌టుడే: భావ స్వేచ్ఛను హరించే విధంగా మోదీ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మహంకాళి సుబ్బారావు ఆరోపించారు. ఈనెల 9వతేదీన మధ్యప్రదేశ్ ఇండోర్ స్టేడియంలో ఏఐఎస్ఎఫ్- ఏఐవైఎఫ్ లాంగ్‌మార్చ్ బస్సు యాత్రపై జరిగిన దాడిని నిరసిస్తూ గురువారం పాతబస్టాండ్‌లో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా రాష్ట్రాల్లో బస్సు యాత్రకు విద్యార్థి, యువత నుంచి లభిస్తున్న స్పందనను చూసి ఓర్వలేక ఆర్ఎస్ఎస్, భజరంగ్‌దళ్, సంఘపరివార్ శక్తులు దాడులకు పాల్పడ్డాయని ఆరోపించారు. ఈ బస్సు యాత్రపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు వి.సుబ్బారావు, మరియదాస్, బి.వెంకటేశ్వరరెడ్డి, అరుణ్‌కుమార్, డి. కోటేశ్వరరావు, లాలయ్య తదితరులు పాల్గొన్నారు. తొలుత ఆర్ఎస్ఎస్ దిష్టిబొమ్మను దహనం చేశారు.



పాతబస్టాండ్ కూడలిలో ఆర్ఎస్ఎస్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు

స్వాతంత్ర్య వేడుకలకు ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్ శశిధర్

కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య వేడుకలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ కోన శశిధర్ జిల్లా అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య వేడుకల ఏర్పాట్లపై కలెక్టరేట్‌లోని డీఆర్‌సీ సమావేశ మందిరంలో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోన శశిధర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న అన్ని తరగతులకు చెందిన ఉద్యోగులు వేడుకల్లో విధిగా పాల్గొనాలని సూచించారు. ఆరోజున ప్రదర్శించే శాఖల శకటాలు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతిబింబించేవిగా ఉండాలని, ఉత్తమ శకటాలను ఎంపిక చేసి బహుమతులను అందజేస్తామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారికి కూడా ప్రోత్సాహకాలను అందజేయనున్నట్లు పేర్కొన్నారు. వేడుకలను తిలకించేందుకు హాజరయ్యే ప్రజలు కూర్చునేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సదుపాయాలు కల్పించాలని, వేడుకలు జరిగే ప్రాంతంలో శాంతి భద్రతలకు, ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా విద్య, పోలీసు శాఖలు చూడాలన్నారు. వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉత్తమ ప్రతిభ కనబరచిన ఉద్యోగులను స్వాతంత్ర్య వేడుకల్లో సత్కరిస్తామన్నారు. సమీక్షలో జేసీ క్రితికా శుక్ల, జేసీ-2 ముంగా వెంకటేశ్వరరావు, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ స్వప్నిల్, డీఆర్‌వో నాగబాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ శశిధర్, పక్కన జేసీ క్రితికా శుక్ల, స్వప్నిల్, జేసీ-2 వెంకటేశ్వరరావు తదితరులు

మంగళగిరి

బస్సుల రిజర్వేషన్ వివరాలు

మంగళగిరి: మంగళగిరి నుంచి హైదరాబాద్ వెళ్లే ఆర్టీసీ బస్సుల్లో రిజర్వేషన్ వివరాలు ఇలా ఉన్నాయి. 11వ తేదీ మంగళగిరి నుంచి హైదరాబాద్ (కె.పి.హెచ్.బి.) వెళ్లే రాత్రి 10గంటల బస్సులో 10 సీట్లు, రాత్రి 10.30 గంటల సర్వీసులో 08 సీట్లు ఖాళీగా ఉన్నాయి.

ధరవరలు

మంగళగిరి: బియ్యం సన్నాలు రూ.54, బియ్యం రెండో రకం రూ.44, బెల్లం రూ.56, పంచదార రూ.44, పంచదార సన్నం రూ.42, కందిపప్పు(నాగపూర్) రూ.80, కందిపప్పు రూ.65, అల్లం రూ.60, వెల్లుల్లి 1వ రకం రూ.80, వెల్లుల్లి 2వ రకం రూ.60, చింతపండు 1వ రకం రూ.140, చింతపండు 2వ రకం రూ.110, ఉల్లిపాయలు పెద్దవి రూ.14, ఉల్లిపాయలు సన్నవి రూ.12, మినపప్పు రూ.80, పెసలు(నల్లవి)రూ.80, పెసలు(పచ్చవి)రూ.80, ఇడ్లీరవ్వ రూ.26, బొంబాయి రవ్వ రూ.30.

కూరగాయల ధరలు : క్యారెట్ రూ.80, వంకాయలు రూ.50, టమోటా రూ.50, బీర రూ.60, బెండ రూ.40, దొండ రూ.40, పచ్చిమిర్చి రూ.80, దోస రూ.30, కాకర రూ.40, గోరుచిక్కుడు రూ.40, బంగాళదుంప రూ.20, చేమదుంప రూ.40, ములక్కాయ 1కి రూ.5, సొరకాయ రూ.10.

తెరపై ఈనాడు

ఊర్వశి: లై, **విజయ:** జయజానకీ నాయక, **గోపాలకృష్ణ:** ఫిదా, **వెంకటేశ్వర:** నేనేరాజునేనేమంత్రి

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	మండలం	ఫోన్	డెలివరీ తేదీ
రాయల్‌గ్యాస్	మంగళగిరి	232233	8
ఇండేన్‌గ్యాస్	మంగళగిరి	233433	8
అరుణోదయ	మంగళగిరి	233244	8

కాలువల్లో పూడిక

ఎవరికీ లేదు తీరిక

పారిశుద్ధ్య సమస్యతో తాడేపల్లి ప్రజల సతమతం





సుందరయ్యకాలనీలో దుస్థితి



ప్రధాన వీధిలో చేతిపంపు వద్ద....



సలాంహోటల్ వెనుక ప్రాంతంలో మురుగు.

రన్నింగ్‌రూమ్ వద్ద పొంగుతున్న మురుగుకాలువ



ఇళ్లమధ్యనే మురుగు.

దర్పణం

తాడేపల్లి, న్యూస్‌టుడే

తాడేపల్లి పట్టణంలోని మురుగు కాలువల్లో పూడికపేరుకుపోయింది. అనేక ప్రాంతాల్లో మురుగు కాలువలు నిర్మాణానికి నోచుకోలేదు. ప్రధానంగా రన్నింగ్ రూమ్, సలాంహోటల్ కూడలి వెనుక ప్రాంతం, సుందరయ్యనగర్ ప్రాంతాల్లో పరిస్థితి దయనీయంగా ఉంది. పారిశుద్ధ్య నిర్వహణకు కేటాయించిన సిబ్బంది చెత్త కుప్పలు తొలగించేందుకే పరిమితమైపోతున్నారు. పట్టణంలో డ్రైడేలను నిర్వహించాలని పురపాలకశాఖ పదేపదే చెబుతున్నప్పటికీ తూతూమంత్రంగా చెత్త తొలగించి పని ముగిస్తున్నారు. ప్రధానంగా సమస్య ఉన్న ప్రాంతాలపై దృష్టి కేంద్రీకరించకపోవడంతో పౌరుల పడే బాధలు వర్ణనాతీతం. దోమల నిర్మూలనకు ఫాగింగ్ చేసిన దాఖాల లేదు. కాలువల్లో ఎబెట్, బ్లీచింగ్ చల్లిన సందర్భాలు లేవు. దోమల నిర్మూలనకు కావాల్సిన వనరులు ఉన్నా చర్యలు లేకపోవటం గమనార్హం.

మురుగు కాలువలు:	78.04 కిమీ
పక్కా కాలువలు	8.05 కిమీ
ఇంకా నిర్మాణం జరగాల్సిన డ్రెయిన్లు:	69.39 కిమీ
కచ్చా డ్రెయిన్లు	69.39 కిమీ

పట్టణం :	తాడేపల్లి
పురపాలక సంఘం :	మూడోకేటగిరి
జనాభా :	54వేలు
గృహాలు :	16వేలు
విస్తీర్ణం :	19.5చ.కి.మీటర్లు
పారిశుద్ధ్య సిబ్బంది:	91 మంది
చెత్త ఉత్పత్తి:	31 మెట్రిక్ టన్నులు

14వ ఆర్థిక సంఘం నిధులతో మురుగు కాలువల నిర్మాణం : శివారెడ్డి, కమిషనర్.

పట్టణంలో ప్రధానంగా రెండు డ్రెయిన్లతో పాటు మరికొన్ని వార్డుల్లో 14వ ఆర్థిక సంఘం నిధులతో మురుగు కాలువల నిర్మాణం చేపడుతున్నాం. నిధుల కొరత కారణంగా నిర్మాణంలో జాప్యం జరుగుతోంది. వార్డులవారీగా అవసరమైన కాలువలు గుర్తించి కాలువలు నిర్మిస్తాం

ఖాతాదారుల సేవే ప్రథమ కర్తవ్యం

డీజీఎం శివరామకృష్ణప్రసాద్



సంకాబాలాజీగుప్తాకు చిల్లర నాణేలు అందజేస్తున్న డీజీఎం శివరామకృష్ణప్రసాద్, బి.వి.రమణమూర్తి

గ్రామీణమంగళగిరి, న్యూస్‌టుడే: ఖాతాదారుల సేవే ప్రథమ కర్తవ్యంగా సిబ్బంది పనిచేస్తున్నారని గుంటూరు జోన్ ఆంధ్రాబ్యాంకు డీజీఎం శివరామకృష్ణప్రసాద్ తెలిపారు. మంగళగిరిలోని ఆంధ్రాబ్యాంకు శాఖలో నాణేల మేళాను గురువారం నిర్వహించారు. డీజీఎం మాట్లాడుతూ వ్యాపారులు తమ ఆర్థిక అవసరాలకు తగ్గట్లుగా బ్యాంకు సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. మంగళగిరి మున్సిపల్ మాజీ వైస్‌ఛైర్మన్ సంకా బాలాజీ గుప్తాకు, కొందరు ఖాతాదారులకు చిల్లర నాణేలను డీజీఎం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు కరెన్సీ ఛెస్ట్ మేనేజర్ బి.వి.రమణమూర్తి, మంగళగిరి శాఖ మేనేజర్ వై.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పెదకొండూరులో 249 మందికి టీకా



పిల్లలకు టీకా వేస్తున్న సూపర్‌వైజర్ పద్మశ్రీ

పెదకొండూరు(దుగ్గిరాల), న్యూస్‌టుడే: పెదకొండూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గురువారం 249 మందికి ఎం.ఆర్.టీకా వేశారు. ఈమని పీహెచ్‌సీ సూపర్‌వైజర్లు పద్మశ్రీ, దుర్గాప్రసాద్, ఎస్.వి.నరసింహం టీకాలు ఇచ్చారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్, ఉపాధ్యాయులు చేయూత ఇచ్చారు.

మహంకాళి అమ్మవారికి పసుపు, కుంకుమ సమర్పణ



మహంకాళి అమ్మవారికి పసుపు, కుంకుమ తీసుకువస్తున్న మహిళలు

మంచికలపూడి (దుగ్గిరాల), న్యూస్‌టుడే: మంచికలపూడి మహిళలు గురువారం మహంకాళి అమ్మవారికి పసుపు, కుంకుమ తీసుకువచ్చారు. శ్రావణమాసం మూడో శుక్రవారం అమ్మవారి ఆలయంలో శ్రావణలక్ష్మివ్రతం చేశారు ఒక రోజు ముందుగానే మంచికలపూడి మహిళలు పసుపు, కుంకుమ సమర్పించారు. దీని కోసం మంచికలపూడి నుంచి కంఠంరాజుకొండూరు ఆలయం వరకు సుమారు 3 కి.మీ ప్రదర్శనగా నడిచి వచ్చారు. తెచ్చిన పసుపు, కుంకుమను అమ్మవారికి అందజేశారు.

నేడు వ్రతం, అన్నసంతర్పణ

మహంకాళి ఆలయంలో శుక్రవారం శ్రావణ లక్ష్మివ్రతం, అన్నసంతర్పణ చేసేందుకు ఏర్పాట్లు జరిగాయి. ఈవో జొన్నకూటి సూర్యప్రకాశరావు, పాలకవర్గ ఛైర్మన్ దేవభక్తుని రంగప్రసాద్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తారు. వ్రతంలో పాల్గొనే దంపతులు రూ. 1116 దేవస్థానానికి చెల్లించాల్సి ఉంటుంది.

మంగళగిరి

తాడేపల్లిలో వరాహాల పట్టివేత

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లిలో వరాహాల సంచారాన్ని నివారించేందుకు గురువారం పురపాలక అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా దాదాపు 25 పందులను వలవేసి పట్టుకున్నారు. వర్షాకాలంలో మెదడువాపు వ్యాధి రాకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా పందులను పట్టుకుంటున్నారు.

అచ్చెరువొందేలా ఆలయం

దాతృత్వంతో అదనపు సొబగులు

పెరిగిన భక్తిభావం



ఆలయం ముందు భాగంలో సుందరరూపాలు



ధ్యానముద్రలో శివుడు



శాలాహారంలో ఒక వైపు అమ్మవారి విగ్రహాలు



నటరాజు విగ్రహం

పెదకొండూరు(దుగ్గిరాల), న్యూస్‌టుడే

ఆలయాన్ని ఒక్కసారి చూస్తే చాలు కనుల పండగే. తలఎత్తి శాలాహారం వైపు దృష్టి మరలిస్తే ఇక తిప్పుకోవడం కష్టమే. ఒకటిని మించి మరొకటి దేవతామూర్తుల రూపాలు నయనానందకరంగా కనిపిస్తాయి. దాతల సాయంతో పెదకొండూరులోని రాజరాజేశ్వరీ ఆలయం నూతన రూపు సంతరించుకుంది. గ్రామానికి చెందిన మల్లెల వేణుగోపాలకృష్ణమూర్తి-వరలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం అమెరికాలో ఉంటున్న ఆమె తనయుడు వెంకటరమణయోగి దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని భావించారు. తొలివిడతగా రూ. 7 లక్షలు అంచనా వేసినా ఆ తర్వాత రూ. లక్ష పెరిగింది. ఏటి ఒడ్డున ఉన్న ఈ దేవాలయానికి దాదాపు 300 సంవత్సరాల చరిత్ర ఉంది. చోళుల కాలంలో నిర్మించిన ఆలయాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని దాతలు భావించారు. అనుకున్నదే తడవుగా కార్యాచరణకు దిగారు. ముందుగా ముఖమండపం నిర్మించారు. దానిపైన శాలాహారం నిర్మించారు. దీనిపై దక్షిణ దిశలో దక్షిణామూర్తి, అర్ధనారీశ్వరుడు, ధ్యానశివుడు ప్రతిమలు నెలకొల్పారు. తూర్పున శివుడు, పార్వతి, వినాయకుని రూపాలు భక్తులకు ఆశీస్సులు ఇస్తున్నట్లుగా కనిపిస్తాయి. ఉత్తరంవైపు నటరాజస్వామి, దుర్గాదేవి, పార్వతీదేవిల విగ్రహాలను ఏర్పాటు చేశారు. మరో వైపు నటరాజు నాట్యం చేస్తున్నట్లు కనువిందు చేస్తుంది. ఈనెల 12వ తేదీన ప్రారంభోత్సవానికి సన్నాహాలు జరుగుతున్నాయి. నూతనంగా నిర్మించిన ఆలయ ముఖద్వారం గతంలో దాని కంటే కొంత వెడల్పు చేశారు. దీని వల్ల భక్తులకు అసౌకర్యం లేకుండా ఉంటుందని దాతలు భావిస్తున్నారు.

కార్తీకమాసంలో భక్తుల తాకిడి

ప్రాచీనకాలం నాటి ఆలయం కావడంతో ప్రాశస్త్యం ఎక్కువ. కార్తీకమాసంలో భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది ఉపవాసాలు ఉన్నవాళ్ళు, వ్రతాలు చేసే వాళ్లకు ఇక్కడ ఉన్న ఉసిరి చెట్టు కింద దీక్షా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. భక్తుల సౌకర్యార్థం దాతలు ఆలయం చుట్టూ నాపరాళ్లు వేయించారు.

నులకపేటలో 'వనం-మనం'

నులకపేట(తాడేపల్లి), న్యూస్‌టుడే: తాడేపల్లి పరిధిలోని నులకపేట, ప్రకాష్‌నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో గురువారం వనం-మనం కార్యక్రమం నిర్వహించారు. నులకపేట ఉర్దూ పాఠశాల ఆవరణ, ప్రకాష్‌నగర్‌లోని తెల్లక్వారీ ప్రాంతంలో మున్సిపల్ కమిషనర్ శివారెడ్డి, ఆ వార్డు కౌన్సిలర్ ఈదులమూడి డేవిడ్‌రాజు, ఏఈ కృష్ణారెడ్డి మొక్కలు నాటారు. స్థానిక వైకాపా నేతలు కురుబర రమేష్, ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.



మొక్కను నాటుతున్న కమిషనర్ శివారెడ్డి, కౌన్సిలర్ డేవిడ్‌రాజు

మట్టి వినాయకుల తయారీపై శిక్షణ

వడ్డేశ్వరం(తాడేపల్లి): సాంకేతిక విద్యార్థులకు మట్టి వినాయకుల తయారీలో గురువారం విశ్వవిద్యాలయ ఆవరణలో శిక్షణ ఇచ్చారు. ఫైన్‌ఆర్ట్స్ విభాగం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ ముప్పడి రాంబాబు రెండు రోజులపాటు విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఫైన్ ఆర్ట్స్ విభాగం అధిపతి రాజేంద్రకుమార్, చందనకుమార్, సయ్యద్ అహ్మద్, ఆదినారాయణ, శ్రీనాథ్, సుభకరరాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రామిక మహిళా కరపత్రాల ఆవిష్కరణ

తాడేపల్లి: చలో గుంటూరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో శ్రామిక మహిళలు కరపత్రాలు ఆవిష్కరించారు. గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి శ్రామిక మహిళా సెమినార్‌కు మహిళలంతా హాజరుకావాలని సీఐటీయూ డివిజన్ కార్యదర్శి వేముల దుర్గారావు కోరారు.

రహదారి ప్రమాదంలో ఏఆర్ ఏఎస్ఐ దుర్మరణం

తాడేపల్లి: తాడేపల్లి మండలం కొలనుకొండ వద్ద జరిగిన రహదారి ప్రమాదంలో ఒకరు మరణించగా, మరొకరు గాయపడ్డారు. మంగళగిరి ఎల్‌బీనగర్‌కు చెందిన దుర్గారావు(58) విజయవాడలో ఏఆర్ ఏఎస్ఐగా పనిచేస్తున్నారు. గురువారం రాత్రి విధుల నిమిత్తం ద్విచక్రవాహనంపై విజయవాడ వెళుతుండగా కొలనుకొండ వద్ద రహదారి దాటుతున్న వ్యక్తిని ఢీకొట్టి పడిపోయారు. తలకు బలమైన గాయాలు తగిలిని దుర్గారావును తాడేపల్లి మణిపాల్ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందారు. ద్విచక్ర వాహనం ఢీకొని గాయపడిన వ్యక్తి మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఎస్ఐ ప్రతాప్‌కుమార్ వివరాలు సేకరించారు.



మృతుడు దుర్గారావు

పాఠశాలల్ని నిర్వీర్యం చేస్తున్న పాలకులు

విద్యార్థి సంఘాల నాయకుల ఆందోళన

విద్యాసంస్థల బంద్ విజయవంతం

గ్రామీణమంగళగిరి, న్యూస్‌టుడే: విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పలు విద్యార్థి సంఘాల సమన్వయ కమిటీల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. మంగళగిరి పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు మూసివేశారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాల మూసివేత నిలిపివేయాలని.. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు, ఉపకారవేతనాలు పెంచాలని, ఏపీ సెల్ఫ్ ఫైనాన్స్ ఇండిపెండెంట్ స్కూల్ యాక్ట్ 2017ను వెంటనే రద్దు చేయాలని, జి.ఓ.నెం.14ను రద్దు చేయాలని, విశ్వవిద్యాలయాలను అభివృద్ధి చేయాలని, విద్యాసంస్థల్లో అన్ని రకాల ఉద్యోగాలను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాలన్న డిమాండ్లతో బంద్ నిర్వహించారు. పి.డి.ఎస్.ఓ. జిల్లా నాయకుడు జడ బాజీ మాట్లాడుతూ కేజీ నుంచి పీజీ వరకూ ఉచిత విద్యను అందిస్తామని, రాష్ట్రాన్ని నాలెడ్జి హబ్‌గా మార్చుతామని చంద్రబాబు ప్రభుత్వం ప్రచారం చేస్తోందన్నారు. అయితే క్రమబద్ధీకరణ పేరుతో ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల వసతి గృహాలు మూసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఎస్.ఎఫ్.ఐ. జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతి మాట్లాడుతూ రాష్ట్ర విద్యారంగ పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. కార్పొరేట్ స్థాయిలో విద్యాబోధన అంటూనే మరోవైపు ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పి.డి.ఎస్.యు. నాయకురాలు ఝాన్సీరాణి మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అందరికీ విద్య, వైద్యం, ఉపాధి, హక్కుల శాస్త్రీయ, స్వతంత్ర, ప్రజాతంత్ర విద్యా విధానానికై విద్యార్థిలోకం ఉద్యమంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.ఓ నాయకులు ప్రసన్న, ఎం.డి. భాషా, ఏసుబాబు, వెంకస్వామి, రాఘవ, జె.అభిలాష్, భార్గవ్, సుభాష్, నరేంద్ర, వంశీ, బాలాజీ, మధు, ఎస్.ఎఫ్.ఐ నాయకులు బాలాజీ, ఐజాక్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల గేటు వద్ద నినాదాలు చేస్తున్న ఎస్.ఎఫ్.ఐ. ప్రతినిధులు

తాడేపల్లిలో బంద్ విజయవంతం

తాడేపల్లి: ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమవసతి గృహాలను మూసివేతను నిరసిస్తూ పీడీఎస్ఓ విద్యార్థి సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ పిలుపు మేరకు తాడేపల్లి మండలంలోని విద్యాసంస్థలను పీడీఎస్ఓ కార్యకర్తలు బంద్‌చేశారు. పెనుమాక, డోలాస్‌నగర్, ఉండవల్లి గ్రామాల్లోని విద్యాసంస్థలను మూసివేయించారు. పీడీఎస్‌వో నాయకులు ఎండీ బాషా, వెంకటసాయి, అభిలాష్, వంశీ, బాలాజీ, మధు నాయకత్వం వహించారు.



మంగళగిరి ప్రధాన వీధిలో ప్రదర్శనగా వస్తున్న విద్యార్థినులు

విద్యార్థుల సమస్యలపై స్పందించని ప్రభుత్వం

దుగ్గిరాల, న్యూస్‌టుడే: ఫీజుల నియంత్రణ చట్టం తెచ్చిన ప్రభుత్వం విద్యార్థులకు పూర్తి ఫీజులు చెల్లించకుండా ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తోందని ఎస్ఎఫ్ఐ మంగళగిరి డివిజన్ కార్యదర్శి ఇస్సాక్ ఆరోపించారు. ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో గురువారం దుగ్గిరాలలో బంద్ నిర్వహించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకారవేతనాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం లేదన్నారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని కోరుతున్నా నేటికీ సంబంధిత మంత్రి స్పందించకపోవడం బాధాకరమన్నారు. దుగ్గిరాలలోని అన్ని విద్యాసంస్థలు మూతపడ్డాయి.





బంద్ నిర్వహిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు ✦ పాఠశాల మూసి వేయడంతో ఇళ్లకు వెళ్లిపోతున్న విద్యార్థులు

తెనాలి కళా వారసత్వాన్ని కొనసాగించాలి

రెండో రోజు కొనసాగిన రాష్ట్ర స్థాయి బాలల నాటికల పోటీలు

తెనాలి(మారీస్‌పేట), న్యూస్‌టుడే: కళలకు, కళాకారులకు పుట్టినిల్లయిన తెనాలి నుంచి ఆ వారసత్వాన్ని భవిష్యత్తులోనూ కొనసాగించాలని రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు డి.విజయ భాస్కర్ సూచించారు. సూపర్‌స్టార్ కృష్ణ చిల్డ్రన్స్ ఆర్ట్స్ అకాడమి, ప్రఖ్య చిల్డ్రన్స్ ఆర్ట్ థియేటర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రసాయి బాలల నాటికల పోటీలు రెండో రోజు గురువారం కొనసాగాయి. స్థానిక తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో జరిగిన ఉదయం సభా కార్యక్రమానికి కాకతీయ కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ డి.ఎల్.కాంతారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విజయ భాస్కర్ మాట్లాడుతూ మంజరి మధుకర్యం, నందక రాజ్యం వంటి తొలి నాటకాలు తెనాలి నుంచే ప్రదర్శన చేశారన్నారు. తెలుగు నాటకం వైభవాన్ని దేశమంతటా చాటిన ఘనత తెనాలి కళాకారులకు దక్కుతుందన్నారు. ఆ ఉత్సాహాన్ని నేటి తరం కళాకారులు కొనసాగించాలన్నారు.

త్వరలో తెనాలిలో సురభి నాటక ప్రదర్శనలు

రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తెనాలిలో వారం రోజులపాటు 'సురభి' నాటక ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు డి.విజయ భాస్కర్ ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. కళాభిరుచి కల్గిన అధికారులు ఉంటే కళలు నిత్య తోరణంలా వెలుగుతుంటాయని, అందుకు తెనాలి అధికారులే ఉదాహరణ అన్నారు. ఆర్డీవో నరసింహులు మాట్లాడుతూ ప్రస్తుతం టీవీ, సినిమా నటులుగా వెలుగొందుతున్న కళాకారులందరు ఒకప్పుడు రంగస్థలంపై నటులుగా కష్టపడి, పేరు సాధించిన వారేనన్నారు. బాలలు నాటకం గురించి తెలుసుకుని, ఆసక్తి ఉంటే నటులుగా ఎదగవచ్చన్నారు. మున్సిపల్ కమిషనర్ కె.శకుంతల మాట్లాడుతూ సామాజిక సమస్యలను స్పృశిస్తూ సాగే నాటికలు ప్రేక్షకుల మన్ననలు పొందుతాయన్నారు. కళాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో సూపర్‌స్టార్ కృష్ణ విశిష్ఠ వ్యక్తి పురస్కారాలను రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి ముమ్మనేని భానుమతి, రంగస్థల కళాకారిణి బి.లక్ష్మీ జ్యోతి, కూచిపూడి నర్తకి వై.రీతికకు కృష్ణశ్రీ బాల పురస్కారాన్ని అందజేశారు. ఉదయం, సాయంత్రం జరిగిన సభల్లో తెదేపా జిల్లా కార్యదర్శి వీరవల్లి మురళి, వాసిరెడ్డి ప్రియబాంధవి, ఎన్.పి.వి. మల్లికార్జునరావు, జానీభాషా, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ శెట్టి, గరికపాటి సుబ్బారావు, యు.ధర్మారావు, అచ్చేశ్వరరావు, దీపాల సుబ్రహ్మణ్యంను సత్కరించారు.





రీతికకు కృష్ణశ్రీ బాల పురస్కారం అందజేస్తున్న విజయ భాస్కర్, ఆర్డీవో నరసింహులు తదితరులు, సూపర్‌స్టార్ కృష్ణ విశిష్ఠ వ్యక్తి పురస్కారం అందుకున్న రంగస్థల కళాకారిణి లక్ష్మీ జ్యోతి

'స్నేహ మాధుర్యాన్ని' చాటిచెప్పిన నాటిక

బాల్యంలో స్నేహం ఎంత మధురంగా ఉంటుందనే విషయాన్ని ఎంతో హృద్యంగా ప్రదర్శించారు తాడేపల్లి గూడెం బి.వి.ఆర్. కళాకేంద్రం బాల కళాకారులు. 'సుఖమంచి కోటేశ్వరరావు రచించిన 'సృష్టిలో తీయనిది' నాటికకు టి.వి.ఎమ్.కృష్ణ దర్శకత్వం వహించారు. బాల్యం తరగతి గదుల్లో ఎదురయ్యే సరదాలు, గిల్లి కజ్జాలు,తగవులు, అనుబంధాలను కళ్లకు కట్టినట్లు చూపారు. రెండవ ప్రదర్శనగా బాపట్ల ఎ.వి.వి.ఉన్నత పాఠశాల విద్యార్థులు 'తప్పులెన్నువారు' నాటికతో ఆకట్టుకున్నారు. వల్లూరి శివప్రసాద్ రచించిన ఈనాటికకు జె.ఎన్.హెర్బర్ట్ దర్శకత్వం వహించారు. సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు ఆరాధ్యుల కన్నా, లక్ష్మణ శాస్త్రి పర్యవేక్షించారు.



'తప్పులెన్నువారు' నాటికలో సన్నివేశం

విద్యుదీకరణ పనులను పరిశీలించిన సీఆర్ఎస్

ఆమోదం లభిస్తే రైళ్ల రాకపోకలకు అనుమతి

గుంటూరు రైల్వే, న్యూస్‌టుడే: గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలో కంభం-దిగువమెట్ట మధ్య విద్యుదీకరణ పనులు ఇటీవలే పూర్తి చేశారు. దీంతో ఈ మార్గాన్ని రైల్వే ప్రధాన భద్రతాధికారి(సీఆర్ఎస్) రామకృపాల్ గురువారం పరిశీలించారు. గుంటూరు నుంచి ప్రత్యేక రైలులో మండల రైల్వే అధికారి వీజీ భూమతో పాటు పలువురు ఉన్నతాధికారులతో కలిసి బయలుదేరి వెళ్లారు. కంభం నుంచి గిద్దలూరు వరకు ఆయన తనిఖీ చేశారు. మార్గంలో పలు స్టేషన్లలో ఆగి సూచనలు, సలహాలిచ్చారు. నూతన మార్గం రైల్వేబోర్డు నిబంధనల మేర ఉందని, రైళ్లను నడపుకోవచ్చని సీఆర్ఎస్ నివేదిక ఇస్తేనే ఎలక్ట్రిక్ లోకోలతో రైళ్ల రాకపోకలు ప్రారంభం కావడానికి అవకాశం ఉంటుంది. ఇప్పటి వరకు ఈ మార్గాన కేవలం డీజిల్ లోకోల సాయంతోనే రైళ్లను నడుపుతున్నారు. విజయవాడ, తెనాలి నుంచి వచ్చే పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లను గుంటూరులో, సరకుల రైళ్లను నల్లపాడులో నిలిపి అక్కడ ఎలక్ట్రిక్ లోకోలను తొలగించి డీజిల్ లోకోలను బిగించి రైళ్లను నడపాల్సి వస్తోంది. దీనివల్ల సమయం వృథా కావడమే గాకుండా అదనంగా వ్యయం అవుతుందని అధికారులు తెలుపుతున్నారు. పరిమిత వేగంతోనే రైళ్లను నడపాల్సి వస్తుందని, వాతావరణ కాలుష్యం కూడా పెరుతుందని వివరిస్తున్నారు. అందువల్ల ఈ మార్గాన్ని విద్యుదీకరణ చేశారు. గత మే నెలలో నల్లపాడు నుంచి కంభం వరకు సీఆర్ఎస్ తనిఖీ చేసి రైళ్లను నడిపేందుకు అనుమతి మంజూరు చేశారు.

నయనానందకరం 'కృష్ణ తులాభారం'

సత్యనారాయణపురం, న్యూస్‌టుడే: తెనాలి పట్టణానికి చెందిన శ్రీవేంకటలక్ష్మి దుర్గానాట్యమండలి ప్రదర్శించిన శ్రీకృష్ణతులాభారం పౌరాణిక నాటకం ప్రేక్షకులను నయనానందం కలిగించింది. ప్రధాన పాత్రధారులు శ్రీకృష్ణునిగా ఎ.కోటేశ్వరరావు, సత్యభామగా కడప పట్టణానికి చెందిన రత్నశ్రీలు తమ పద్యాలు, హావభావాలతో ప్రేక్షకులను ఆనందింపజేశారు. ఇతర పాత్రల్లో నారదునిగా ఆదినారాయణరావు, రుక్మిణిగా జయమాధురి, నళినిగా పద్మజ వసంతక పాత్రలలో ప్రసాద్‌బాబులు తమ నటనతో అలరించారు. సంగీతాన్ని చంద్రశేఖరరావు సమకూర్చారు. గురువారం రాత్రి ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల ప్రాంగణంలో ఆంధ్రనాటక కళాసమితి ఆధ్వర్యంలో ఈ నాటిక ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా పౌరాణిక రంగస్థల నటులు ఎ.కోటేశ్వరరావును నిర్వాహకులు సత్కరించారు. సంస్థ వ్యవస్థాపకులు సీనియర్ కళాకారులు కర్నాటి లక్ష్మీనర్సయ్య, తటవర్తి సూర్యనారాయణ, పాలపర్తి శ్యామలానందప్రసాద్, నన్నపనేని నాగేశ్వరరావు, డాక్టర్ అశోక్‌సూర్య, తదితరులు పాల్గొన్నారు.



శ్రీకృష్ణతులాభారంలో ఓ సన్నివేశం

ఉద్యోగాల పేరుతో మోసం చేసిన వ్యక్తికి జైలు

రైల్వేస్టేషన్(విజయవాడ), న్యూస్‌టుడే: ఉద్యోగాలు ఇప్పిస్తానని పలువురు నిరుద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేసిన కేసులో నేరం రుజువు కావడంతో రైల్వే కోర్టు న్యాయమూర్తి పది నెలల జైలు శిక్ష విధించారు. జిల్లా కోర్టులో 2010 సంవత్సరంలో ఉద్యోగాల నోటిఫికేషన్ వెలువడగా అటెండరు పోస్టు ఇప్పిస్తానని నమ్మించి నున్న ప్రాంతానికి చెందిన మావూరి సుబ్బారావు(35) అదే ప్రాంతానికి చెందిన బి.రత్నకుమారి వద్ద రూ.2.05 లక్షలు వసూలు చేశాడు. అనంతరం కాలయాపన చేయడంతో మోసపోయానని గ్రహించిన బాధితురాలు నున్న పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి సుబ్బారావును అరెస్టు చేశారు. విచారణలో నేరం రుజువు కావడంతో రైల్వే కోర్టు న్యాయమూర్తి ఎ.రామచంద్రరావు 10నెలల జైలు శిక్ష విధిస్తూ గురువారం తీర్పు చెప్పారు.

రైల్వే సొత్తు చోరీ కేసులో మూడు నెలల జైలు: రైల్వే సొత్తు చోరీ చేసిన కేసులో ఇద్దరి వ్యక్తులకు రైల్వే కోర్టు న్యాయమూర్తి మూడు నెలల జైలు శిక్ష విధించారు. 2017 సంవత్సరంలో పి.జాని, బి.రవి రైల్వే సొత్తు చోరీ చేయగా ఆర్పీఎఫ్ పోలీసులు కేసు నమోదు చేశారు. నేరం రుజువు కావడంతో ఇద్దరికి మూడు నెలల జైలు శిక్ష విధిస్తూ రైల్వే కోర్టు న్యాయమూర్తి ఎ.రామచంద్రరావు తీర్పు చెప్పారు.

డాబా పై నుంచి దూకి యువకుడి ఆత్మహత్య

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: బకింగ్‌హాంపేట తపాలా కార్యాలయంలో పారిశుద్ధ్య పనులు నిర్వహించే ఓ యువకుడు గవర్నర్‌పేటలోని ఒక అపార్ట్‌మెంట్ పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు గవర్నర్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. వించిపేటకు చెందిన భూపతి ఎల్లాజి (29) రాజగోపాలాచారివీధిలోని తపాలా కార్యాలయంలో పనిచేస్తుంటారు. ఇతని తండ్రి 8 సంవత్సరాల క్రితం చనిపోవటంతో అతని ఉద్యోగం ఇతనికి ఇచ్చారు. మద్యం అలవాటున్న ఎల్లాజికి మానసిక పరిస్థితి సరిగా లేదని బంధువులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం 11.30 గంటల సమయంలో స్వాతంత్ర్యసమరయోధుల భవనం సమీపంలోని ఒక అపార్ట్‌మెంట్ పైకి ఎక్కి అక్కడ నుంచి దూకేసాడు. తీవ్ర గాయాలైన ఇతనిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ 4 గంటల సమయంలో మృతి చెందాడు. గవర్నర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

12న ఆప్ ఆధ్వర్యంలో రైతు రణభేరి

బ్రాడీపేట(గుంటూరు), న్యూస్‌టుడే: ఈనెల 12న ఆప్(ఆమ్ ఆద్మీ పార్టీ) ఆధ్వర్యంలో గుంటూరులో రైతు రణభేరి కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ రాష్ట్ర కో-కన్వీనర్ పోతిన వెంకట రామారావు తెలిపారు. గుంటూరు బ్రాడీపేటలోని ఆప్ రాష్ట్ర కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆప్ ఆధ్వర్యంలో రైతు రణభేరి రాష్ట్ర స్థాయి సదస్సును ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఆప్ ఎంపీ భగవంత్‌మాన్, ఏపీ ఆప్ ఇన్‌ఛార్జ్, మాజీ మంత్రి సోమనాథ్‌భారతి, మాజీ మంత్రి, రైతు సంఘం నేత వడ్డె శోభానాద్రీశ్వరరావు, వామపక్షాల నేత కె.రామకృష్ణ, మాజీ రాజ్యసభ సభ్యుడు యలమంచిలి శివాజీ తదితరులు హాజరై రైతు సమస్యలపై మాట్లాడతారని వివరించారు. 12న ఉదయం 10 గంటలకు రైతు సంఘం నేతలు, రైతులతో ప్రదర్శన నిర్వహించి గుంటూరు రైల్వే ఇనిస్టిట్యూట్ కల్యాణ మండపంలో సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో రైతులు, రైతు సంఘం నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వాయుసేనలో ఎయిర్ మెన్, కమాండర్ ఉద్యోగ నియామకాలు

❖ సెప్టెంబరు 8 నుంచి 13 వరకూ విజయవాడలో ఎంపికలు ❖ ఏర్పాట్లపై సమావేశం నిర్వహించిన కలెక్టరు లక్ష్మీకాంతం

విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే: భారత వాయుసేనలో ఎయిర్‌మెన్, కమాండర్ ఉద్యోగాల నియామకానికి సెప్టెంబరు 8 నుంచి 13 వరకూ విజయవాడలో నిర్వహించే రిక్రూట్‌మెంటు ర్యాలీకి (ఎంపికల కార్యక్రమానికి) అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టరు బి.లక్ష్మీకాంతం సంబంధిత అధికారులను ఆదేశించారు. వీటి ఏర్పాట్ల విషయమై నగరంలోని తమ విడిది కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో కలెక్టరు మాట్లాడుతూ విశాఖపట్నం, విజయనగరం, నెల్లూరు జిల్లాలతో పాటు కేంద్ర పాలిత ప్రాంతం యానం ప్రాంతాల వారికి సెప్టెంబరు 9న ఎంపికలు ఉంటాయన్నారు. కృష్ణా, ఉభయ గోదావరి, గుంటూరు జిల్లాలకు సెప్టెంబరు 11న ఎంపికలు నిర్వహిస్తారని చెప్పారు. ఇందిర గాంధీ మున్సిపల్ స్టేడియంలో దేహధారుడ్య పరీక్షలు, దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియంలో రాత పరీక్షలు నిర్వహిస్తారని వివరించారు. ఈక్రమంలో ఎంపికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎయిర్ ఫోర్సు వింగ్ కమాండర్ యశ్వంత్ సింగ్ పంగాల్ మాట్లాడుతూ ఎంపికలకు హాజరయ్యే అభ్యర్థులు 1998 జనవరి 13 వ తేదీ, 2001 జూన్ 27 తేదీల మధ్య (మొదటి, చివర రెండు రోజులు కలుపుకుని) జన్మించిన వారై ఉండాలన్నారు. ఇంటర్‌మీడియట్ ఉత్తీర్ణతతో పాటు, 50 శాతం ఆంగ్ల సబ్జెక్టులో మార్కులు వచ్చి ఉండాలన్నారు. డిప్లొమా చేసిన వారు అర్హులు కారని తెలిపారు. 1.6 కి.మీ. పరుగును 5 నిమిషాల 40 సెకండ్లలో పూర్తి చేయాలన్నారు. ఎంపికైన అభ్యర్థులకు రాత పరీక్ష, గ్రూపు డిస్కర్షన్ ఉంటాయన్నారు. సమావేశంలో డీఆర్వో ఎం.వేణుగోపాలరెడ్డి, డీసీపీ క్రాంతి రాణా టాటా, ఆర్డీఓ ఎస్.హరీష్, డీటీసీ ఇ.మీరాప్రసాద్, డీఆర్డీఏ పీడీ చంద్రశేఖరరాజు, బీసీ సంక్షేమ శాఖ అధికారి యుగంధర్, సార్జెంట్ అధికారి ఎన్.కె.ఖర్, కార్పరల్ అభిలాష్, ఆర్ అండ్ బి ఈఈ మాధవ స్వరూప్, తహసీల్దారు ఆర్.శివరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టరు లక్ష్మీకాంతం

చక్రవ్యూహం...

న్యూస్‌టుడే పరిశీలన

-పక్కా ప్రణాళికతో ఛేదిద్దాం...



- బందరు రోడ్డులో సగటు వేగం 23.4 కి.మీ
- వరుస ట్రాఫిక్ జామ్‌లతో వాహనదారుల్లో వణుకు
- నగరంలోని ప్రధాన రోడ్లలో అవస్థలివి..

న్యూస్‌టుడే, గవర్నరుపేట (విజయవాడ)

మహాత్మా గాంధీరోడ్డు... నగరంలోని ప్రధాన రహదారుల్లో ఒకటి. ముఖ్యంగా సాయంత్రం అయితే చాలు ఈ మార్గంలో వెళ్లాలంటే వాహనచోదకుల సహనానికి పరీక్షే. ఇక ఉదయం, సాయంత్రం వేళల్లో నత్త నడకన నడిచే వాహనాలు ఆపై సిగ్నల్ లైట్ల వద్ద ఎదురుచూపులు వెరసి అమ్మో ఎంజీ రోడ్డు అనేలా చేస్తోంది. సాయంత్రం వేళ విపరీతమైన ట్రాఫిక్ రద్దీ కారణంగా వాహనాలు నెమ్మదిగా నడుస్తుంటే ఎంజీరోడ్డు వాహన సముద్రాన్ని తలపిస్తోంది. ఒక్క మహాత్మాగాంధీ రోడ్డు మాత్రమే కాదు బందరు రోడ్డు, 5వ నెంబరు రూట్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో నగరంలోని ఏయే ప్రాంతాల్లో ఎపుడెపుడు వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటోంది? సాధారణ సమయంలో ఎంతసేపు పడుతుంది? రద్దీ సమయాల్లో పరిస్థితులు ఎలా ఉన్నాయి? దానికి కారణాలు... వీటిపై ఈనాడు ప్రత్యక్ష పరిశీలన ఇదిగో...

మొగల్రాజపురంలో...



వర్షం వస్తే మొగల్రాజపురంలోని జమ్మిచెట్టు కూడలి, పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్లు చెరువులను తలపిస్తాయి. రెండు రోజుల క్రితం సాయంత్రం పూట కురిసిన వర్షానికి మొగల్రాజపురం రోడ్లు మునిగిపోగా వాహనాలన్నీ మహాత్మాగాంధీ రోడ్డుపైకి వచ్చాయి. ఫలితంగా ఏనాడు లేని విధంగా చెన్నుపాటి పెట్రోల్‌బంక్ కూడలి వరకు దాదాపు 1 కిలోమీటరు మేర వాహనాలన్నీ నిలిచిపోయాయి.

పెరుగుతున్న వాహనాల సంఖ్యే ప్రధాన సమస్య

నగరంలోని ముఖ్యమైన కూడళ్లు, రహదారుల గుండా పోయే వాహనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. దశాబ్దాల నాటి రోడ్లే నేటికీ దిక్కు. పెరుగుతున్న వాహనాలకు తగ్గట్లుగా రోడ్ల వెడల్పు లేదు. ఫలితంగా సన్నని రోడ్ల మీదనే వాహనాలు నడుస్తుంటాయి. ప్రధానమైన కూడళ్లలో సాయంత్రం 6 గంటల సమయంలో ఆగుతున్న వాహనాల సంఖ్యను గమనిస్తే బాప్‌రే అనుకోవాల్సిందే.

కూడలిపేరు	కార్లు	బైక్‌లు	ఆటోలు	బస్సులు/లారీలు
బెంజిసర్కిల్	155	220	60	75
పాత మైనేని టీ స్టాల్	62	150	35	50
ఎన్టీఆర్ సర్కిల్	55	180	50	10
జమ్మిచెట్టు సెంటరు	35	145	45	5

5వ నెంబరు రూట్

పుష్పహోటల్ సెంటరు నుంచి పాత మైనేనీ టీ సెంటరు కూడలి వరకు....
దూరం: 2.3 కిలోమీటర్లు
సమయం: 5- 8 గంటలకు వేగం5 కి.మీ- 20 కి.మీ
సిగ్నల్ లైట్లు: పుష్ప హోటల్ సెంటరు, నైస్‌బార్ కూడలి, జమ్మిచెట్టు సెంటరు, సిద్ధార్థ కళాశాల, పాత మైనేనీటీ సెంటరు కూడలి.



మహాత్మాగాంధీరోడ్డు

ఇందిరాగాంధీ స్టేడియం నుంచి బెంజి సర్కిల్ వరకు
దూరం: 2.1 కిలోమీటర్లు
వేగం : గంటకు 10 కి.మీ
సిగ్నల్ లైట్లు: బెంజిసర్కిల్ వద్ద మాత్రమే ఉన్నాయి. సాయంత్రం వేళ వీటిని ఆపివేసి రద్దీకి అనుగుణంగా వాహనాలను పంపిస్తుంటారు.

సమస్య ఇది: సాయంత్రం వేళల్లో విపరీతమైన రద్దీ ఉంటుంది. ఇందిరాగాంధీ స్టేడియం నుంచి బెంజిసర్కిల్ వరకు ఉదయం వేళ 30 కి.మీ వేగం తగ్గకుండా వెళ్లవచ్చు. అయితే సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ రద్దీ కారణంగా వేగం 5 నుంచి 10 కిలోమీటర్లే. ఉదయం వేళ బెంజి సర్కిల్ వద్దకు చేరుకునేందుకు కేవలం 5 నిమిషాలు పడితే సాయంత్రం వేళ 10 నుంచి 20 నిమిషాలు పడుతుంది. బెంజిసర్కిల్ వద్ద దాదాపు 150 నుంచి 200 మీటర్ల మేర వాహనాలు నిలిచి ఉంటాయి. ఈ దూరం దాటాలంటే దాదాపు 10 నిమిషాలు వేచి చూడాల్సిందే. సిగ్నల్ లైట్లు ఆపివేసి కానిస్టేబుల్ ట్రాఫిక్‌ను పంపిస్తుంటారు. జాతీయ రహదారులపై బారులు తీరిన వాహనాలను పంపేందుకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. ఫలితంగా మహాత్మాగాంధీ రోడ్డులో నుంచి వెళ్లే వాహనాలు బెంజిసర్కిల్ సిగ్నల్ లైట్ల వద్ద కనీసం రెండుసార్లు అయినా ఆగాల్సి వస్తుంది.

విజయవాడలో వాహనాల సంఖ్య

రవాణేతర వాహనాల సంఖ్య

ద్విచక్రవాహనాలు	4,74,391
కార్లు	62,610
మోపెడ్లు	49,320
జీపులు	967
మినీబస్సులు	2,087
ట్రాక్టర్లు	7,681
ట్రాక్టర్ ట్రైలర్లు	5,316

రవాణా వాహనాలు

ఆటోలు	27,296
విద్యాసంస్థల బస్సులు	1,699
లారీలు	30,384
ట్యాక్సీలు	5,705
ట్రావెల్ బస్సులు	2,240

ఐటీఐ రోడ్డు (రమేష్ ఆస్పత్రి రోడ్డు)

దూరం: 1 కిలోమీటరు
వేగం : గంటకు 30 కి.మీ
సిగ్నల్ లైట్లు: జాతీయ రహదారిపై మాత్రమే ఉన్నాయి.



సమస్య ఇది: జాతీయ రహదారికి ఇరువైపులా గురునానక్‌కాలనీ, కేపీనగర్, న్యూఆర్టీసీకాలనీ, రామచంద్రనగర్, పీఅండ్‌టీ కాలనీ ఉన్నాయి. ఈ కాలనీలకు వెళ్లాలంటే ఈ కూడలి నుంచి వెళ్లాలి. సర్వీసు రోడ్డు ఇరుకుగా ఉండటంతో వాహనాల రాకపోకలు సాగించటం కష్టం. కార్లు ఎక్కువగా ఉండటంతో ట్రాఫిక్ నెమ్మదిగా వెళ్తుంటుంది. రద్దీ ఎక్కువగా ఉంటే సిగ్నల్ లైట్లు ఆపివేసి ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నారు.

బందరు రోడ్డులో సగటు వేగం 23.4 కి.మీ, ఏలూరు రోడ్డులో 24.59 కి.మీ, ఎన్‌హెచ్‌9 పై 28.59 కి.మీకు మించడం లేదు.

పరిష్కారం ఇలా....

- ☆ రహదారులను ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా విస్తరించాలి.
- ☆ ప్రత్యామ్నాయ రహదారులను అభివృద్ధి చేయాలి.

ఎ. మహాత్మాగాంధీ రోడ్డుకు ప్రత్యామ్నాయంగా కృష్ణలంక జాతీయ రహదారిని వినియోగించాలి. పటమట తదితర ప్రాంతాల వారిని కృష్ణలంక జాతీయ రహదారి, యనమలకుదురు కట్ట మీదుగా పటమట చేపల మార్కెట్ వంతెన వైపునకు మళ్లించాలి

. బి.మహాత్మాగాంధీ రోడ్డునకు ప్రత్యామ్నాయంగా వినియోగించే 5వ నెంబరు రూట్‌ల్లో జమ్మిచెట్టు సెంటరు వద్ద రోడ్డు తక్షణం విస్తరించాలి. ఫ్రీలెఫ్ట్‌లను అభివృద్ధి చేస్తే కొంత వరకు సమస్య తీరుతుంది.

- ☆ జాతీయ రహదారులపైకి వస్తున్న రవాణా వాహనాలను నగరంలోకి రాకుండా బైపాస్ మార్గాలను అభివృద్ధి చెయ్యాలి. దీనివల్ల బెంజిసర్కిల్-రామవరప్పాడు రింగ్‌రోడ్డులోని కూడళ్లపై భారం తగ్గుతుంది.
- ☆ బెంజిసర్కిల్ పైవంతెన పనులు త్వరితగతిన పూర్తి చేస్తే బెంజిసర్కిల్ వద్ద జాతీయ రహదారిపై సమస్య చాలా వరకు తీరిపోతుంది.
- ☆ నక్కలరోడ్డులో వన్‌వే అమలు చేయాలి. దీనికి సమాంతరంగా ఉన్న డోర్నకల్ రోడ్డుకు కారల్‌మార్క్స్ రోడ్డుపై డివైడర్‌ను తెరచి అక్కడ టు వే ఏర్పాటు చేస్తే నక్కలరోడ్డుపై భారం తగ్గిపోతుంది.

కీలకమైన మార్గాలు ఇవే...

- ☆ మహాత్మాగాంధీరోడ్డు ☆ బందరురోడ్డు
- ☆ 5వ నెంబరు రూట్ ☆ నక్కల రోడ్డు

బందరురోడ్డు ..



బెంజిసర్కిల్ నుంచి ఆటోనగర్ గేటు వరకు...
దూరం: 1.8 కి.మీ
వేగం: గంటకు 5కి.మీ,
సిగ్నల్‌లైట్లు: ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్నా మాన్యువల్‌గా ట్రాఫిక్‌ను పంపిస్తారు.

సమస్య ఇది: సా.6 నుంచి రాత్రి 9 వరకు విపరీతమైన రద్దీ. పటమట రద్దీ ప్రాంతం కావటంతో వాహనాలు నెమ్మదిగా సాగుతుంటాయి. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నలువైపులా నుంచి వాహనాలు వస్తుంటాయి. వీటిని నియంత్రించేందుకు నిర్మలా కాన్వెంట్ కూడలి నుంచి వచ్చే వాహనాలను పంట కాలువ రోడ్డులోకి మళ్లించారు. అక్కడ నుంచి యు టర్న్ తీసుకుని రావాలి. దీంతో ఇక్కడ ఎక్కువ సేపు వాహనాలు నిలిచిపోతున్నాయి. ఒక్కోసారి ఎన్టీఆర్ సర్కిల్ నుంచి బెంజి సర్కిల్ వరకు వాహనాలు ఆగిపోతున్న సందర్భాలూ ఉన్నాయి. సాధారణ సమయాల్లో 20 కి.మీ వేగంతో వెళితే సాయంత్రం వేళల్లో 5 కి.మీ వేగాన్ని మించి వెళ్లటం కష్టం. ఎన్టీఆర్ సర్కిల్ నుంచి బయలుదేరితే మార్గమధ్యంలో హైస్కూల్ రోడ్డు కూడలిలో ఆ తరువాత ఆటోనగర్ గేటు వద్ద ఆగాలి. ఇక్కడ కనీసం 2 లేదా 3 నిమిషాలు వేచిచూడాల్సిందే.

ఆటోనగర్ గేటు నుంచి కంకిపాడు వరకు...

దూరం: 16 కి.మీ **సిగ్నల్ లైట్లు:** లేవు
వేగం : గంటకు 10 కి.మీ

సమస్య ఇది: కంకిపాడు వరకు సింగిల్ లైన్. ఇది జాతీయ రహదారి కావటంతో వాహనాలు నెమ్మదిగా నత్తతో పోటీ పడుతూ ముందుకు సాగుతుంటాయి. ఎవరైనా ముందుకు దూసుకొచ్చినా, వాహనం నిలిచిపోయినా ట్రాఫిక్ పోలీసులకు ముచ్చెమటలు పడతాయి. ట్రాఫిక్‌ను ఇతర మార్గాల్లో మళ్లించేందుకు కూడా ప్రత్యామ్నాయ రహదారులు లేవు. ఉదయం వేళ 40 కి.మీ వేగం మించి వెళ్లవచ్చు. అదే సాయంత్రం రద్దీ సమయంలో అయితే 10 కి.మీ వేగం కూడా కష్టమే. అయితే ఏ వాహనమైనా అడ్డు వచ్చి ట్రాఫిక్ ఆగిందా... సరి చేయటం కష్టం.

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే




శంకర్‌విలాస్ ఫ్లైఓవర్ దిగువన ఏసీ కళాశాల మార్గంలో వందల మీటర్ల వరకు బారులు తీరిన వాహనాలు

★ ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ప్రైవేట్ వాహనాలు, ఆటోలు, సిటీ బస్సులు, ఆర్టీసీ బస్సులు నిలపడంతో రహదారులు నిత్యం ట్రాఫిక్‌తో రద్దీగా ఉంటున్నాయి. సమీపంలో మణిపురం ఓవర్ బ్రిడ్జి ఉండటం, అదే మార్గంలో ఆర్టీసీ ప్రధాన బస్టాండ్ ఉండటంతో 200 మీటర్ల పరిధి వరకు ట్రాఫిక్ జామ్ అవుతుంది.

★ గుంటూరు తూర్పు, పశ్చిమ విభాగాలకు ప్రధాన వారధిగా ఉన్న శంకర్ విలాస్ ఫ్లైఓవర్ బ్రిడ్జికి ఇరువైపులా నిత్యం వాహనాల రద్దీ అధికంగా ఉంటోంది. ఆటో, సిటీ బస్సులు అకస్మాత్తుగా మరమ్మతులకు గురైన సమయంలో ఏసీ కళాశాల మార్గంలో, అటు శంకర్‌విలాస్ మార్గంలో కిలోమీటర్ల కొద్దీ వాహనాలు బారులు తీరే పరిస్థితి.

★ జిన్నాటవర్ సెంటర్‌లో నిత్యం ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉంటుంది. నగరపాలక సంస్థ, లాలాపేట, కూరగాయల మార్కెట్, జిన్నాటవర్ సెంటర్ నాలుగు కూడళ్ల వద్ద ట్రాఫిక్ సిగ్నల్ పడిన సమయంలో వందల మీటర్ల కొద్దీ వాహనాలు బారులు తీరుతుంటాయి.

నువ్వా.. మేమా!



పటమట(విజయవాడ), న్యూస్‌టుడే

దోమ.. అతి చిన్నగా ఉండే ఈ జీవి.. ప్రజల జీవనాన్ని అల్లకల్లోలం చేస్తోంది. ప్రస్తుత వాతావరణంలో దోమలేని ఊరు లేదంటే అతిశయోక్తి లేదు. డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక పోవడం.. వర్షపు నీరు నిల్వ ఉండడం.. లాంటి అపరిశుభ్ర వాతావరణాన్ని దోమలు తమ ఆవాస ప్రాంతాలుగా మార్చుకొని, ప్రజల రక్తాన్ని పీల్చేస్తూ వ్యాధుల బారిన పడేస్తుంటాయి దోమల నివారణకు ప్రతి కుటుంబం నెలకు వందల్లో ఖర్చు పెడుతున్నా, వాటి బారి నుంచి తప్పించుకోలేకపోతున్నారు. దీని కోసం నగరపాలకసంస్థలు తీసుకుంటున్న చర్యలకు తోడు, ప్రజలు కూడా తమవంతు జాగ్రత్తలు, చిట్కాలు పాటిస్తే దోమలను నివారించవచ్చు.

నమోదైన మలేరియా కేసులు

సంవత్సరం	విజయవాడ	గుంటూరు
2013	556	351
2014	362	299
2015	500	271
2016	573	263
2017	105	199

దోమల మందుకు బదులుగా మొక్కలు..

సాధారణంగా ఇళ్లల్లో దోమలను తరిమేందుకు కాయిల్స్, రీఫిల్స్ వినియోగిస్తుంటారు. ఇవి రసాయనాలతో కూడినవి కాబట్టి కొన్ని రకాల సమస్యలు వస్తుంటాయి. కొందరికి వీటి వాసన కూడా పడదు. అయినా దోమ నివారణ కోసం నెలకు రూ.200-రూ.500 వరకు ఖర్చు పెడుతున్నారు. ఎలక్ట్రికల్ బ్యాట్‌ను వినియోగించి దోమలను చంపేందుకు మరికొందరు ప్రయత్నిస్తున్నా, వాటి వల్ల లభించే ప్రయోజనం తాత్కాలికం. వీటన్నింటికి ప్రత్యామ్నాయంగా కొన్ని ప్రత్యేక మొక్కలు మనం ఇళ్లల్లో పెంచితే ఆ దోమలను దరిచేరనీయవు. వాటి వాసనవస్తే చాలు ఆమడ దూరం పరిగెడతాయి. పూలకుండీల్లో వీటిని పెంచుకోవచ్చు. నర్సరీల్లోనూ లభ్యమవుతాయి. కొన్ని ఆన్‌లైన్ విక్రయసంస్థలు వీటిని ఇంటికే పంపిస్తున్నాయి. ఇటీవల విజయవాడ కార్పొరేషన్ ఆధ్వర్యంలోనూ వీటిని ప్రజలకు పంపిణీ చేశారు.




సిట్రోనెల్లా : గడ్డి మాదిరిగా కనిపించే ఈ మొక్కల దోమలకు ప్రథమ శత్రువు. ఇది ఉన్న పరిసరాల్లోకి అవి రావు. ఇళ్లల్లో పెంచడం చాలా తేలిక. కేవలం 5-6 అడుగుల ఎత్తు వరకు మాత్రమే పెరుగుతాయి కాబట్టి ఇబ్బంది ఉండదు.

లెమన్ బామ్: బీ బామ్, హార్స్‌మింట్‌గా కూడా ఈ మొక్కలను పిలుస్తారు. పుదీనా రకానికి చెందిన ఈ మొక్క ఎలాంటి వాతావరణ పరిస్థితుల్లోనైనా తట్టుకుంటుంది. ఎండ ఏ మాత్రం తగలకపోయినా నీడలోనే మనగలుగుతుంది. ఈ మొక్కల ఆకులను ఎండబెట్టుకొని తేనీరులో కలుపుకొని తాగొచ్చు.

క్యాట్‌నిప్ ప్లాంట్: దోమలకు శత్రువుగా ఉండే ఈ మొక్క పిల్లులకు మాత్రం ప్రీతి పాత్రం. అందుకే దీనికి ఆ పేరు వచ్చింది. దోమల నివారణ మందుల్లో వాడే రసాయనాల కంటే పది రెట్లు ఎక్కువగా ప్రభావితం చేస్తుంది. ఇంట్లో ఇతర మొక్కలు గనుక ఉండి.. వాటిలో క్యాట్‌నిప్ లేకపోతే మీ పెంపుడు పిల్లి ఈ మొక్క కోసం వెతికే పనిలో వేరే వాటిని పాడు చేసే అవకాశాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

మేరీ గోల్డ్: బంతి రకానికి చెందిన దీని పూలు దోమల నివారణకు పనిచేస్తాయి. వీటిల్లోని పైరేథ్రం అనే పదార్థాన్ని ప్రస్తుతం చాలా వరకు క్రిమిసంహారక మందుల్లో వినియోగిస్తున్నారు. పైరేథ్రం నుంచి మాత్రమే వచ్చే సువాసనతో దోమలు, క్రిములు దరిచేరవు.




బాసిల్: తులసి మొక్కనే బాసిల్‌గా వ్యవహరిస్తారు. ఇది ఇంట్లో ఉంటే క్రిముల నివారణకు మాత్రమే కాకుండా ఔషధంగాను పనిచేస్తుంది. ఇంట్లో వండుకునే కూరల్లో అదనపు రుచి కోసం తులసి దళాలను వేసుకోవచ్చు.

కనీస జాగ్రత్తలు అవసరం



- ✦ ఇంటి పరిసరాల్లో, ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకోకుండా, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి.
- ✦ ఇంటి లోపలకు గాలి బాగా వీచేలా చూడాలి. ఎయిర్ కూలర్లు, రిఫ్రిజరేటర్లు, నీళ్ల సీసాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలి.
- ✦ కొబ్బరి బొండాలు, పాత టైర్లలో నీటి నిల్వ అత్యంత ప్రమాదకరం. వీటిలో దోమలు వృద్ధి చెందుతాయి. ఖాళీ కొబ్బరిబొండాలను వర్షాకాలంలో కాల్చివేయాలి.
- ✦ తరచూ ఓవర్ హెడ్ ట్యాంకులు, సంపులు, నల్లా గుంతలతో పాటు డ్రమ్‌లు, డబ్బాలు, కుండలు, టైర్లలో ఉన్న నీటిని తొలగించాలి. వాటిని శుభ్రం చేసి బాగా ఆరేలా ఎండబెట్టాలి.
- ✦ వినియోగించని బూట్లు, బాటిళ్లు, ప్లాస్టిక్ డబ్బాలే చాలా సందర్భాల్లో దోమలకు నివాసాలుగా మారుతాయి. ఇంటిలో ఇటువంటివి లేకుండా చూసుకోవాలి.
- ✦ ఇళ్లల్లో పేరుకుపోయే చెత్తను క్రమం తప్పకుండా డంపింగ్ యార్డులకు తరలించేలా చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా వర్షాకాలంలో నీటి నిల్వ లేకుండా చూసుకోవడం ముఖ్యం.



ప్రకృతిలో సహజసిద్ధంగా, లభించే వస్తువులతో దోమలను నివారించేందుకు మార్గాలు ఉన్నాయి. వాటిల్లో వేపగింజలు, కర్పూరం, చామంతి, పూలు, పేడ, చక్కెర చెప్పుకోదగినవి. వీటిని ఉపయోగించి, అతి తక్కువ ఖర్చుతో వాటిని పారదోలవచ్చని నిపుణులు చెబుతున్నారు.

వేపపిండి: నీరు నిల్వ ఉండే గుంతల్లో వేప పిండిని చల్లడం ద్వారా దోమల సంతతిని అరికట్టవచ్చు. వంద గ్రాముల తాజా వేపగింజల పొడిని చల్లితే అక్కడ గుడ్లు పెట్టవు.



వేపనూనె దీపం: 200 మి.లీ. వేప నూనె, 100 మి.లీ. కిరోసిన్‌ను కలిపి లాంతర్లో పోసి వెలిగించాలి. ఆ దీపం నుంచి వచ్చే పొగ వాసనకు దోమలు దరి చేరవు. ఇలా ప్రతి ఇంటిలో ఆ దీపాలు వెలిగిస్తే ఆ పరిసరాల నుంచి దోమలను పారదోలవచ్చు.



నూనె మిశ్రమం: రెండు మి.లీ. వేప నూనె, 100 మి.లీ.ల కొబ్బరి నూనె, చెంచాడు ఆవ లేదా నువ్వుల నూనె కలిపి మిశ్రమం తయారు చేయాలి. నిద్రపోయే ముందు కాళ్లు, చేతులతో పాటు శరీరానికి రాసుకుంటే చేదు వాసన ప్రభావంతో దోమలు వాలే సాహసం చేయవు.



చామంతి బిళ్లలు: చామంతి పూలను బాగా ఎండబెట్టాలి. వాటికి కొంచెం పేడ కలిపి చిన్న బిళ్లలుగా తయారు చేసుకోవాలి. అవి బాగా ఎండిన తరువాత రాత్రి పూట వెలిగిస్తే వచ్చే వాసనకు ఆ వైపు దోమలు రావు.

నిమ్మకాయ-లవంగం మొగ్గ: నిమ్మకాయ సగానికి కోసి దానిలో లవంగం మొగ్గను గుచ్చాలి. పగటి పూట దాన్ని గదిలో ఉంచితే డెంగీని వ్యాప్తి చేసే దోమలు సమీపంలోకి రావు.



జీవితంపై చెరగని మచ్చ



- ప్రేమావేశంలో శరీరంపై పచ్చబొట్లు
- తర్వాత తొలగించుకోవడానికి నానా పాట్లు
- లేజర్ పద్ధతిలో చెరిపేందుకు రూ.లక్షల్లో ఖర్చు
- అయినా పూర్తిగా పోతుందనే నమ్మకం లేదు

ఈనాడు, అమరావతి

టాటూ.. ఇది ఇప్పుడు యువతకు ఫ్యాషన్ అవుతోంది. పలువురు తమ శరీరంపై టాటూలతో సందడి చేస్తున్నారు. హీరోయిన్లు త్రిష, శ్రుతిహాసన్ టాటూలతో ఇటీవల కాలంలో చర్చకు దారితీశారు. ప్రస్తుతం నాగచైతన్య, సమంత చేతులపై ఒకేలాంటి టాటూ వేసుకుని అందరినీ ఆకట్టుకుంటున్నారు. ఇలా సెలబ్రటీల నుంచి సాధారణ విద్యార్థుల వరకూ టాటూ అంటే వెర్రిగా మారింది. అయితే.. అవి తర్వాత జీవితంలో వారికో పీడకలగా మారుతున్నాయనేది గుర్తించడం లేదు. ప్రేమ, వ్యామోహంలో పడి.. ఆ మోజులో ఉండగా తమకు నచ్చిన వారి పేర్లను శరీరంపై టాటూలుగా వేయించుకుని.. తర్వాత వాటిని ఎలా తొలగించుకోవాలో తెలియక.. నరకం చూస్తున్న యువత విజయవాడ, గుంటూరుల్లోనే వందల సంఖ్యలో ఉంటున్నారు.

కళాశాల ప్రేమలు చాలా బలహీనమైనవి. వందలో కనీసం పది పెళ్లి పీటల వరకూ వెళ్లడం గగనం. వీటిని ప్రేమ అనే బదులు ఆకర్షణ అనడమే ఉత్తమమనేది మానసిక వైద్య నిపుణుల మాట. తమకు నచ్చిన వారి పేరును శరీరంపై వేయించుకుంటున్న వారి సంఖ్య గత ఐదేళ్లలో గణనీయంగా పెరిగింది. తీరా.. ఒకటి రెండేళ్లకే బంధం బలహీనపడి.. బ్రేక్ అప్ చెప్పుకున్నాక అప్పుడు మొదలవుతోంది అసలు నరకం. ఆ పచ్చబొట్టును ఎలా తొలగించుకోవాలో తెలియక.. లేజర్ ట్రీట్‌మెంట్లు, రసాయనాల వినియోగం లేదంటే.. పచ్చబొట్టు కనిపించకుండా దానిపై మరో బొమ్మ.. పేర్లను రాయించుకుంటూ నానా అవస్థలు పడుతున్నారు. అందుకే.. శరీరంపై శాశ్వతంగా ఉండిపోయే పచ్చబొట్లను పొడిపించుకునే ముందు ఒకటికి పదిసార్లు.. కాదు వంద సార్లు ఆలోచించాలని నిపుణులు సూచిస్తున్నారు.

పదుల సంఖ్యలో స్టూడియోలు..

విజయవాడ, గుంటూరుల్లో గత ఐదేళ్లలో పచ్చబొట్ల సంస్కృతి విపరీతంగా పెరిగిపోయింది. ఏ యువకుడు, యువతిని చూసినా. స్టైల్‌గా ఓ పచ్చబొట్టు వేయించుకుని కనిపిస్తున్నారు. దీనికి తగ్గట్టుగానే పదుల సంఖ్యలో ఇరు నగరాల్లోనూ ప్రత్యేకంగా పచ్చబొట్లను పొడిచే స్టూడియోలు అందుబాటులోకి వచ్చాయి. రూ.500 నుంచి రూ.లక్ష వరకూ వెచ్చించి శరీరంలో ఏ ప్రాంతంలోనైనా టాటూలను వేయించుకోవచ్చు. ఒకప్పుడు హైదరాబాద్, బెంగళూరు లాంటి నగరాలకు వెళ్లేవారు. ప్రస్తుతం ఇక్కడే పచ్చబొట్టు వేయడంలో పీహెచ్‌డీలు చేసిన వాళ్లంతా దుకాణాలు ఏర్పాటుచేశారు. ఇంజినీరింగ్, డిగ్రీ, ఇంటర్ విద్యకు కేంద్రంగా మారిన ఈ ప్రాంతంలో లక్షల సంఖ్యలో విద్యార్థులు చదువుతున్నారు. అందుకే.. ప్రస్తుతం స్పా, బ్యూటీపార్లర్లు, సెలూన్లలోనూ పచ్చబొట్ల విభాగాలను ఏర్పాటు చేసుకుంటున్నారు.

శరీరంలోకి రసాయనాలు పంపి..

సూదులు, అధునాతన ఎలక్ట్రానిక్ పరికరాలతో రసాయనాలతో మిళితమైన రంగులను శరీరంలోనికి పంపించి పచ్చబొట్లను వేస్తారు. చర్మ రంధ్రాల్లోకి ఈ రంగులు వెళ్లి.. బయటకు కనిపిస్తూ ఉంటాయి. అందుకే టాటూ వేసుకునేవాళ్లు ఓ ఐదారు నెలల వరకూ రక్తదానం కూడా చేయకూడదని నిపుణులు చెబుతున్నారు. శరీరంలోకి ప్రవేశించే రసాయనాల ప్రభావమే దీనికి కారణం. టాటూ వేసేటప్పుడు వినియోగించే రంగులూ రకరకాలున్నాయి. వాటిలో హానికరం కాని.. ప్రకృతి సిద్ధమైనవి వినియోగించాల్సి ఉంటుంది. కానీ.. ఎంతవరకూ టాటూ కళాకారులు ఈ రంగులను వినియోగిస్తున్నారనేది సందేహమే. అందుకే.. పచ్చబొట్లను వేసుకున్న తర్వాత, తొలగించిన సమయంలోనూ శస్త్రచికిత్సలు వికటించి.. చర్మ సంబంధ వ్యాధులు రావడం జరుగుతున్నాయి. కొందరు యువత తమ శరీరంపై ఓ పచ్చబొట్టు లేకుంటే ఏదో కోల్పోయిన భావనకు గురవుతున్నారు. పచ్చబొట్టుపై మోజుతో.. అదో వ్యసనంలా మారిపోయిన వాళ్లూ ఉన్నారు. చివరికి ఒకటి రెండు.. మూడు అంటూ శరీరంలోని పలు ప్రాంతాల్లో టాటూలతో నింపేస్తున్నారు. ఓ సర్వే ప్రకారం.. ఒకసారి శరీరంపై టాటూ వేసుకున్నవాళ్లు తప్పకుండా.. మరో భాగంలో వేయించుకోవాలని భావిస్తున్నట్టు వెల్లడైంది.



అప్రమత్తత అవసరం...

శరీరంలోని చేతులు, మణికట్టు, మెడపై చెవుల వెనుక ఉండే ప్రాంతం, గుండెలపైన టాటూలను ఎక్కువగా వేయించుకుంటుంటారు. ఇవి బయటకు కనిపించే ప్రదేశాలు కావడంతో ఆకట్టుకునేందుకు ఈ ప్రాంతాల్లో వేస్తున్నారు. మరికొందరు యువతులు ఏకంగా నాభి, నడుం, వీపు కింది భాగంలో టాటూలను పొడిపించుకుంటున్నారు. చిన్నచిన్న టాటూలను తొలగించుకునేందుకే లేజర్ ట్రీట్‌మెంట్‌లో వేల రూపాయల ఖర్చవుతోంది. అలాంటిది.. కొంచెం పెద్దదైతే కష్టమే. ప్రధానంగా అమ్మాయిలు తమ శరీరంపై పచ్చబొట్లను వేయించుకునే ముందు ఒకటికి పదిసార్లు ఆలోచించాలి. జీవితంపై చెరగని ముద్రలు వేసే.. ఇలాంటి వాటి విషయంలో అప్రమత్తంగా ఉండాలి.

వీళ్లకు కొంత ఫర్వాలేదు..

ప్రేయసీ ప్రియుల పేర్లు కాకుండా.. బొమ్మలు, పలు రకాల ఆకృతులను శరీరంపై పచ్చబొట్లుగా పొడిపించుకునేవాళ్లు కొంత వరకూ ఇబ్బందుల నుంచి తప్పించుకుంటున్నారు. ప్రేమికులిద్దరూ ఒకేలాంటి బొమ్మను చేతులపై.. గుండెలపై వేయించుకునే సంస్కృతి ఇటీవల పెరిగింది. ఎటొచ్చీ పేర్లను రాయించుకునే వారికే ఇబ్బందులొస్తున్నాయి. ప్రేమ గుర్తులు వేయించుకున్న వారికి మాత్రం కొంత ఇబ్బందే. ప్రస్తుతం యువత పచ్చబొట్టును ఓ స్టాటస్ సింబల్‌గానూ భావిస్తున్నారు. ఒంటిపై పచ్చబొట్టుంటే.. క్లాస్.. లేదంటే మాస్ అనే ధోరణి సైతం పలు కళాశాలల్లో యువత మధ్య కొనసాగుతోందని విజయవాడకు చెందిన ఓ విద్యార్థి పేర్కొన్నాడు.

చెరిపేసినా కష్టమే..

పచ్చబొట్లను తొలగించుకునేందుకు రెండు పద్ధతులున్నాయి. ఒకటోది లేజర్ ట్రీట్‌మెంట్ ద్వారా శరీరంలోనికి పంపించిన రంగులను తొలగించుకోవడం. దీనికి రూ.వేల నుంచి రూ.లక్షల వరకూ ఖర్చవుతుంది. తొలగించినా.. ఆ ప్రాంతంలో పచ్చబొట్టుకు సంబంధించిన ఆనవాళ్లు ఉంటాయి. ఒకవేళ ఇదంతా ఎందుకనుకుని.. టాటూను అలాగే ఉంచేసి.. అది కనిపించకుండా దానిపై మరో బొమ్మ లేదంటే.. పేరుగా మార్చేసుకునే వీలుంటుంది. కానీ.. ఇది జీవితాంతం ఆ విషాద జ్ఞాపకాలను అలాగే శరీరంపై గుర్తుచేస్తూ ఉంటాయి. ప్రస్తుతం టాటూ వేసిన వాళ్లకు ఎంత డిమాండ్ పెరిగిందో.. వాటిని తొలగించే వారికీ అంతే ఉంది. ప్రస్తుతం పచ్చబొట్లను వేయించుకునేందుకు వస్తున్న వారు ఎందరున్నారో.. తొలగించుకునే మార్గం ఏంటని అడిగేవాళ్లూ అందరే ఉంటున్నారని.. విజయవాడకు చెందిన ఓ టాటూ కళాకారుడు వెల్లడించారు. కొందరు పచ్చబొట్టును వేసుకునే సమయంలోనే.. తొలగించుకోవచ్చా.. లేదా.. అనేది సైతం అడుగుతుంటారని పేర్కొన్నాడు.



ఈ ఆట... వద్దే వద్దు..!



సామాజిక మాధ్యమాల ద్వారా బ్లూవేల్ గేమ్ విశ్వవ్యాప్తమవుతోంది. ఈ గేమ్‌లో ఎన్నో దశలుంటాయి. ఆట ఇచ్చే సవాళ్లే విభిన్నంగా ఉంటాయి. చేతుల్ని గాయపర్చుకోవడం, తిమింగలాల బొమ్మలు గీసుకోవడం, తెల్లవారుజామున నిద్రలేవడం, హారర్ సినిమా చూడమనడం, గట్టిగా అరవడం, ఏకాంతంగా గడపడం, నిర్మానుష్య ప్రాంతంలో కలియ తిరగడంలాంటి సవాళ్లను విసురుతుంది. ముందు కొంత ఆసక్తి కలిగించినా రానురాను ఈ ఆట ప్రాణాలు తీసేదిగా మారుతుంది. పిల్లలు చేతుల్లో సెల్‌ఫోన్ పట్టుకుని అదే పనిగా ఉంటే వారిని గమనించి మానసికస్థితిని మార్చాలని విద్యావంతులు సూచిస్తున్నారు.



- ◆ ముంబైలో అంధేరి ప్రాంతానికి చెందిన 14 ఏళ్ల బాలుడు మన్‌ప్రీత్ స్థానిక కేంబ్రిడ్జి పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. చదువులో ప్రతిభావంతుడైన అతడు బ్లూవేల్ గేమ్‌కు ఆకర్షితుడయ్యాడు. ఆటలో తలమునకలై చదువు ధ్యాసను మరిచాడు. ఆ ఆట ఇచ్చే సవాళ్లలో భాగంగా ఏడంతస్తుల భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.
- ◆ మహారాష్ట్రలోని షోలాపూర్‌కు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి సుధీర్ బోస్లే బ్లూవేల్ గేమ్ ఛాలెంజ్‌లో పడి ప్రాణాలు తీసుకునేందుకు సిద్ధమయ్యాడు. గత ఐదు రోజుల నుంచి అతడి ప్రవర్తనలో మార్పు రావడం, ఎప్పుడూ సెల్‌ఫోన్‌తోనే గడుపుతుండటం, నిద్రలేమితో బాధపడుతుండటాన్ని గమనించి అతడి తల్లిదండ్రులకు అనుమానం కలిగింది. ఈ లోపు నా జాడ కోసం వెతకొద్దు నేను మీ నుంచి దూరంగా వెళ్లిపోతున్నానని లేఖపెట్టి కనిపించకుండా అతడు అదృశ్యమయ్యాడు. వెంటనే తల్లిదండ్రులు పోలీసులను సంప్రదించడంతో వారు అప్రమత్తమై గురువారం ఆ బాలుడి నిండు ప్రాణాల్ని కాపాడారు. భోస్లేలాంటి పిల్లలు ఎంతోమంది చిక్కుల్లో ఉన్నారని అక్కడి పోలీసు అధికారులు ప్రకటించడం ఆందోళన కలిగిస్తుంది.
- ◆ బ్లూవేల్ గేమ్, బ్లూవేల్ ఛాలెంజ్ గేమ్‌లను దేశంలో నిషేధించండి. మా రాష్ట్రంలో సుమారు 2 వేల మంది విద్యార్థులు ఈ గేమ్‌లో చిక్కుకుని విలవిల్లాడుతున్నారని మా వద్ద సమాచారం ఉంది. ఇప్పటికే చాలా మంది విద్యార్థులు ఈ ఆట బారినపడి ఇళ్లు వదిలి పారిపోయారు. వారిని వెతకడటం ఎంతో కష్టతరమవుతోంది. పిల్లల నిండు ప్రాణాలు బలవ్వకముందే కేంద్ర ప్రభుత్వం ఈ ఆటను నిషేధిస్తూ చర్యలు తీసుకోవాలి.

- ఈ మాటలు అన్నది ఎవరో సామాన్యుడు కాదు.. అక్షరాస్యతలో దేశానికే ఆదర్శంగా ఉన్న కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ కేంద్ర ప్రభుత్వానికి చేసిన విలువైన సూచన ఇది.

- ☛ బ్లూవేల్ గేమ్‌తో పిల్లల బలవన్మరణాలు
- ☛ ఇళ్లల్లో నుంచి పారిపోతున్న చిన్నారులు
- ☛ ముంబై, కేరళలో వరుస ఘటనలు
- ☛ నవ్యనగరికి చేరకముందే నిషేధం అవసరం

రష్యా నుంచి మొదలైన ఆట...

2013లో రష్యాలో రూపుదిద్దుకున్న బ్లూవేల్ గేమ్ ఇప్పుడు ప్రపంచానికే సవాలు విసురుతోంది. ముఖ్యంగా నూనుగు మీసాల వయసులో ఉన్న బాలలపై ఇది పెను ప్రభావం చూపిస్తుంది. ముందు ఎంతో ఆకట్టుకునేలా సాగే ఈ ఆట ఆ తర్వాత పిల్లల మెడపై కత్తిని వేలాడదీస్తుంది. ఒకటి రెండ్రోజులు కాకుండా సుమారు 50 రోజులపాటు ఆద్యంతం ఆసక్తికరంగా పిల్లల్ని ముగ్గులోకి దింపి చివరగా ఆత్మహత్యకు ప్రేరేపిస్తుంది.

- ◆ గేమ్ ఛాలెంజ్‌లో భాగంగా మీరు భవనంపై నుంచి దూకి చనిపోవాలని చెప్పగానే అది వాస్తవమని నమ్మి చిన్నారులు ప్రాణాలు కోల్పోతున్నారు. రష్యా, అమెరికా, బ్రిటన్‌తోపాటు ఐరోపా దేశాల్లో ఇప్పటికే ఈ ఆటతో 160కిపైగా మరణాలు సంభవించాయి.
- ◆ మన దేశంలోనూ ఇప్పుడిప్పుడే బ్లూవేల్ మరణాలు, పిల్లల అదృశ్యాల ఘటనలు వెలుగుచూస్తున్నాయి. మహారాష్ట్రతోపాటు కేరళలో ఎంతో మంది చిన్నారులపై ఈ ఆట ప్రభావం చూపిస్తోంది. ఏకంగా ఈ ఆటపై పెద్దల సభలోనూ చర్చ జరిగింది.
- ◆ నేటి బాలలే దేశానికి విలువైన సంపద అని వారిని రక్షించుకోవడం కోసం బ్లూవేల్ ఆటను మనదేశంలో నిషేధించాలనే డిమాండ్లు ఊపందుకుంటున్నాయి. సామాజిక మాధ్యమాల్లో ఎన్నో ఆటలున్నా ప్రాణాల్నితో డేసే ఈ ఆటపట్ల ఎంతో అప్రమత్తంగా ఉండాలని మానసిక వైద్య నిపుణులు హెచ్చరికలు చేస్తున్నారు.

ఏ వయస్సు వారంటే..

ఆకర్షితులవుతున్నది : 10 – 19 ఏళ్లు
తీవ్ర ప్రభావితం : 12 – 15 ఏళ్లు
దేశంలో డౌన్ చేసుకున్నవారు : 2 కోట్ల మంది
అమరావతిలో స్మార్ట్‌ఫోన్లు వాడుతున్నది :(12 – 15) : 4లక్షలు

లక్షణాలు..

- ◆ రోజులో రెండు నుంచి మూడు గంటలు, అత్యధికంగా 10 నుంచి 12 గంటలు స్మార్ట్‌ఫోన్లతో గడుపుతారు.
- ◆ ఒక్కసారిగా ప్రవర్తనలో మార్పు, ఒంటరితనాన్ని ఇష్టపడతారు.
- ◆ కోపం, అసహనం ◆ ఒంటిపై గాయాలు.

అమరావతిలో వద్దే వద్దు..

నవ్యాంధ్ర సాంకేతికత వినియోగంలో ఎంతో ముందుంది. అంతర్జాల వినియోగం, స్మార్ట్‌ఫోన్‌లు ఎక్కువే. నవ్యనగరిలో సామాజిక మాధ్యమాలకు ఆకర్షితులయ్యేవారు ఎక్కువ మందే ఉన్నారు. ఈ పరిస్థితుల్లో బ్లూవేల్ గేమ్‌వైపునకు మన చిన్నారులు, యువత చూడకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవాలి.

- ◆ పోలీసుశాఖ దీనిపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలి. ఈ ఆటపట్ల మక్కువ చూపించే వారిని గుర్తించి వారికి కౌన్సెలింగ్ ఇప్పించే చర్యలు చేపట్టాలి. ఆటను అంతర్జాలం నుంచి తొలగిస్తే చాలా మంచిది.
- ◆ సామాజిక మాధ్యమాలతో పలువిధాల పిల్లలకు ముప్పు ఏర్పడినా ఒక ఆట వారి ప్రాణాల్ని బలితీసుకునే విధంగా మారడం ఇదే ప్రథమం. ఈ విపత్తును ఎదుర్కొనేందుకు పకడ్బందీ చర్యలు ఎంతో అవసరం.

– న్యూస్‌టుడే, అమరావతి ఫీచర్స్


ఇది 'విజ్ఞాన' హుండీ





సాధారణంలో గుడిలో హుండీలుంటాయి. భక్తులు వాటిలో కానుకలు వేస్తారు. విజయవాడలోని కృష్ణాజిల్లా గ్రంథాలయంలోనూ ఓ హుండీ ఉంది. ఇది మాత్రం డబ్బులు వేసేది కాదు. ఇక్కడ పుస్తకాలు వేస్తారు. పురాతన గ్రంథాలను, ఇంటిలో వృథాగా ఉన్న విలువైన పుస్తకాలను ఇందులో వేస్తే ప్రత్యేకంగా భద్రపరిచి వాటిని అవసరమైన వారికి ఇస్తారు. ఇలా పుస్తకాల హుండీ ఏర్పాటుచేసిన తరువాత చాలా అరుదైన, విలువైన పుస్తకాలు తీసుకొచ్చి వేస్తున్నారని నిర్వాహకులు చెబుతున్నారు.

- ఈనాడు, అమరావతి



నిత్యం నరకం

విజయవాడ బెంజ్ సర్కిల్ కూడలిలో నిత్యం ట్రాఫిక్‌తో వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. పైవంతెన పనులు జరుగుతుండటంతో..ఉదయం నుంచి సాయంత్రం వరకూ వాహనాలు బారులు తీరుతున్నాయి. ఈ పనులు ఎప్పుడు పూర్తవుతాయోనని ప్రజలు నిట్టూరుస్తున్నారు.

– ఈనాడు, విజయవాడ

CLASSIFIEDS

BUSINESS SERVICES

Garden Contractors & Maintance of Plants Suppliers & Carpet Lawn Suppliers Drawing Executives Cont: 96401 61285.

BUSINESS OFFER

Jubilee Inst. of Fashion Design Offering: District wise Franchisee. Start u r own Institute. Low Invest. Ph: 8897375861.

శ్రీమారుతి క్యాండిల్స్: మైనపుఒత్తులు మీ ద్వారా తయారు చేయించి Byback తీసుకోబడును. రోజుకి 2,700/- సంపాదించుకునే అవకాశం. సంప్ర: 73580 90036, 73973 21499.

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ప్లాస్టిక్ వస్తువులు (మూతలు) చేయండి. తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్, సాయి విగ్నేష్ ఏజెన్సీస్. ✆ 90302 68788, (నో ఛార్జెస్).

థర్మాకోల్ & పేపర్ ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నెII 20 వేలు పైగా ఆII, బై బ్యాక్ అగ్రిమెంట్. సై ఇంజనీరింగ్ కంII, విజయవాడ. ✆ 88972 67259.

మైనపు వత్తులు తయారుచేసి రోజూ రూ. 2700 సంపాదించండి. ముడిసరుకు మేమే ఇస్తాం, కొంటాం. శ్రీ Madha ✆ 07550173997/ 07550173998.

మీ ఉద్యోగ/వ్యాపారాలకు ఇబ్బంది లేకుండా పెట్టుబడి లేకుండా అదనపు ఆదాయం సంపాదించుకొనే అవకాశం 18 సంII నిండిన వారందరూ అర్హులే. 97058 70244.

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే ఉంటూ పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్. సాయి విగ్నేష్ ఏజెన్సీస్, ✆ 99630 02088.

ఆర్గానిక్ కంపెనీ కొరకు మండలం/ తాలూకా స్థాయిలో Stock పాయింట్ కావలెను. Rent + జీతం + కమీషన్ (4000/- + 12,000 + 5%) కలదు. పెట్టుబడి 3 లక్షలు. ✆ 97058 99295.

EDUCATION

SPOKEN ENGLISH

ఛాలెంజ్! ఇంగ్లీషు 50 గంటలతో సులభంగా మాట్లాడండి రేపటి నుండి 5 రోజులు ఫ్రీ క్లాసులకు రండి 50 Boxes of Spoken English. 7/1, అరండల్‌పేట, Gnt: 94405 39029.

MARRIAGE SERVICES

కొండా మ్యారేజెస్ NRI, డాక్టర్స్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్స్‌లకు ప్రత్యేకత కుబేరా టవర్స్ అరండల్‌పేట, GNT. కొండా కోటిరెడ్డి Cell: 94416 61279.

REAL ESTATE

FLAT FOR SALE

Ready for Occupation 2 BHK of Delux Flats 402 (South Face) in Kundan Apartments 1st line, old Pattabhipuram, Guntur. Contact 92484 94407.

Super Luxury 3BHK 4Flats for Sale one Flat in each floor (2150 sft) Ready to occupy 1st lane, Vidhyanagar exten, 3rd lane Vysya Bank Colony. Contact: 77026 88899.

రూ॥ 17 లక్షలకే రాజధాని పరిధి గుంటూరుకు దగ్గరలో (యనమదల) డబుల్ బెడ్‌రూమ్, సెమీ ఫినిష్ అపార్ట్‌మెంట్స్, 15 నెలల సులభ వాయిదా పద్ధతిలో కలవు. ✆ 91103 71855.

గుంటూరు శ్యామలానగర్‌లో Park Ville Projects వారి లక్ష్మీనిలయం అపార్ట్‌మెంట్ నందు 2 & 3 BHK గ్రేటెడ్ కమ్యూనిటీలో 120 ఫ్లాట్స్ కలవు. ✆ 99633 88996.

A.P. నూతన రాజధాని అమరావతిని ఆనుకొని అపార్ట్‌మెంట్ ఫ్లాట్లు అతి తక్కువ ధరకే కలవు. రూ. 16,00,000/- మాత్రమే. ✆ 0863 2261313, 94904 51313.

20 లక్షలకు - న్యూ 2BHK ఫ్లాట్స్ మిర్చియార్డుకు 2 Km దూరంలో మరియు నందివెలుగు రోడ్డు, పలకలూరు రోడ్డు, అమరావతి రోడ్డులో న్యూ ఫ్లాట్స్ కోసం సంప్ర సుగుణ రియల్ ఎస్టేట్ 94905 94855.

LAND FOR SALE

అమరావతి రాజధానికి దగ్గరలో 40 అడుగుల రోడ్డు మార్గం కలిగిన 1 ఎకరం నుండి 20 ఎకరాల పొలము అమ్మదలచిన డైరెక్ట్ పార్టీ మరియు మీడియేటర్లు సంప్ర. ✆ 83672 55599

PLOT FOR SALE

శ్రీశుభోదయ ఎస్టేట్స్ వారి GMC అప్రూవల్ ప్లాట్స్ 6 కి.మీ లోపు పూర్తి వాస్తుపరంగా 150, 200 చ॥గ॥ ఒక నెల కాలవ్యవధిలోపు పాత రేట్లకే అమ్మబడును. ✆ 93948 33394.

ఓంకారేశ్వర్ హౌసింగ్ రాజధాని అమరావతి గుంటూరు సమీపంలో గృహనిర్మాణానికి అనువుగా అందరికి అందుబాటు ధరల్లో ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్ర. ✆ 83670 55599.

రాజధానికి ముఖద్వారమైన అమరావతికి దగ్గరలో అవుటర్ రింగ్‌రోడ్ ప్రక్కన చ॥గ॥ రూ. 8500 (LP No 7) & చ॥గ॥ రూ. 9000 (LP No 30), CRDA ప్లాట్లు బ్యాంక్ లోన్‌తో కలవు. ✆ 91107 38183.

PROPERTY FOR SALE

ఆస్తులు అమ్మకానికి కలవు

గుంటూరులోని ప్రధాన ప్రాంతాలైన కృష్ణనగర్, సంగడిగుంట, అంకిరెడ్డిపాలెం వద్ద (రెసిడెన్షియల్ ప్లాట్/ఖాళీ భూములు) ఆస్తులు అమ్మకానికి కలవు. ఆసక్తిగల పార్టీలు సంప్రదించండి ఫోన్ నెం.— 9923002312/ 7506064854

బ్రోకర్లు కూడా ఆహ్వానితులే

REPAIRS

ఫ్రిజ్‌లు, ACలు, LED, LCD లు అన్ని కంపెనీలు సీనియర్ మెకానిక్‌తో మీ ఇంటి వద్దనే రిపేరు చేయబడును. M.V ఎలక్ట్రానిక్స్ ✆ 95539 68004.

TO-LET

COMMERCIAL

కమర్షియల్ స్పేస్ (40x60) అద్దెకు బ్యాంకులు, కార్పోరేట్ ఆఫీసులు రియల్ ఎస్టేట్ ఆఫీసులకు అమరావతి రోడ్ రామబిల్డింగ్ ప్రక్క రోడ్డు గుంటూరు ✆ 98483 57471, 99489 18952.

గుంటూరు, బ్రాడీపేట 6/14, DCB బ్యాంకు పైన 1950 Sft గల 2nd ఫ్లోర్ ఆఫీసు, బ్యాంకు, కోచింగ్ సెంటర్లకు అద్దెకు కలదు. PH: 988-549-6102 Whatsapp #:+1 952-250-3643.

ద్వారకా నగర్ 4వ లైన్ నగరాలు గుంటూరు. 600 గజాల స్థలంలో షెడ్ లీజుకు ఇవ్వబడును. వాటర్ కరెంట్ సౌకర్యం కలదు. గోడౌన్‌లకు 79935 64147, 99492 74681.

JOBS

Wanted Experienced Mother Teachers for Classes Nur.to II & Science , Computer Teachers for Classes III to VII. Sumedha High School, NGGO's Colony, Guntur. ✆ 88855 94154

Wanted Teachers for a Pre School. Qul: Any Degree English Speaking is must School Timings: 8.30-2.00P.M. ✆ 99592 11195, 77804 76487.

Wanted Accountant (part time/full time) with Tally and M.S.Office Exp and also Sales Executives in Our Guntur Office. ✆ 99897 88989

Wanted Customer Support Executive Qualification: Degree with Computer Knowledge (youngers Preferred) Contact: Kireeti Soft Technologies Ltd., Guntur. Cell: 91776 49375, 0863-2210778, 2237799 Walk-in Interview between 10 am to 5 pm along with original Certificates.

Wanted .net Programmers: Tech.Skills: VB.net, SQL server, Qual: Degree with Computer Knowledge. Between 11am to 3pm along with original certificates at Kireeti Soft Technologies Ltd., Deluxe Complex, 1st Floor, Arundelpet 13th line, Guntur-522002, Ph: 0863-2210778, 2237799, Cell: 91776 49375.

Wanted Qualified Lady Teachers for 8th, 9th, 10th Classes Telugu & English, Cont: The Central Public School 4/19, brodipet Guntur. 0863-2233291.

Wanted Male HR Executives to work at Guntur Qualification: MBA HR/MHRM. Minimum 2 Years Experience in Recruitment Master Minds 3/11 Brodipeta, Guntur. Cell: 80085 50165. Call Between 9Am to 6Pm.

Data Entry Operators (FEM): Typing Speed WPM/ 40 to 60. Salary: 6K to 8K/ Home based Projects on Monthly Payments. ✆ 81064 28630/ 95538 91525.

మీ జిల్లాలోని, ప్రముఖ కంపెనీలకు సూపర్ వైజర్స్, ఇన్‌చార్జీలు, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీతం: 16000/- + O.T లు, భోజనం+రూమ్ ✆ 8142900853/ 8297786201

గోదావరి అర్బన్‌లో పనిచేయుటకు ఫైనాన్స్, బ్యాంకింగ్, చిట్‌ఫండ్స్ 3 సం॥లు ఆపైన అనుభవం గల మేనేజర్స్-3, ABM -6, SO-12 కావలెను. ✆ 90143 76555, gumccslgun@gmail.com

హోం బేస్డ్ డాటా ఎంట్రీ. కంప్యూటర్ ఉన్నవారు ఇంటి వద్దనే ఆన్‌లైన్ & ఆఫ్‌లైన్ పేజ్ టైపింగ్ వర్క్ చేయుటకు కావలెను. పేజ్‌కు రూ. 80/-. నెలకు 8K-16K సంపాదన. సంప్ర॥ 8523087027.

B.Tech, P.G వారికి మా Info కంపెనీ నందు " లైఫ్ టైం అవకాశాలు కలవు". 20,000/-k ✆ 96032 30762, 98851 21494.

గుంటూరులోని ప్రముఖ స్కూల్ నందు 6th to 10th క్లాసులకు ఇంగ్లీషు మీడియంలో బోధించుటకు బయోలాజికల్ సైన్సు టీచర్ వెంటనే కావలెను. Cont. 0863-2359755, 83320 45267

ప్రముఖ Ltd కం॥ల్లో సూపర్‌వైజర్స్, హెల్పర్స్, జిల్లా ఇన్‌చార్జ్‌లు, IIT ఆల్‌ట్రేడర్స్ కావలెను. జీ॥ 16 వేలు, OTతో ఆపైన రూం+ భో ఫ్రీ. Q: 5th- ఆపైన. ✆ 9866192534

హౌసింగ్‌బోర్డ్ ఎదురుగా ఉన్న H.P.పెట్రోలు బంక్ నందు పనిచేయుటకు స్త్రీ/పురుష అభ్యర్థులు కావలెను. అర్హత. 10th ఆపైన, వ: 30 సం॥లోపు, జీతం. 8-9వేలు, 8 గం॥ షిఫ్ట్ పద్ధతి కలదు. అనుభవం ఉన్నా లేకున్ననూ మీ బయోడేటాతో సంప్రదించండి.

స్పాట్ జాయినింగ్! క్రొత్తగా స్థాపించిన మా సంస్థ నందు A.S, సూపర్‌వైజర్స్, A.M.గా B.Tech, డిగ్రీ, M.B.A వాళ్ళకి అవకాశాలు. Cont. 95502 08490 98858 06800.

ప్రముఖ కాల్‌సెంటర్‌లో పనిచేయుటకు స్త్రీ/పు 90 మంది కావలెను. అర్హత: 10th - PG. జీతం: 9000/- (P.M) సంప్ర: Dial Institutions. ✆ 94941 78611.

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీ Hyderabadలో మార్కెటింగ్ చేయుటకు M/F Manager & ఏజెంట్లు కావలెను. మంచిజీతం+ కమీషన్. ఉచిత వసతి కలదు. ✆ 9652603300, 9581380134.

గుంటూరులోని ప్రముఖ స్కూల్ నందు కారు డ్రైవింగ్ చేయుటకు అనుభవం గల కారు డ్రైవర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్రదించండి. 97018 71299, 0863-2359755.

గుంటూరులో ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు LAB/XRay టెక్నీషియన్స్-2, పార్మాసిస్ట్స్-2 కావలెను. 77299 32555, 0863-2252123.

అతిథి గృహఫుడ్స్‌లో పిండివంటలు, కూరగాయలు కటింగ్ మరియు క్లీనింగ్ చేయుటకు మహిళలు కావలెను. జీతం: రూ. 7,500/-, ఆటోఛార్జీ రూ. 20/-, భోజనము. ✆ 98489 10000, 96187 25496.

Female Record Asst and Tele Callers కావలెను. Qualification Any Degree. Master Minds 3/11 Brodipeta, Guntur. Cell: 89775 05153.

గుంటూరు పట్టణం నందు గల పెట్రోలు బంకు నందు పనిచేయుటకు సిబ్బంది కావలెను. సంప్ర: 99495 24208, 99892 77326.

సెక్యూరిటి సంస్థలో సెక్యూరిటి గార్డ్స్ కావలెను. అనుభవం గలవారికి ప్రాధాన్యత రూము, భోజనం వసతి కలదు గుంటూరు సిటీ+రాజుపాలెం వారికి ప్రాధాన్యం. ✆ 94407 76049, 81790 64880.

గుంటూరు సిటీ, పొత్తూరు, అంకిరెడ్డిపాలెం నందు పనిచేయుటకు సె॥గార్డ్స్ కావలెను. ఎత్తు 5.6 అర్హత 10th 8 గం॥ డ్యూటీ. 9200. 99630 52230, 88868 48777.

గుంటూరులో ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు LAB/XRay టెక్నీషియన్స్-2, పార్మాసిస్ట్స్-2 కావలెను. 77299 32555, 0863-2252123.

ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు సూపర్‌వైజర్లు మరియు మెషిన్ ఆపరేటర్లు కావలెను. అర్హత: ఎస్.ఎస్.సి/ ఇంటర్/ డిగ్రీ. ✆ 91000 19288/ 91000 19270. Intv: 11, 12/ 08/2017.

సింగ్‌పూర్, సైప్రెస్, పోలెండ్, మలేషియా మరియు గల్ఫ్ దేశాలలో ఉద్యోగావకాశాలు కలవు. ఆకర్షణీయమైన జీతం+ వసతి. ✆ 93931 50055, 93932 50055.

మా సంస్థలో విజయవాడ, గుంటూరులలో పనిచేయుటకు హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్స్- 3, హౌస్‌కీపింగ్ బాయ్స్- 10 మంది, అకౌంట్స్ చేయగల కంప్యూటర్ ఆపరేటర్ & 10th (P/F) కారు డ్రైవర్ కావలెను. ✆ 93484 59770.

మీ ఇంటివద్దనే ఉంటూ రికార్డ్స్ రైటింగ్ వర్క్స్ రాస్తూ అధికంగా సంపాదించుకోండి. వారం వారం పేమెంట్స్. Qul: 10th+ VJA. ✆ 79938 21967, 88977 64285.

తెనాలిలో పనిచేయుటకు Tallyలో అనుభవం గల లేడి అకౌంటెంట్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ అర్జెంటుగా కావలెను. మంచి జీతం. ✆ 90300 30013, తెనాలి.

ప్రముఖ కంపెనీలలో పనిచేయుటకు ప్యాకర్స్, హెల్పర్స్, సూపర్‌వైజర్స్ వెంటనే కావలెను జీతం:- 16000 + OT కలదు. రూం+భోజనం ఫ్రీ. Q: 5th - ఏదైనా డిగ్రీ, 9014721651/ 8142085478

వైజాగ్ & చెన్నై మ్యాన్‌ఫ్యాక్చరింగ్ MNC Ltd. కం॥లలో పనిచేయుటకు Dip, B.Tech, Mech, EEE, ECE (2014 to 17) ట్రైనీ ఇంజనీర్స్ -40 No's, BPO's (B.Tech, MBA, MCA, Inter, Any డిగ్రీ, Dip, B.Tech, Autocad 2D, 3D, 15 No's), I.T.I., ఫిట్టర్స్, ఎలక్ట్రికల్స్, డీజిల్ మెకానిక్ కావలెను. ✆ 9010767849.

ప్రముఖ రెడీమేడ్ మ్యాన్‌ఫాక్చరింగ్ కంపెనీ కొరకు ఆపరేటర్స్ 20 No's, క్వాలిటీ కంట్రోలర్స్ -2, టెక్నీషియన్స్ -2 కావలెను. ఉచిత వసతి కలదు. మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 90307 52911.

SSBS ఇండస్ట్రీ నందు పనిచేయుటకు సూపర్‌వైజర్లు కం., కంప్యూటర్ ఆపరేటర్, ఇన్‌ఛార్జ్స్, టీమ్ లీడర్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 15,000 - 20,000. ✆ 72860 55526, 70953 08439.

SECURITY GUARDS

నాగార్జున యూనివర్శిటీకి దగ్గరలో 8గం॥ల డ్యూటీ చేయుటకు Ex సర్వీస్‌మెన్ (12,000) 12 గం॥ల డ్యూటీ చేయుటకు సివిల్‌గార్డ్స్ (10,500) వెంటనే కావలెను. ✆ 91774 80729, 97042 52837.

TOURS & TRAVELS

Sep -15: కావేరి పుష్కర యాత్ర రామేశ్వరం, గురువాయురు 31 క్షేత్రాలు 10 రో॥ Sep -26: పూరి యాత్ర 5 రో॥ విఠల్ మహాలక్ష్మి టూర్స్. ✆ Ph: 9849677544

జీవితంలో వ్యాయామం భాగం కావాలి



మాట్లాడుతున్న శివకుమార్

తెనాలి(మారీస్‌పేట), న్యూస్‌టుడే: మనిషి నిత్య జీవితంలో వ్యాయామం భాగం కావాలని ఎ.ఎస్.ఎన్ విద్యా సంస్థల ఛైర్మన్ అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. గురువారం జె.ఎం.జె మహిళా కళాశాలలో యు.జి.సి సహకారంతో నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ స్థాయి సదస్సును ప్రారంభించిన ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. సదస్సుకు ప్రిన్సిపాల్ షైనీ అధ్యక్షత వహించారు. శివకుమార్ మాట్లాడుతూ ప్రస్తుత ఒత్తిడి, పోటీ ప్రపంచంలో వ్యాయామం అత్యంత అవసరమన్నారు. మనిషి సుఖవంతమైన జీవితానికి అలవాటు పడి అసలుకే మోసం తెచ్చుకుంటున్నారన్నారు. విద్యార్థి దశ నుంచే వ్యాయామ శిక్షణ తీసుకుంటే ఆరోగ్యంతో పాటు ఆనంద జీవితం మన సొంతమవుతుందన్నారు. ప్రస్తుత విద్యా వ్యవస్థ ప్రయాణం ఏమాత్రం బాగుండలేదన్న ఆయన... కోల్డ్ స్టోరేజ్‌ల వంటి భవనాల్లో వందల మంది విద్యార్థులను కుక్కుతూ , మలమూత్ర విసర్జనకు సరైన వసతులు చూపకుండా, క్రీడా స్థలాలు లేకుండా వారి అనారోగ్యానికి కారణమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెన్నై క్రీడా విశ్వ విద్యాలయం ప్రధాన ఆచార్యులు ఇలంగోవన్ మాట్లాడుతూ మహిళలు వ్యాయామం లేక ఎక్కువగా రోగాల భారినపడుతున్నారని చెప్పారు. ఊపిరితిత్తులు, గైనకాలజీ, మూత్రపిండాల వ్యాధులకు గురవుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎన్.యు వైస్ ప్రిన్సిపల్ జాన్సన్, కళాశాల కరస్పాండెంట్ స్టెల్లా మారిస్, సదస్సు కన్వీనర్ అరుణ సుజాత తదితరులు పాల్గొన్నారు. పలు కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులు, వ్యాయామ అధ్యాపకులు, ఉపాధ్యాయులు పత్ర సమర్పణ చేశారు. శుక్రవారం సదస్సు కొనసాగుతుందని అరుణ సుజాత తెలిపారు.

నగదు రహిత లావాదేవీలు పెరగాలి

గుంటూరు విద్యుత్తు, న్యూస్‌టుడే: విద్యుత్తు బిల్లుల వసూళ్లలో నగదు రహిత లావాదేవీలు పెరగాలని విజయవాడ జోన్ ముఖ్య ఇంజినీరు రాజబాపయ్య సూచించారు. విద్యుత్తు భవన్‌లో గురువారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజబాపయ్య మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చే వినియోగదారులకు నగదు రహిత లావాదేవీలపై అవగాహన కల్పించాలన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించాలని కోరారు. దీనివల్ల వినియోగదారులకు సమయం ఎంతో ఆదా అవుతుందన్నారు. అదే సమయంలో పారదర్శకత ఉంటుందన్నారు. నాణ్యమైన విద్యుత్తును నిరంతరాయంగా అందించేవిధంగా ప్రయత్నించాలన్నారు. సాంకేతిక కారణాలతో విద్యుత్తు సరఫరాలో అంతరాయం రాకూడదన్నారు. అనంతరం పర్యవేక్షక ఇంజినీరు జయభారతరావు మాట్లాడుతూ విద్యుత్తు చౌర్యాన్ని అరికట్టేందుకు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని కోరారు. పాడైన ట్రాన్స్‌ఫార్మర్లు, మీటర్లను నిబంధనలకు అనుగుణంగా మార్చాలన్నారు. విద్యుత్తు బిల్లులు నూరుశాతం వసూలు చేయాల్సిందేనన్నారు. వినియోగదారుల సేవలో అలసత్వం వహిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీనియర్ అకౌంట్స్ అధికారి ఎన్ఎస్ఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న రాజబాపయ్య, పక్కన జయభారతరావు

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

16న టెన్నిస్ సబ్ జూనియర్ జిల్లా జట్టు ఎంపిక

తెనాలి(మారీస్‌పేట)న్యూస్‌టుడే: జిల్లా టెన్నిస్ సబ్ జూనియర్ బాలుర, బాలికల జట్ల ఎంపిక ఈనెల 16వ తేదీన గుంటూరు ఆర్టీవో కార్యాలయం వద్దనున్న సాంఘిక, సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్లు జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ కార్యదర్శి కాట్రగడ్డ అరవింద కుమార్ చెప్పారు. 32వ టెన్నికాయిట్ సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి పోటీలు ఈనెల19వ తేదీ నుంచి 21వరకు అనంతపురం జిల్లా కదిరిలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టుకు సభ్యులను ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. జట్టు ఎంపికలో పాల్గొనాలనుకునే బాలబాలికలు 2003 ఏప్రిల్1వ తేదీ, లేదా ఆ తరువాత జన్మించిన వారై ఉండాలని పేర్కొన్నారు. ఉదయం 10గంటలకు అభ్యర్థులు ఎంపిక స్థలానికి విచ్చేయాలని తెలిపారు. వివరాలకు 9440228746, 96524 61361 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 80, రిటైల్ ధర - 94, చికెన్ విత్ స్కిన్ - 132, చికెన్ స్కిన్‌లెస్ - 155.
కృష్ణా జిల్లాలో: బ్రాయిలర్ ఫారం ధర - 79, రిటైల్ ధర - 93, చికెన్ విత్ స్కిన్ -130, చికెన్ స్కిన్‌లెస్ - 153.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం ధర - 83, 90, 100, చికెన్ విత్ స్కిన్- 160, చికెన్ స్కిన్‌లెస్- 170.

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.43 పై॥.
★ నెక్ విజయవాడ ఆఫీస్: Ph: 0866 - 6582559.

గుంటూరు చేరుకున్న శ్రీవారి కంకణాలు, అక్షింతలు

మనగుడి పూజా సామగ్రి అందజేత

నెహ్రూనగర్, న్యూస్‌టుడే : తిరుమల తిరుపతిలోని స్వామవారి పాదాల చెంత ఉంచిన శ్రీవారి అక్షింతలు, పసుపు, కుంకుమ, కంకణాలు గురువారం గుంటూరు నగరానికి చేరుకున్నాయి. ఈ నెల 12వ తేదీ నుంచి 14వరకు తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మనగుడి కార్యక్రమం నిర్వహించనున్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాల్లో పాల్గొనే భక్తులకు ఉచితంగా అందించటానికి తిరుమల తిరుపతి నుంచి శ్రీవారి అక్షింతలు, పసుపు, కుంకుమ, కలకంద, స్వామివారి కంకణాలు, పుస్తక ప్రసాదం గుంటూరుకు పంపించారు. వాటిని గుంటూరులోని టీటీడీ కళ్యాణమండపంలో మేనేజర్ గురుమూర్తి, హెచ్‌డీపీపీ సమన్వయకర్త అమ్మడులు జిల్లాలో ఎంపిక చేసిన ఆలయాల నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా గురుమూర్తి మాట్లాడుతూ మూడు రోజులపాటు మనగుడి కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించాలని ఆయన సూచించారు.





మనగుడి సామగ్రిని అందజేస్తున్న టీటీడీ మేనేజర్ గురుమూర్తి, అమ్మడు, శుభప్రదం పుస్తక ప్రసాదం

ఆధార్ అనుసంధానంతో ఔషధాలు

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: సర్వజనాసుపత్రికి చికిత్సకు వచ్చే దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులకు ఆధార్ అనుసంధానంతో ఔషధాలు పంపిణీ చేయాలని భావిస్తున్నట్లు సూపరింటెండెంట్ రాజునాయుడు తెలిపారు. మరణాల మదింపుపై శుశృతా హాలులో గురువారం బోధన నిపుణులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజునాయుడు మాట్లాడుతూ మధుమేహం, అధిక రక్తపోటు వంటి ఆరోగ్య సమస్యలతో వచ్చే వారి ఆధార్ వివరాలు సేకరించి ఔషధాలు ఇస్తామన్నారు. ఆ తర్వాత వారిని వారికి దగ్గర్లోని ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రంలో మందులు తీసుకునేవిధంగా ప్రోత్సహిస్తామన్నారు. దీనివల్ల తీవ్రమైన జబ్బులతో వచ్చేవారిపై ఎక్కువ సమయం దృష్టి పెట్టడానికి వీలవుతుందన్నారు. అదేవిధంగా ప్రతి విభాగంలోనూ మరణాల మదింపుపై సమావేశం ఏర్పాటు చేసుకుని చర్చించాలన్నారు. కీలక విభాగాల్లో తలెత్తే సమస్యల పరిష్కారానికి వివిధ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మాట్లాడిన పలువురు వైద్యులు మల్టీ ఛానల్ మానిటర్స్ కావాలని, ఆర్ఐసీయూలో డ్రస్సింగ్స్‌లో జాప్యం లేకుండా చూడాలని, వైద్య పరీక్షల నివేదికల్లో ఆలస్యం జరగకుండా చూడాలని కోరారు.

40 మండలాల్లో 8.3 మి.మీ. సగటు వర్షపాతం

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని 40 మండలాల్లో బుధవారం ఉదయం నుంచి గురువారం ఉదయం వరకు సగటున 8.3 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. పెదనందిపాడు-45.6, దాచేపల్లి-37.2, యడ్లపాడు-30.2, పిట్టలవానిపాలెం-29.4, శావల్యాపురం-29, కర్లపాలెం-26.2, చిలుకలూరిపేట-24.2, రొంపిచర్ల-23.4, గురజాల-21.6, కాకుమాను-19.2, రేపల్లె-19, నగరం-15.4, రెంటచింతల-14.8 మిల్లీ మీటర్ల వర్షం కురిసిందని జిల్లా ముఖ్యప్రణాళిక అధికారులు తెలిపారు.

దుగ్గిరాల వ్యవసాయ మార్కెట్‌యార్డులో పసుపు ధరలు



కొమ్ములు 1600 7141
కాయ 2509 7175
(429 క్వింటాళ్ల అమ్మకం జరిగింది)

ఆర్టీసీ సమాచారం

గుంటూరు ఆర్టీసీ బస్టాండ్ నుంచి 11వ తేదీ రాత్రి దూర ప్రాంతాలకు బయలుదేరే బస్సు సర్వీసుల్లో సీట్ల ఖాళీ వివరాలు.

ఎక్కడికి	సర్వీసు	బయల్దేరు సమయం	ఖాళీలు
బెంగళూరు	గరుడ	సాయంత్రం 5.30	26
కేపీహెచ్‌బీ	ఇంద్ర	రాత్రి 8.45	రద్దు
కేపీహెచ్‌బీ	గరుడ	రాత్రి 10.30	15
కేపీహెచ్‌బీ	గరుడ	రాత్రి 11.00	30
కేపీహెచ్‌బీ	అమరావతి	రాత్రి 10.50	29

ముందస్తు రిజర్వేషన్ కోసం 99590 61597 నంబరులో సంప్రదించవచ్చు

గన్నవరం నుంచి విమానాలు బయలుదేరే వేళలు



ప్రాంతం	సమయం	ఏ రోజుల్లో
హైదరాబాద్	9:35గం.	ప్రతి రోజు
హైదరాబాద్	13:20	బుధవారం మినహా
హైదరాబాద్	17:20	ప్రతి రోజు
హైదరాబాద్	17:35	ప్రతి రోజు
హైదరాబాద్	21:55	ప్రతి రోజు
విశాఖపట్నం	10:55	బుధవారం మినహా
విశాఖపట్నం	15:35	బుధవారం మాత్రమే
తిరుపతి	7:55	బుధవారం మినహా
చెన్నై	7:55	ప్రతిరోజు
చెన్నై	17:20	ప్రతి రోజు
బెంగళూరు	7:45	ప్రతి రోజు
బెంగళూరు	14:00	మంగళవారం మినహా
బెంగళూరు	15:50	గురు, శుక్ర, శని, ఆది
బెంగళూరు	20:00	ప్రతి రోజు
ఢిల్లీ	9:05	ప్రతి రోజు
ఢిల్లీ(హైదరాబాద్ మీదుగా)	17:20	ప్రతి రోజు
ఢిల్లీ	20:40	ప్రతి రోజు

- న్యూస్‌టుడే, విమానాశ్రయం (గన్నవరం)

వ్యవసాయ కళాశాల విద్యార్థుల నిరాహార దీక్ష



రిలే నిరాహార దీక్ష చేస్తున్న విద్యార్థులు

బాపట్ల, న్యూస్‌టుడే : వ్యవసాయ శాఖలో నకిలీ పత్రాలతో ఉద్యోగం చేస్తున్నవారిని తొలగించాలని, జీవో నం 64ను రద్దు చేయాలని కోరుతూ ఏజీ కళాశాల విద్యార్థులు ఆందోళన తీవ్రతరం చేశారు. కళాశాల ప్రధాన గేటును మూసివేసి ప్రధాన ద్వారం వద్ద గురువారం ధర్నా చేపట్టారు. కళాశాల లోపలికి ఆచార్యులు, ఉద్యోగులను అనుమతించలేదు. తమ ఆందోళనపై ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. విద్యార్థుల భవిష్యత్తుపై తల్లిదండ్రులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి స్పందించి తమ డిమాండ్లు నెరవేర్చి న్యాయం చేసే వరకు సమ్మె కొనసాగిస్తామని విద్యార్థులు పేర్కొన్నారు.

నేడు జిల్లాకు సర్వే శాఖ కమిషనర్

కలెక్టరేట్, న్యూస్‌టుడే: సర్వేశాఖ కమిషనర్ చల్లా విజయమోహన్ శుక్రవారం జిల్లాకు రానున్నారు. జిల్లాలో ఇంత వరకు సర్వే చేపట్టని గ్రామాల్లో సర్వే నిర్వహించేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించనున్నారు. ఉదయం 11 గంటలకు కలెక్టరేట్‌లోని డీఆర్‌సీ సమావేశ మందిరంలో కమిషనర్, జిల్లా సంయుక్త పాలనాధికారి, ఆర్డీవోలతో సమావేశం జరుగనుంది.

12 నుంచి రాష్ట్ర స్థాయి టెన్నిస్ పోటీలు

గుంటూరుక్రీడలు, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా వాన్‌టెజ్ టెన్నిస్ క్లినిక్ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 12 నుంచి 15వ తేదీ వరకు ఇండిపెండెన్స్ కప్ రాష్ట్ర స్థాయి టెన్నిస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పోటీల సమన్వయకర్త చెన్నుపాటి నాగభూషణరావు తెలిపారు. లక్ష్మీపురంలో గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. బాలుర, బాలికల అండర్-12, అండర్-14 విభాగాల్లో సింగిల్స్, 18 సంవత్సరాలు నుంచి 50 సంవత్సరాలు పైబడిన పురుషుల డబుల్స్ విభాగంలో పోటీలు జరుగుతాయన్నారు. సింగిల్స్ పోటీలు 12, 13 తేదీల్లో, 14, 15 తేదీల్లో డబుల్స్ విభాగంలో పోటీలు నిర్వహిస్తామన్నారు. వివరాలకు చీఫ్ కోచ్ మధుకర్‌ను సంప్రదించాలని కోరారు. విజేతలకు బహుమతి ప్రదానం స్వాంతంత్ర్య దినోత్సవం రోజున జరుగుతుందని మధుకర్ తెలిపారు.

గుంటూరులో ఈనాడు

గుంటూరువారితోట, న్యూస్‌టుడే

✤ ఉదయం 6 గంటలకు చుట్టుగుంట కూడలిలో వేంచేసిన శ్రీ పోలేరమ్మ తల్లి ఆలయంలో పోలేరమ్మ పొంగళ్లు ప్రారంభం, అమ్మవారికి అలంకరణ, ఉదయం 9.15 గంటలకు 108 బిందెలతో పంచామృత స్నానాలు.

✤ ఉదయం 10 గంటలకు ఎన్టీఆర్ బస్టాండ్‌లో ఆర్టీసీ ఎన్‌ఎంయూ వ్యవస్థాపక దినోత్సవాలు.

✤ ఉదయం 10 గంటలకు నందివెలుగురోడ్డు హాఫ్‌పేట స్వస్థిశాల ఎదుట బైబిలు మిషను తైలాభిషేక మహోత్సవాలు.

సహాయ ఆచార్యులుగా శ్రీనివాస్

గుంటూరువైద్యం, న్యూస్‌టుడే: గుంటూరు సర్వజనాసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్‌ను సహాయ ఆచార్యులుగా నియమిస్తూ రాష్ట్ర వైద్య విద్య సంచాలకులు సుబ్బారావు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన్ను విజయవాడ సిద్ధార్థ వైద్య కళశాలలోని న్యూరాలజీ విభాగంలో సహాయ ఆచార్యులుగా బదిలీ చేశారు.

మిర్చియార్డు సమాచారం

మిర్చియార్డు, న్యూస్‌టుడే:

యార్డులో అమ్మకానికి వచ్చిన బస్తాలు:	49,589
అమ్మకమైన బస్తాలు:	50,009
యార్డులో నిల్వలు:	23,945

నాన్‌ఏసీ రకం, కామన్ వెరైటీ

334 రకం	రూ.2000 నుంచి 8500
నెం5	రూ.3000 నుంచి 9500
273	రూ.3600 నుంచి 6500
341	రూ.3300 నుంచి 7900
సూపర్10	రూ.5700 నుంచి 5700

నాన్‌ఏసీ రకం, స్పెషల్ వెరైటీ

తేజ:	రూ.2000 నుంచి 11700
బాడిగ:	రూ.2300 నుంచి 7300
తాలు:	రూ.800 నుంచి 5200

ఏసీ రకం, కామన్ వెరైటీ

334	రూ.2000 నుంచి 8000
నెం5	రూ.3500 నుంచి 8400
273	రూ.3800 నుంచి 7000
341	రూ.3000 నుంచి 9000
సూపర్10	రూ.5200 నుంచి 5800

స్పెషల్ వెరైటీ

తేజ	రూ.3100 నుంచి రూ.8800
బాడిగ	రూ.2800 నుంచి రూ.7900
తాలు	రూ.1700 నుంచి రూ.6500

అమరావతి సమాచారం

దుర్గగుడి విశేషాలు



ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై దుర్గగుడి రాజగోపురం ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం 7.30 నుంచి 8.30 గంటల వరకు జగన్మాత దుర్గమ్మకు రుత్వికులు దర్బారు సేవ నిర్వహిస్తారు. వారం రోజుల వ్యవధిలో దేవస్థానం పరిధిలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాల వివరాలను భక్తులకు అర్చకులు తెలియజేస్తారు.

★ మల్లికార్జున మహామండపంలోని ఆరో అంతస్తులో మూడో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని ఉదయం 6 నుంచి 8.30 గంటల వరకు వరలక్ష్మీపూజ నిర్వహిస్తారు. దీనికి టిక్కెట్టు రుసుము రూ.15 వందలు నిర్ణయించారు. తెల్లరేషను కార్డు కలిగి ముందుగా తమ పేరును రిజిస్ట్రేషను చేయించుకున్నవారికి ఉచితంగా ఈ పూజకు అనుమతిస్తారు.

★ దుర్గగుడి అంతరాలయంలో వేకువ జామున 4 నుంచి 5 గంటల వరకు జగన్మాత దుర్గమ్మకు ఖడ్గమాల పూజ చేస్తారు. స్థలాభావం కారణంగా టిక్కెట్టు రుసుము రూ.5,116 చెల్లించిన 12 మంది భక్తులను మాత్రమే ఈపూజకు అనుమతిస్తారు.

★ మల్లికార్జున మహామండపం ఒకటో అంతస్తులో ఉదయం 9గంటల నుంచి 11 గంటల వరకు గంగా, పార్వతీ సమేత దుర్గామల్లేశ్వర స్వామి వార్ల ఉత్సవమూర్తులకు శాంతికల్యాణం నిర్వహిస్తారు. ఆరో అంతస్తులో ఉదయం 9గంటల నుంచి 11 గంటల వరకు లక్షకుంకుమార్చన, అష్టోత్తరం, సహస్రనామార్చన పూజలు చేస్తారు.

శ్రీవారి సేవ

నెహ్రూనగర్, న్యూస్‌టుడే : రాజాగారితోటలోని తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణమండపంలోని సుదర్శనకేంద్రంలో ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తిరుమలలోని శ్రీవారి దర్శనం, గదుల టోకెన్లు జారీ చేస్తారు. ఆదివారం రాత్రి 7 గంటల వరకు కౌంటర్ పనిచేస్తుంది. మంగళవారం సెలవు. స్వామివారి ఆర్జిత సేవా టిక్కెట్లు 60 రోజులు ముందస్తుగా, దర్శనం, గదుల టోకెన్లు 90 రోజులు ముందుగా జారీ చేస్తారు. మంగళవారం సుదర్శనకేంద్రం సెలవు. గదులు అక్టోబర్ 8వ తేది నుంచి డిశంబర్ 6 వరకు ఉన్నవి. రూ. 300 దర్శనం టిక్కెట్లు ఆగస్టు 15వ తేది నుంచి జనవరి 6వ తేది వరకు ఉన్నవి.

రైతుబజారులో కూరగాయల ధరలు (నిన్నటివి)

పట్టాభిపురం, న్యూస్‌టుడే: కృష్ణాశ్రమం రైతుబజార్‌లో ధరలు(కిలో ఒక్కంటికీ రూ.ల్లో): టమాట 36, వంగ 24, బెండ 15, పచ్చిమిర్చి 32, బీర 13, కాకర 18, క్యాబేజి 18, క్యారెట్ 53, దొండ 16, బంగాళదుంప 15, ఉల్లిపాయలు 27, గోరుచిక్కుళ్ళు 24, దోస 18, పెద్దచిక్కుళ్లు 34, చామదుంప 30, కంద 38, బీట్‌రూట్ 28, క్యాప్సికం 49, కీరదోస 24, బీన్స్ 66, కొత్తిమీర 10, ఆకుకూరలు 6, నిమ్మకాయలు 12, ముల్లంగి 10, అల్లం 70, సొరకాయ 10, పొట్లకాయ 14, మునక్కాయ 4, అరటికాయ 4, మామిడికాయ 10.

గమనిక: ఆర్టీసీ బస్టాండు, చుట్టుగుంట రైతుబజార్లలోనూ ఇవే ధరలు వర్తిస్తాయని అధికారులు తెలిపారు.

సినిమాలు

నేనే రాజు నేనే మంత్రి - భాస్కర్ సినిమాస్, నాజ్ డీలక్స్, టాలీవుడ్, హరిహర్ సినిమాస్, ప్లాటినమ్ సినిమాస్, సాయినివ్య
జయ జానకి నాయక- హాలీవుడ్, శ్రీవిజయ, పల్లవి, వెంకటకృష్ణ, సినీప్రైమ్, ప్లాటినమ్ సినిమాస్ ; **లై-** భాస్కర్ సినిమాస్, కృష్ణమహల్, శివ, సినీస్క్వేర్, సినీప్రైమ్, స్వామి;
ఫిదా- బాలీవుడ్, సరస్వతి, మెట్రో ; **నక్షత్రం-** కీర్తన ; **గౌతమ్ నంద-** నాజ్ అప్సర, ప్లాటినో సినిమా; **టాయిలెట్ ఏక్ ప్రేమ్ కథ-** హరిహర్ సినిమాస్ ; **మహి ఆంటీ-** గౌరీశంకర్ ; **బాహుబలి-2-** గణేష్‌మహల్ ; **మరకతమణి-** శ్రీలక్ష్మీ

కట్టెల పొయ్యిపై వంటకు స్వస్తి

*** మధ్యాహ్న భోజన పథకానికి గ్యాస్ కనెక్షన్లు**
*** తొలి దశలో 3,368 పాఠశాలలకు అందజేత**



కలెక్టరేట్, న్యూస్‌టుడే: కట్టెల పొయ్యిపై మధ్యాహ్న భోజనం తయారు చేసేందుకు ఇక స్వస్తి పలకాల్సిన సమయం ఆసన్నమైంది. జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న భోజనం తయారీకి కట్టెల పొయ్యిని ఉపయోగిస్తున్న పాఠశాల వివరాలను జిల్లా సంయుక్త పాలనాధికారి విద్యా శాఖ నుంచి తెప్పించుకున్నారు. ఈ క్రమంలోనే పౌర సరఫరాల శాఖతో తనిఖీలు చేయించగా చాలా ప్రాంతంలో కట్టెల పొయ్యిపైనే వంట చేస్తున్నారని నివేదికను అందించటంతో వంటకు వాటిని ఉపయోగించకుండా వారికి గ్యాస్ కనెక్షన్లను మంజూరు చేయాలని పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. ఈమేరకు ఆయా ప్రాంతాల్లోని గ్యాస్ ఏజెన్సీల నుంచి కనెక్షన్ అందించాలని అధికారులను సూచనలు చేశారు.

★ జిల్లా విద్యాశాఖ నుంచి మధ్యాహ్న భోజనం తయారీకి గ్యాస్ లేని పాఠశాలల వివరాలను సేకరించారు. జిల్లాలో 3,368 గ్యాస్ కనెక్షన్లు లేవని మండలాల వారిగా వివరాలను తెలియజేశారు. దీంతో ఆయా మండలాల్లోని ఎంఈవో, ఏఎస్‌వో, సీఎస్‌డీటీలు స్కూల్స్‌కి వంట గ్యాస్ కనెక్షన్లు ఇప్పించాలని పౌర సరఫరాల శాఖ అధికారులకు ఆదేశాలందాయి. వీటి కోసం యు-డైస్ నంబర్లను బ్యాంకు ఖాతాలకు అనుసంధానం చేయాలని సూచించారు. తద్వారా ఆధార్ సంఖ్య అవసరం ఉండదని, వారం రోజుల్లోగా కనెక్షన్లు మంజూరు చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.

★ మధ్యాహ్న భోజనానికి వంటగ్యాస్ మంజూరైతే కట్టెల పొయ్యి కష్టాలు తప్పుతాయని నిర్వాహకులు పేర్కొంటున్నారు. వంటగదిలో పొగ లేకుండా వేగంగా భోజనం తయారు చేసేందుకు వెసులుబాటు లభిస్తుందని పలువురు భోజన తయారీదారులు చెబుతున్నారు.

మండలం	గ్యాస్ కనెక్షన్లు లేని పాఠశాలలు
అమరావతి	56
అమృతలూరు	51
అచ్చంపేట	63
బాపట్ల	104
బెల్లంకొండ	24
భట్టిప్రోలు	54
బొల్లాపల్లి	80
చేబ్రోలు	69
చెరుకుపల్లి	69
చిలుకలూరిపేట	80
దాచేపల్లి	40
దుగ్గిరాల	58
దుర్గి	41
యడ్లపాడు	49
గుంటూరు	218
గురజాల	36
ఈపూరు	49
కాకుమాను	45
కారంపూడి	39
కర్లపాలెం	58
కొల్లిపర	50
కొల్లూరు	27
క్రోసూరు	56
మాచవరం	39
మాచర్ల	67
మంగళగిరి	72
మేడికొండూరు	57
ముప్పాళ్ళ	34
నాదెండ్ల	65
నగరం	87
నర్సరావుపేట	119
నకరికల్లు	44
నిజాంపట్నం	101
నూజెండ్ల	68
పెదకాకాని	47
పెదకూరపాడు	41
పెదనందిపాడు	43
ఫిరంగిపురం	61
పిడుగురాళ్ళ	8
పిట్టలవానిపాలెం	55
పొన్నూరు	92
ప్రత్తిపాడు	47
రాజుపాలెం	54
రెంటచింతల	36
రేపల్లె	97
రొంపిచర్ల	55
సత్తెనపల్లి	92
శావల్యాపురం	40
తాడేపల్లి	47
తాడికొండ	50
తెనాలి	108
తుళ్ళూరు	0
చుండూరు	39
వట్టిచెరుకూరు	46
వెల్దుర్తి	41
వేమూరు	41
వినుకొండ	77
మొత్తం	**3368**

ఘనంగా ప్రారంభమైన
బైబిల్‌మిషన్ తైలాభిషేక మహోత్సవాలు

హాఫ్‌పేట(గ్రామీణ తెనాలి),న్యూస్‌టుడే: బైబిల్‌మిషన్ తైలాభిషేక మహోత్సవాలు గురువారం హాఫ్‌పేటలో ఘనంగా ప్రారంభమయ్యాయి. స్వస్థశాల సభా ప్రాంగణంలో వాక్యోపదేశకులు రెవ. డాక్టర్. అబ్దుల్ రజాక్‌భాష, రెవరెండ్ జాన్‌జేసురత్నంలు క్రీస్తు సందేశాన్ని తెలియజేశారు. క్రీస్తు విశ్వాసకులు నీతివంతమైన జీవనం అవలంబించటం వలన దేవుని కృప, ఆశీర్వాదబలం, ఆయుష్షు, అభివృద్ధి సాధ్యమవుతాయని, దేవుని రాజ్యాన్ని చేరుకుంటారని తెలియజేశారు. క్రీస్తు ప్రార్థన, నిత్య ఆరాధన వలన సుఖసంతోషాలు సాధ్యమని వ్యక్తి జీవితంలో నీతివంతమైనప్పుడు సమాజంలో గౌరవం లభిస్తుందని తెలిపారు. ప్రతి క్రీస్తు విశ్వాసకులు నీతివంతమైన జీవనాన్ని పొందాలని సూచించారు. పాస్టర్ సాల్మన్‌రాజ్, పాస్టర్ రాకడరావులు క్రీస్తు బోధనల్ని తెలియజేశారు. ఈ సందర్భంగా క్రీస్తుప్రబోధనలు వినేందుకు తెనాలి, గుంటూరు, ఇతర ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో విశ్వాసకులు ప్రాంగణానికి చేరుకున్నారు. హాజరైన క్రీస్తు విశ్వాసకులకు ఆశీర్వాద వచనం, ఆశీర్వాదభోజనం ఏర్పాట్లను ప్రాంగణంలో నిర్వహించారు. శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు, 12వ తేదీ తైలాభిషేక ఆశీర్వాద కూడిక నిర్వహించనున్నట్లు పర్యవేక్షకులు సత్యబాబు తెలిపారు.



ప్రసంగిస్తున్న డాక్టర్ అబుల్ రజాక్‌బాషా

బరువు దించుకున్న అగ్నిమాపక సిబ్బంది

జిల్లాలో పలు ప్రాంతాలకు 12 అగ్నిమాపక శకటాల తరలింపు

సత్తెనపల్లి పట్టణం, న్యూస్‌టుడే: సత్తెనపల్లి అగ్నిమాపకశాఖ అధికారులు ఎట్టకేలకు బరువు దించుకున్నారు. ఇటీవల అధికారులు సుమారు 16 వాహనాలను కొత్తగా కొనుగోలు చేసిన సత్తెనపల్లి అగ్నిపమాకశాఖ ఖాళీ స్థలంలో ఉంచారు. టెండర్లు పిలిచి వాహనాలకు అత్యాధునిక హంగులతో బాడీ నిర్మాణాన్ని చేపట్టి ఒక్కొక్క స్టేషన్‌కు కేటాయించాల్సి ఉంది. అయితే దొంగలు జూన్ 4న ఏకంగా అగ్నిమాపక ప్రాంగణంలో జాకీలతో టైర్లు ఊడదీసుకొని రూ.2.50 లక్షల విలువ చేసే పది టైర్లు, డిస్కులు అపహరించుకొని వెళ్లారు. దీంతో అప్పటి అధికారి శంకర్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటి నుంచి స్థానిక సిబ్బంది వాహనాలకు చెందిన టైర్లు అపహరణకు గురికాకుండా సిబ్బందికి కనపడే విధంగా వాహనాలను నిలుపదల చేసుకున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా సిబ్బంది వాహనాలపై నిఘా ఉంచుతూ వాటిని కాపలా కాస్తున్నారు. సమస్యను ఉన్నతాధికారులు గ్రహించి తెనాలి, చిలుకలూరిపేట, నరసరావుపేట, గుంటూరు తదితర చోట్లకు 12 వాహనాలను తరలించారు. మొన్నటి వరకు 16 వాహనాలకు కాపలా కాయలేక ఇబ్బంది పడిన సిబంది ఇప్పుడు కేవలం నాలుగు వాహనాలు మాత్రమే ఉండటంతో కాస్త ఊపిరి పీల్చుకుంటున్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ధనాభివృద్ధికి శ్రావణ శుక్రవారం రోజు ఏం చేయాలి? వాస్తు దోషాలను సులభంగా తొలగించుకోవడం ఎలా?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: నువ్వే కావాలి (తరుణ్, రిచా).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమఘుమలు 'కాజూ మటర్ పన్నీర్', మీచేతి వంట 'బీట్‌రూట్ కుర్మా', 'గోబీ పుదీనా రైస్', జస్ట్ ఎ మినిట్ 'కొబ్బరి నువ్వుల బర్ఫీ' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: వీర (రిపీట్), 05-30: ఆడాళ్ళా మజాకా! (హైదరాబాద్ - సఫిల్‌గూడ అతివలు ఉత్సాహంగా పాల్గొన్న గేమ్ షో...), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: కంప్లీట్ కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం..

ఈటీవీ ప్లస్

ఉదయం
11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం
12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 గీత...సుబ్రమణ్యం రిపీట్
01:15 ఎవడి గోల వాడిదే రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పటాస్ పంచెస్
సాయంత్రం
04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్ రిపీట్
09:00 పటాస్ రిపీట్
09:30 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు
09:45 టాప్స్
10:00 గీత...సుబ్రమణ్యం
10:15 ఎవడి గోల వాడిదే
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ.6:00, సా.5:00 రా.11:00)
- ★ ఆయుష్ (ఉ.6:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా.10:30,11:30)
- ★ హెల్దీ & టేస్టీ – హెల్దీ డయాబెటిక్ (ఉ.7:30)
- ★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ - (ఉ.8:30, మ.1:00, సా.6:00, రా.8:30)
- ★ డా. ఈటీవీ – (ఉ.9:00, 11.00, మ.3:30, రా.7:30)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ.9:30)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖజీవనం (ఉ. 10:00)
- ★ ఆరోగ్యమస్తు - (ఉ.10:30, మ.1:30, 3:00, రా.9:00)
- ★ విహారి (మ.12:00, సా.6:30, రా.10:00)
- ★ హోమియో - (మ.2:00, రా.7:00)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ.2:30, సా.4:00, రా.9:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగగారి దొంగ పెళ్ళాం (కృష్ణ, విజయశాంతి), 10-00: మార్నింగ్ షో: అమరజీవి(ఏన్నార్,జయప్రద), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: అమ్మో ! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: చట్టం (రాంకీ, విజయశాంతి), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: భక్తపోతన (నాగయ్య), 10-00: సెకండ్ షో: అల్లుడుగారూ జిందాబాద్ (శోభన్‌బాబు).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ శాండ్విచ్ & హార్స్ గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – రాగి నువ్వుల కజ్జికాయలు & వామాకు నువ్వుల బజ్జీ, ఉ.9.30: పిండివంటలు, ప్రసాదాలు – నవరతన్ లడ్డు & గుమ్మడిపండు చలిమిడి, ఉ.10.00, రా.7:00: అతిథి – మీ ఇంటింటి నేస్తం, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – హోమ్ మేడ్ సెరిలాక్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – పీనట్ బట్టర్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - గోధుమ ప్రసాదం & పూర్ణం బూరెలు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - నువ్వుల పప్పు చెక్కలు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – చంద్రకాంత గవ్వలు, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బంగాళదుంప పర్వల్ కూరగాయల వేపుడు, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఫ్రైడ్ గోబీ గార్లిక్, మ.1.00: వావ్ ఏమి రుచి (జర్మన్ క్యూసైన్) – కోకోనట్ కర్రీ ఫ్రైడ్ చికెన్ & స్టిర్ ఫ్రైడ్ వెజిటబుల్స్ ఇన్ కోకోనట్ మిల్క్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) మొక్కజొన్న పొట్లాలు, మ.1.45, రా.7.30: రోడ్ సైడ్ రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ – చికెన్ స్ట్రిప్స్ (ఒవెన్ స్పెషల్), మ.2.30: చోటా షెఫ్ – శెనగపప్పు పాయసం, సా.5.15: స్నాక్స్ – గుమ్మడి బిల్లలు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, కొల్హపూర్, మహారాష్ట్ర, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ(రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ మహాంకాళి దేవాలయం, తూప్రాన్, మెదక్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 11-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - మహాలక్ష్మి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 00-00 లలితాసహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 మహాలక్ష్మి వైభవం - ప్రవచనం - చక్రవర్తి రంగనాథ్, 05-00 లైవ్ ఎస్.డి. సేవ తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుచూర్, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + లక్ష్మీ నృసింహ కల్యాణోత్సవం, 08-00 భక్తుల అనుభవాలు, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - పెద్దింట్లమ్మవారు - కొల్లేటికొండ, 09-30 శ్రీ దేవీ సప్తశతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం

ఉదయం: 06-00 శ్రీలక్ష్మీ అభిషేకం (లైవ్), 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రావణ శుక్రవార వైభవం (లైవ్), 09-00 లక్ష్మీ కటాక్షం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 శ్రీ లలితాసహస్రం, 06-00 శ్రీపురం గోపూజ (లైవ్), **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

ఉదయం: 07-30 అభిషేకం, 08-00 సినిమా: బ్రదర్స్, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: సౌఖ్యం.

ఉదయం: 06-30 సిల్వర్‌స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 దిన ఫలం - రాశి ఫలాలు, 08-30 ఫన్ టైమ్, 09-00 సినిమా: చంద్రముఖి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, 03-30 సినిమా: మనమంతా, **సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

ఉదయం: 06-00 టెలీషాపింగ్, 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: శ్వేతనాగు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: దిల్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: దృశ్యం.

ఉదయం: 06-00 న్యూ ఇయర్స్ ఈవ్, 08-18 లైట్స్ అవుట్, 09-42 ఫుల్ మెటల్ జాకెట్, 11-27 టీనేజ్ మూటెంట్ నింజా టర్టెల్స్, మధ్యాహ్నం: 01-22 స్టార్ ట్రెక్ ఇంటూ డార్క్‌నెస్, 03-46 స్టెప్ అప్, సాయంత్రం: 05-27 షావోలిన్ సాకర్, 07-08 విస్కీ టాంగో ఫాక్స్‌ట్రాట్, రాత్రి: 09-00 కుంగ్ ఫూ పాండా 2.

కార్మిక వ్యతిరేక చర్యలు వీడాలి

తపాలా సూపరింటెండెంట్ కార్యాలయ ముట్టడి.. ధర్నా

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: కార్మిక వ్యతిరేక చర్యలు వీడాలని కోరుతూ తపాలా ఉద్యోగులు తెనాలిలోని తెనాలి డివిజన్ తపాలా సూపరింటెండెంట్ కార్యాలయాన్ని గురువారం ముట్టడించారు. తొలుత కార్యాలయం ఎదట బైఠాయించి ధర్నా నిర్వహించారు. డివిజన్‌లోని తపాలా కార్యాలయాల్లో ఉద్యోగులు విధులు ముగించుకొని సాయంత్రం ధర్నా వద్దకు చేరారు. వీరందరూ కలిసి కార్యాలయం చుట్టూ ప్రదర్శన నిర్వహించి, దాని మొదటి అంతస్తులో ఉన్న సూపరింటెండెంట్ ఛాంబర్ వద్దకు చేరి నిరసన తెలిపారు. తపాలా కార్యాలయాల్లో అధిక పనిభారమున్నా అంకితభావంతో పనిచేస్తున్నా ఉద్యోగులకు భవిష్యత్తులో ఇంక్రిమెంట్లు కోల్పోయేలా తక్కువ గ్రేడ్లు ఇచ్చి నష్టపరుస్తున్నారని ఆరోపించారు. తపాలాశాఖ తీసుకొచ్చిన పలు పథకాల అమలకు తగినంత సిబ్బంది ఇవ్వక వాటిని నిర్వీర్యపరుస్తున్నారని విమర్శించారు. చిన్న చిన్న సమస్యల్ని ఆధారం చేసుకొని ఉద్యోగులకు పదోన్నతులు రాకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. విజయవాడలోని పోస్ట్ మాస్టర్ జనరల్ వారు స్పందించి తెనాలి డివిజన్ తపాలా సూపరింటెండెంట్‌ను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కార్మికులంతా ఏకం కావాలని, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. సూపరింటెండెంట్ విధి నిర్వహణలో ఇబ్బంది పెడుతున్న తీరును ఉద్యోగులు, కార్మికులు ఒక్కొక్కరుగా


ఏఎస్పీకి సమస్యపై వినతి పత్రం అందజేస్తున్న తపాలా ఉద్యోగులు

ధర్నాలో విశదీకరించారు. తర్వాత ఉద్యోగులు తమ సమస్య రాసిన వినతి పత్రాన్ని సూపరింటెండెంట్‌కు అందజేయడానికని వచ్చామని కార్యాలయంలోని ఏఎస్పీకి (అసిస్టెంట్ సూపరింటెండెంట్) చెప్పారు. ఆయన ఎస్పీ లేరని చెప్పడంతో దాన్ని ఆయనకే అందజేశారు. తపాలా శాఖ నేషనల్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం. తిరుమలరావు, పింఛన్‌దారుల అసోసియేషన్ కార్యదర్శి అబ్దుల్ రషీద్ ఆధ్వర్యంలో ఎన్‌పీఎఫ్, ఎఫ్‌ఎన్‌పీవో, బీఎంఎస్, ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులు, గ్రామీణ తపాలా ఉద్యోగులు ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలిండియా పోస్టల్ ఎంప్లాయీస్ పీత్రీ కార్యదర్శి ఎ. పోతురాజు, ఏఐసీడీఎస్‌యు కార్యదర్శి మేడ యేసు, బీఎంఎస్ కార్యదర్శులు ఎస్‌కె. నూరుద్దీను, ఎల్‌వీఆర్ ఎస్ఎస్ ప్రసాదు, ఆర్ యాకోబు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాలతోనే ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం

నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలే శరణ్యమని మాజీ ఎమ్మెల్సీ కె. ఎస్. లక్ష్మణరావు పేర్కొన్నారు. గురువారం బ్రాడీపేట యూటీఎఫ్ కార్యాలయం వద్ద సంఘం వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ పతాకాన్ని సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు ఎండీ గౌస్ ఆవిష్కరించారు. ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత, అమరజీవి మైనేని వెంకటరత్నం కాంస్య విగ్రహానికి నాయకులు నివాళిలర్పించారు. ఈసందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యారంగం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. యూటీఎఫ్ విద్యారంగం బలోపేతానికి, ఉపాధ్యాయ సమస్యలపై విశేషంగా కృషి చేస్తుందని పేర్కొన్నారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు యూనియన్‌లో సీనియర్‌లు చేసిన కృషి ఫలితంగానే ఉపాధ్యాయులు మెరుగైన జీతాలు పొందుతున్నారన్నారు. నేటి తరం ఉద్యమాలకు దూరంగా ఉండటం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. హనుమంతరావు, రాష్ట్ర ప్రచురణల కమిటీ ఛైర్మన్ తాండవ కృష్ణ, రాష్ట్ర విద్యావికాస వేదిక కన్వీనర్ జి. ప్రభుదాస్, జిల్లా సహాధ్యక్షులు ఆదిలక్ష్మి, కోశాధికారి ప్రేమ్‌కుమార్, కార్యదర్శులు కళాధర్, జగదీష్‌కుమార్, వెంకటేశ్వర్లు, చెన్నకేశవరావు, ప్రభూజీ, రవి తదితరులు పాల్గొన్నారు.


వెంకటరత్నంకు నివాళులర్పిస్తున్న యూటీఎఫ్ నాయకులు

ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే : మనస్తాపంతో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన శుక్రవారం రేపల్లెలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. పిట్టలవానిపాలెం మండలం మంతెనవారిపాలేనికి చెందిన శ్రీలత రేపల్లెలోని ఝాన్సీలక్ష్మీబాయి బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. కళాశాల ప్రాంగణంలోని వసతి గృహంలో ఆమె ఉంటున్న గదిలో మరో విద్యార్థినికి చెందిన కొంత నగదు పోయింది. తనపై నింద వేయడంతో మనస్తాపానికి గురైన శ్రీలత గురువారం ఉదయం సుమారు 6 గంటల సమయంలో కళాశాల మొదటి అంతస్తు పైనుంచి కిందికి దూకింది. గమనించిన కళాశాల సిబ్బంది వెంటనే ఆమెను రేపల్లెలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు తీసుకెళ్లారు. సహచర విద్యార్థినులు తనపై చేసిన ఆరోపణ నిజం కాదని బాధిత విద్యార్థిని తన చేతిపై కలంతో రాసుకొన్నట్లు ప్రిన్సిపల్ ఫైరోజ్ సుల్తానా పేర్కొన్నారు. సంఘటనపై తల్లిదండ్రులకు సమాచారం అందించామన్నారు. కళాశాల కరస్పాండెంట్ దగ్గరుండి వైద్యం చేయిస్తున్నారని. . ప్రాణహాని లేదని చెప్పారు. దీనిపై ఎస్సై రవీంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని తండ్రి కాటమరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


విద్యార్థిని శ్రీలత

ప్రభుత్వ పథకాలు ఉపయోగించుకోవాలి

గుంటూరువారితోట, న్యూస్‌టుడే: జిల్లాలోని పురోహిత కుటుంబాల్లోని అందరూ రాష్ట్ర ప్రభుత్వం అందించే బ్రాహ్మణ కార్పొరేషన్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ జిల్లా కో-సమన్వయకర్త శిరిపురపు శ్రీధర్ పిలుపునిచ్చారు. కొత్తపేట అన్నా శ్రీనివాసరావు కళ్యాణ మండపంలో గురువారం శ్రీ జగద్గురు ఆది శంకరాచార్య పురోహిత సంఘం జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు జి. కృష్ణశర్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ పేద పురోహిత కుటుంబాలకు సేవే లక్ష్యంగా నూతన కార్యవర్గం పని చేయాలని కోరారు. హిందూ ధర్మాన్ని, సంప్రదాయాలను పరిరక్షించేది అర్చక, పురోహితులేనని అన్నారు. అనంతరం నూతన కార్యవర్గంతో ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు.


ప్రమాణ స్వీకారం చేస్తున్న పురోహిత సంఘం జిల్లా కార్యవర్గం

నూతన కార్యవర్గ

జిల్లా అధ్యక్షునిగా వెంకటరరమణ

శ్రీ జగద్గురు ఆది శంకరాచార్య పురోహిత సంఘం జిల్లా అధ్యక్షునిగా జెన్నాభట్ల వెంకటరమణశర్మ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా వంగల పురుషోత్తమశాస్త్రి, ఉప కార్యదర్శి మకరాల పవన్‌కుమార్, కోశాధికారిగా వంగర రామకృష్ణ, గౌరవాధ్యక్షులుగా నరసింహమూర్తి, అవ్వాది సత్యనారాయణ, ఎం. ఆంజనేయులు, ముఖ్య సలహాదారులుగా జి. వెంకటకృష్ణ, ఫణికుమార్, నారాయణభట్ల చైతన్యశర్మ ఎన్నికయ్యారు.

'కాంగ్రెస్‌కు మంచిరోజులు రానున్నాయి'

శాసనసభ మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్

వినుకొండ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కాంగ్రెస్‌కు మళ్లీ మంచి రోజులు వస్తాయని ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ శాససభ స్పీకర్ నాదెండ్ల మనోహర్ తెలిపారు. స్థానిక రాజీవ్ ఫౌండేషన్ కార్యాలయంలో గురువారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కెన మల్లికార్జునరావుతో కలసి విలేకర్లతో మాట్లాడిన ఆయన. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పుంజుకోవడం ఖాయమన్నారు. నంద్యాల ఉపఎన్నికను టెస్టుమ్యాచ్‌గా కాకుండా ట్వంటీ20గా చూస్తున్నారని చమత్కరించారు. ఉపఎన్నికలో ఓటేస్తేనే పథకం అని చెప్పి ప్రభుత్వం మరీ ఏకపక్షంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. రాజకీయాన్ని వ్యాపారాలకు ఉపయోగించుకునే వారి సంఖ్య పెరిగిందని.. పార్టీలు ఆ పరిస్థితి నుంచి బయటపడాలని సూచించారు. నిజమైన రాజకీయ నాయకులతోనే సమాజానికి మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

మక్కెనకు పరామర్శ...

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కెన మల్లికార్జునరావును శాసనసభ మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్ పరామర్శించారు. ఇటీవలే మృతి చెందిన మక్కెన తండ్రి చిన రామయ్య చిత్రపటానికి రాజీవ్ ఫౌండేషన్ కార్యాలయంలో పూలమాల వేసి నివాళి అర్పించారు. చినరామయ్య మృతి ఆయనకు తీరని లోటుగా అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీలో ఇద్దరి మధ్య ఉన్న మైత్రిని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తులసిరెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ గుంటకల ప్రసాద్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి అనుమల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పచ్చిరొట్ట సాగుతో పచ్చని పంటలు

రైతులు తాము సాగు చేస్తున్న పైర్లలో విచక్షణ రహితంగా రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందుల వినియోగంతో భూములు సారం కోల్పోతున్నాయి. పంట దిగుబడులు తగ్గి రైతు ఆర్థికంగా నష్టపోతున్నాడు. ఈ తరుణంలో భూసారం పెంచాలంటే రైతులు సేంద్రియ ఎరువుల సాగుపై దృష్టి పెట్టాలి. ప్రభుత్వం కూడా ఆ దిశగా ప్రయత్నాలు చేపట్టింది. రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు, వానపాముల ఎరువు తయారీ యూనిట్లు తదితరాలు రైతులకు అందుబాటులో ఉంచింది.

★ తక్కువ ఖర్చుతో పచ్చిరొట్ట విత్తనాలు చల్లుకుని పచ్చని పైర్లు పెంచవచ్చు. ఖరీఫ్ సాగుకు ముందుగా పచ్చిరొట్ట పైర్ల సాగు చేపట్టి, ఆ తరువాత ముఖ్య పంటలు సాగు చేస్తే.. నాణ్యమైన దిగుబడులు రాబట్టుకోవడంతో పాటు రసాయనిక ఎరువుల వినియోగం తగ్గి రైతుకు పెట్టుబడి ఖర్చులు ఆదా అవుతాయి. భూసారం పెరిగి తద్వారా ఆరోగ్యకరమైన పంటలు పండి, ప్రజలకు ఆరోగ్యం చేకూరుతుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయశాఖ పచ్చిరొట్ట సాగుపై రైతుల్లో అవగాహన కల్పించే చర్యలు చేపట్టింది. పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగ 12 కిలోలు, కట్టె జనుము 16 కిలోలు ఒక ఎకరాకు వేయాలని వ్యవసాయాధికార్లు సూచిస్తున్నారు. అందులో భాగంగా వ్యవసాయశాఖ పచ్చిరొట్ట విత్తనాలను రాయితీపై రైతులకు అందించింది.


కట్టె జనుము పైరు

★ వెదజల్లే విధానంలో పచ్చిరొట్ట పైర్లు సాగు చేపట్టేందుకు అవకాశం లేదు. కేవలం దమ్ము చేసి నాట్లు వేసే పొలంలో మాత్రమే పచ్చిరొట్ట సాగు చేపట్టాలి. తొలకరి వర్షాల ప్రారంభంలో పొలాన్ని దున్ని పచ్చిరొట్ట విత్తనాలు చల్లాలి. ఊడ్పులకు ముందుగా ఏపుగా పెరిగిన పచ్చిరొట్ట మొక్కలను దమ్ముచేసి, వారం పాటు బాగా కుళ్లనిచ్చి ఆ తరువాత నాట్లు వేసుకుంటే పైర్లు ఆరోగ్యవంతంగా పెరుగుతాయి. పచ్చిరొట్ట సాగుచేసిన పొలాల్లో చీడపీడల తాకిడి తక్కువగా ఉండి, పైర్లు ఆరోగ్యవంతగా పెరిగి నాణ్యమైన అధిక దిగుబడులు వస్తాయని వ్యవసాయశాఖ సూచిస్తోంది.

'75 శాతం రాయితీపై జీలుగ, కట్టెజనుము విత్తనాలను రైతులకు అందించాం. చాలా మంది రైతులు ఆసక్తి కనబరిచి పచ్చిరొట్ట సాగు చేపట్టారు. పచ్చిరొట్ట పైర్లను పూత దశలో కలియదున్నితే భూసారం పెరుగుతుంది. పైర్లకు అవసరమైన సూక్ష్మపోషకాల లభ్యత పెరిగి, నాణ్యమైన దిగుబడులు రాబట్టుకోవచ్చు. సాధారణం కంటే పచ్చిరొట్ట సాగుచేసిన పైర్లలో పంట దిగుబడులు అధికంగా ఉంటాయ'ని వ్యవసాయాధికారి వి. శ్రీనివాసరావు చెప్పారు.

– న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

చెరకులో లద్దె పురుగుల నివారణ

చెరకు సాగులో లద్దె పురుగు వల్ల పంటకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. ఈ పురుగు నివారణకు ముందుగానే చర్యలు చేపడితే పంటను కాపాడుకోవచ్చని పశ్చిమగోదావరి జిల్లా టి. నరసాపురం మండల వ్యవసాయాధికారి డి. ముత్యాలరావు తెలిపారు.


లద్దె పురుగులు ఆశించడంతో ఎండుతున్న చెరకు పంట

చెరకు సాగులో తేమ వల్ల లద్దెపురుగు ఆశిస్తుంది. తేమ తక్కువైన సమయంలో మొక్క మొదలుకు వెళ్లి అక్కడ చెరకు వేర్లను తిని బతుకుతుంది. అక్కడే గుడ్లు పెట్టి సంతతిని పెంచటం వల్ల మొత్తం చెరకు పొలం ఎండిపోతుంది. ఈ పురుగు నివారణకు.. ముందుగా దుక్కిలో ఫోరేట్ గుళికలు 8 కిలోలు వేసి నీరు పెట్టాలి లేదా నాటిన నెలరోజుల్లోపు సాళ్ల మధ్య గుళికలు వేసి నీరు పెట్టడం వల్ల లద్దె పురుగు ఆశించదు. పైరు పెరిగాక లద్దె పురుగు బెడద ఉంటే చేలో బాగా నీరు నిల్వ ఉండేలా చేసి అందులో ఎకరాకు మూడు లీటర్ల ఇంజిన్‌లో వాడిన ఆయిల్(మడ్డి ఆయిల్)ను ఎకరాకు మూడు లీటర్లు చల్లటం వల్ల పురుగు చనిపోతుంది.

– న్యూస్‌టుడే, టి.నరసాపురం (ప.గో.జిల్లా)

జనరల్ స్టడీస్
భారతదేశ చరిత్ర

ప్రతిభ



★ స్వామి వివేకానందుడు 'అన్ని జాతుల్లో ఉన్న పేదలే నేను విశ్వసించే ఏకైక దైవం' అని పేర్కొన్నారు.

★ 1893 లో అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన కార్యక్రమంలో స్వామి వివేకానంద హిందూ మత గొప్పతనం గురించి ప్రసంగించారు.

'సతి' విధానాన్ని రద్దు చేసింది ఎవరు..?

సాంఘిక, మత సంస్కరణలు ఉద్యమాలు



- రచయిత
బి. నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్

1. 1828 లో బ్రహ్మసమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) దయానంద సరస్వతి
2) కేశవ చంద్రసేన్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్
4) రాజా రామమోహన్‌రాయ్

2. బ్రహ్మ సమాజానికి కార్యదర్శిగా పని చేసిన వ్యక్తి ఎవరు?
1) కేశవ చంద్రసేన్ 2) రామచంద్ర విద్యావాగీష్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) తారాచంద్

3. రాజా రామమోహన్‌రాయ్ కృషి ఫలితంగా 1829 లో సతి విధానాన్ని రద్దు చేసింది ఎవరు?
1) విలియం జోన్స్ 2) విలియం స్లీమెన్
3) విలియం బెంటింక్ 4) లార్డ్ డల్హౌసీ

4. రాయ్ జీవిత కథను రాసింది ఎవరు?
1) సోఫియా డాబ్సన్ కోలెట్ 2) విలియం డిగ్బీ
3) హెన్రీ డెరీజియో 4) తారాచంద్

5. బ్రహ్మధర్మం అనే గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) ద్వారకానాథ్ ఠాగూర్
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

6. 1872 లో స్వదేశస్థుల వివాహ చట్టం రావడానికి కృషి చేసిన భారతీయుడు ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) కేశవ చంద్రసేన్
3) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
4) రామచంద్ర విద్యావాగీష్

7. భారతదేశంలో తొలి కార్మిక పత్రిక 'శ్రమజీవి'ని ఎవరు స్థాపించారు?
1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
3) ఆత్మారాం పాండురంగ
4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

8. ఈశ్వరచంద్ర విద్యాసాగర్ కృషి ఫలితంగా చేసిన చట్టం?
1) సతి రద్దు చట్టం
2) బాల్య వివాహాల నిషేధ చట్టం
3) నరబలి రద్దు చట్టం
4) వితంతు పునర్వివాహ చట్టం

9. భారతదేశంలో తొలి వితంతు పునర్వివాహం 1856 లో ఏ నగరంలో జరిగింది?
1) రాజమండ్రి 2) కాకినాడ 3) కలకత్తా 4) బొంబాయి

10. దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీని స్థాపించింది ఎవరు?
1) ఆత్మారాం పాండురంగ 2) ఎం.జి. రనడే
3) ఆర్.జి. భండార్కర్ 4) పండిత రమాబాయి

11. 1873 లో సాధారణ ధర్మసభను స్థాపించింది ఎవరు?
1) ఆనందమోహన్ బోస్ 2) కేశవ చంద్రసేన్
3) బాబూ శశిపాద బెనర్జీ 4) శివనాథశాస్త్రి

12. సులభ్ సమాచార్ పత్రికను నడిపింది ఎవరు?
1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

13. వితంతు వివేకం, బెంగాల్ చరిత్ర లాంటి గ్రంథాలను రచించింది ఎవరు?
1) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
2) రాజా రామమోహన్‌రాయ్
3) కేశవ చంద్రసేన్ 4) శశిపాద బెనర్జీ

14. దేవదాసీ వ్యవస్థ నిర్మూలనకు కృషి చేసింది ఎవరు?
1) కేశవ చంద్రసేన్
2) రఘుపతి వెంకటరత్నం నాయుడు
3) కందుకూరి వీరేశలింగం 4) సత్యమూర్తి

15. బొంబాయిలో 'శారదాసదన్'ను స్థాపించింది ఎవరు?
1) సావిత్రిబాయి పూలే
2) పండిత రమాబాయి సరస్వతి
3) తారాబాయి షిండే 4) ఉన్నవ లక్ష్మీబాయమ్మ

16. 'లోకహితవాది'గా పేరొందిన వ్యక్తి ఎవరు?
1) రఘుపతి వెంకటరత్నం 2) రఘుపతి వెంకయ్య
3) కందుకూరి వీరేశలింగం
4) గోపాల్ హరిదేశ్‌ముఖ్

మీ అభిప్రాయాలు పంపాల్సిన ఈమెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

17. కిందివారిలో విభిన్నమైన వారిని గుర్తించండి.
1) డి.కె. కార్వే 2) ఆత్మారాం పాండురంగ
3) ఎం.జి. రనడే 4) ఆర్.జి. భండార్కర్

18. 'వేదాలకు మరలండి' అనే నినాదాన్ని ఇచ్చినవారు?
1) స్వామి వివేకానంద 2) స్వామి విరజానంద
3) స్వామి దయానంద 4) రాజా రామమోహన్‌రాయ్

19. దయానంద సరస్వతికి సంబంధించి సరికానిది ఏది?
1) సత్యార్థ ప్రకాశిక గ్రంథాన్ని రచించారు
2) సాంఘిక శుద్ధి ఉద్యమాన్ని నడిపారు
3) బోధనలు హిందీలో, రచనలు సంస్కృతంలో సాగాయి
4) అన్నీ సరైనవే

20. ఆర్య సమాజ గురుకులశాఖ ప్రధాన కేంద్రం ఏది?
1) కేధారినాథ్ 2) హరిద్వార్
3) లాహోర్ 4) గంగోత్రి

21. దయానందుడి అనంతరం ఆర్య సమాజాన్ని నడిపింది, నాయకత్వం వహించింది ఎవరు?
1) లాలా లజపతిరాయ్ 2) లాలా హంసరాజ్
3) స్వామి విరజానంద 4) స్వామి శ్రద్ధానంద

22. 'పురోహితులు మహా అపవిత్రులు, పండితులు పురోహితుల కన్నా భ్రష్టులు, అజ్ఞానులు' అన్నదెవరు?
1) స్వామి శ్రద్ధానంద 2) లాలా లజపతిరాయ్
3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎం.జి. రనడే

23. దయానంద్ ఆంగ్లో వైదిక కళాశాలను ఎక్కడ స్థాపించారు?
1) హరిద్వార్ 2) లాహోర్
3) పెషావర్ 4) అడయార్

24. 'నదులన్నీ సముద్రంలో కలిసినట్లే, మతాలన్నీ భగవంతుడిలో విలీనమవుతాయి' అన్నదెవరు?
1) స్వామి దయానంద 2) స్వామి వివేకానంద
3) రామకృష్ణ పరమహంస 4) అనిబిసెంట్

25. 'ప్రబుద్ధ భారత్' అనే అంగ్ల పత్రికను నిర్వహించింది ఎవరు?
1) స్వామి వివేకానంద 2) రామకృష్ణ పరమహంస
3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కేశవ చంద్రసేన్

26. 1878 లో సాధారణ బ్రహ్మ సమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) శివనాథశాస్త్రి 2) ఆనంద్‌మోహన్ బోస్
3) 1, 2 4) ఎవరూ కాదు

27. 1875 లో అమెరికాలోని ఏ నగరంలో దివ్యజ్ఞాన సమాజాన్ని స్థాపించారు?
1) శాన్‌ఫ్రాన్సిస్కో 2) వాషింగ్టన్
3) న్యూయార్క్ 4) మిసిసిపి

28. అలీఘర్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
1) సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్
2) నవాబ్ అబ్దుల్ లతీఫ్
3) ధర్మనిజామి 4) షరియతుల్లా

29. 'సుందర భారత వధువుకు హిందువులు, ముస్లింలు రెండు కన్నుల లాంటి వారు' అన్నదెవరు?
1) జిన్నా 2) సయ్యద్ అహ్మద్‌ఖాన్
3) మహ్మద్ ఇక్బాల్ 4) మౌలానా అబ్దుల్ కలాం

30. నామ్‌ధారీ ఉద్యమానికి నాయకుడు ఎవరు?
1) భాయి దయాల్‌సింగ్ 2) భాయి దర్బార్‌సింగ్
3) భాయి రాంసింగ్ 4) భాయి సుందర్‌సింగ్

31. ఆత్మగౌరవ ఉద్యమాన్ని ప్రారంభించిందెవరు?
1) పి. త్యాగరాయ చెట్టి 2) జ్యోతిరావు పూలే
3) రామస్వామి నాయకర్ 4) అంబేడ్కర్

32. 'ఒకే మతం, ఒకే కులం, ఒకే దైవం' అనే విధానాన్ని ప్రచారం చేసింది ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) స్వామి దయానంద సరస్వతి
3) స్వామి వివేకానంద 4) ఎవరూ కాదు

33. 1924 లో వైకోం సత్యాగ్రహాన్ని నిర్వహించింది?
1) అంబేడ్కర్ 2) జ్యోతిరావు పూలే
3) నారాయణగురు
4) పెరియార్ రామస్వామి నాయకర్

34. 'గులాంగిరి' గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) బి.ఆర్. అంబేడ్కర్
3) భాగ్యరెడ్డి వర్మ 4) ఓంప్రకాశ్ వాల్మీకి

35. 1848 లో తొలి బాలికా పాఠశాలను ఎక్కడ ప్రారంభించారు?
1) రాజమండ్రి 2) ధవళేశ్వరం
3) బొంబాయి 4) పుణె

36. 'తహరీఖ్ ఉల్ అఖ్లాక్' అనే పత్రికను ఎవరు నిర్వహించారు?
1) నవాబ్ అబ్దుల్ లతీఫ్ 2) థియోడర్ బెక్
3) దాదాభాయ్ నౌరోజీ 4) సయ్యద్ అహ్మద్‌ఖాన్

37. 'నేను సోషలిస్ట్'ని అని ప్రకటించుకున్న తొలి భారతీయుడు ఎవరు?
1) ఎం.ఎన్. రాయ్ 2) జయప్రకాశ్ నారాయణ్
3) స్వామి వివేకానంద 4) సుభాష్ చంద్రబోస్

38. రహస్య సిద్ధాంతం అనే గ్రంథాన్ని రచించింది?
1) అనిబిసెంట్ 2) జిడ్డు కృష్ణమూర్తి
3) జి.ఎస్. అరుండేల్ 4) మేడం బ్లావెట్‌స్కీ

39. వేద సమాజాన్ని దక్షిణ భారత బ్రహ్మ సమాజంగా రూపొందించింది ఎవరు?
1) మన్నవ బుచ్చయ్య పంతులు
2) కందుకూరి వీరేశలింగం
3) శ్రీధరనాయుడు 4) దేశిరాజు పెదబాపయ్య

40. అకాళీదళ్‌ను ఎప్పుడు స్థాపించారు?
1) 1910 2) 1920 3) 1924 4) 1930

41. సమాధులు, స్మశానాలను ధ్వంసం చేస్తూ, కసాయి వారిని హత్య చేసిన సిక్కు ఉద్యమం ఏది?
1) నామ్‌ధారీ 2) నిరంకారీ 3) కూకా 4) అకాళీదళ్

42. 1888 లో బొంబాయిలో మహాత్మ బిరుదుతో సత్కారం అందుకున్న వ్యక్తి ఎవరు?
1) గాంధీజీ 2) జ్యోతిరావు పూలే
3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎవరూ కాదు

43. 'కుడి అరశు' అనే వారపత్రికను నడిపింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) రామస్వామి నాయకర్
3) నారాయణ గురు 4) అంబేడ్కర్

44. 1901 లో కొరేగావ్ రైల్వేస్టేషన్‌లో కులవివక్ష ఎదుర్కొన్న వ్యక్తి ఎవరు?
1) అంబేడ్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
3) జ్యోతిరావు పూలే 4) భాగ్యరెడ్డి వర్మ

45. 'జుతాన్' అనే పేరుతో ఆత్మకథను రాసుకున్నది ఎవరు?
1) అంబేడ్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
3) జ్యోతిరావు పూలే 4) రామస్వామి నాయకర్

46. 1944 లో ద్రవిడ కజగం (DK) పార్టీని స్థాపించింది?
1) రామస్వామి నాయకర్ 2) అన్నాదురై
3) కరుణానిధి 4) పి. త్యాగరాయ చెట్టి

47. కులప్రసక్తి లేని దేవాలయాలను నిర్మించింది ఎవరు?
1) రామస్వామి నాయకర్ 2) రామానుజాచార్యులు
3) రామానందుడు 4) నారాయణ గురు

48. 'శ్రామిక కులాలైన శూద్రులు, అంటరాని కులాలైన అతి శూద్రులు కలిసి పోరాడితేనే కుల వివక్ష పోతుంది' అన్నదెవరు?
1) జ్యోతిరావు పూలే 2) అంబేడ్కర్
3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) బాతుల వెంకట్రావ్

49. 1873 లో సత్యశోధక సమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) అంబేడ్కర్
3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) నారాయణ గురు

50. 1903 లో 'నారాయణ ధర్మ పరిపాలనా యోగం' సంస్థను స్థాపించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
3) రామస్వామి నాయకర్
4) స్వామి దయానంద సరస్వతి

51. ఎగువ కులంలో సంస్కరణోద్యమాన్ని ప్రారంభించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
3) రామస్వామి నాయకర్ 4) అంబేడ్కర్

52. ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించింది ఎవరు?
1) అంబేడ్కర్ 2) సుభాష్ చంద్రబోస్
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) లార్డ్ అట్లీ

53. రాజా రామమోహన్‌రాయ్ మరణానంతరం ఎవరి ఆర్థిక సహకారంతో బ్రహ్మ సమాజాన్ని నిర్వహించారు?
1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) రామచంద్ర విద్యావాగీష్ 4) ద్వారకనాథ్ ఠాగూర్

54. 1929 నాటి శారదా చట్టం ప్రకారం బాలికలు, బాలుర వివాహ వయసెంత?
1) 12, 14 2) 14, 16 3) 18, 21 4) 10, 12

55. పాట్నా, కలకత్తాల్లో ముస్లిం పాఠశాలలు (మదర్సాలు) స్థాపించింది ఎవరు?
1) సావిత్రిబాయి పూలే 2) రమాబాయి సరస్వతి
3) తారాబాయి షిండే 4) రోకియా సఖావత్

56. యంగ్ బెంగాల్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
1) హెన్రీ డెరీజియో 2) రాజా రామమోహన్‌రాయ్
3) డేవిడ్ హేర్ 4) అలెగ్జాండర్ డఫ్

57. కింది అంశాలను జతపరచండి.
i) సంవాద కౌముది a) కేశవ చంద్రసేన్
ii) సులభ్ సమాచార్ b) రాజా రామమోహన్‌రాయ్
iii) తత్వబోధిని c) రఘుపతి వెంకటరత్నం
iv) బ్రహ్మ ప్రకాశిక d) దేవేంద్రనాథ్ ఠాగూర్
1) i-a, ii-b, iii-c, iv-d 2) i-b, ii-a, iii-d, iv-c
3) i-d, ii-c, iii-b, iv-a 4) i-c, ii-d, iii-a, iv-b

58. సంగత్‌సభ (సంగీత సభ)ను ప్రారంభించింది ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) దేవేంద్రనాథ ఠాగూర్ 3) కేశవ చంద్రసేన్
4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

జవాబులు

1-4	13-1	25-1	37-3	49-1
2-4	14-2	26-3	38-4	50-2
3-3	15-2	27-3	39-3	51-2
4-1	16-4	28-1	40-2	52-1
5-1	17-1	29-2	41-3	53-4
6-2	18-3	30-3	42-2	54-2
7-1	19-2	31-3	43-2	55-4
8-4	20-2	32-4	44-1	56-1
9-3	21-4	33-4	45-2	57-2
10-2	22-3	34-1	46-2	58-3.
11-3	23-2	35-4	47-4	
12-2	24-3	36-4	48-1	